ధర్మనందన విలాసము

(అను శృంగారరస ప్రబంధము)

శ్రీ కాళ్లకూరి గౌరీకాంతకవి

ప్రణీతము.

894.8271
Gou

1951

[2-0-0

AOUH102B111

ధర్మనందన విలాసము

(అను శృంగారరస ప్రబంధము)

కాళ్లకూరి గౌరీకాంతకవి ప్రణీతము.

(సంపాదకీయ చారిత్రక పరిశీలనా పీఠికసహితము)

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D. P. R. I.
Acc. No.
10982

కృతిభర్త :

శ్రీ వెలిసేటి గురునాయుడుదొర

విజయనగర సంస్థాన సేనాధిపతి.

గ్రంథ పోషక కర్త :

శ్రీ వెలిసేటి సీతారామస్వామిచౌదరిదొర

భూస్వాములు, చిననడిపల్లిగ్రామం చీపురుపల్లి తా॥ విశాఖపురి జిల్లా వారిచే

ముద్రింపఁబడి, ప్రకటింపఁబడినది.

క్రీ. శ. 1951 సం॥

మొదటి కూర్పు

తెనాలి, జానకిరాం ప్రెస్సునందు ముద్రితము.

స్వామ్యములు ముద్రణకర్తవి.
మూల్యము రు 2-0-0

సంపాదకుఁడు
కొత్త భావయ్యచౌదరి

894.8271
GOU

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

విషయసూచిక

సంపాదకీయము – గ్రంథపోషకకర్త వంశావళి 1 నుండి 26

ప్రథమాశ్వాసము.

ఇష్టదేవతాస్తుతి 1
శారదాస్తుతి 2
సుకవిస్తుతి 3
కుకవినింద 3
కృతిపతి ప్రశంస 3
కృతిపతివంశ చరిత్ర 6
షష్ట్యంతములు 25
కథాప్రారంభము 26
ఇంద్రప్రస్థపుర వర్ణన 27
గజివర్ణన, అశ్వవర్ణన ,,
భటవర్ణన, స్త్రీవర్ణన, సౌధవర్ణన 28
బ్రహ్మ క్షత్రియాది వర్ణన, రసిక వర్ణన 29
పుష్పలావికా వర్ణన, శాలిపాలికా వర్ణన 30
ఉద్యాన వర్ణన, మలయమారుతవర్ణన 31
ధర్మరాజు
నిధిలాపురవర్ణన
హిమనగవర్ణన
హేమంత వర్ణన, గ్రీష్మర్తు వర్ణన
జనకునకు శంభుఁడు ప్రత్యక్షమగు
శివరామాత్మకకల్పవల్లి సీసము
జనకునకు శివుఁడు ప్రత్యక్షమై వర
ఆశ్వాసాంతము

ద్వితీయాశ్వాసము

జనకుని భార్య గర్భవతి యగుట 49
జనకునికి కళావతి పుట్టుట 51
కళావతీ వర్ణన 52
నారదుఁడు జనకుని యాస్థానంబునకు వచ్చుట 59
నారదుఁడు ధర్మరాజునకుఁ గళావతి నిమ్మనుట 61

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10982

యోగానందుని ధర్మజునొద్దకు బంపుట 63
శతానందసుతుండు గళావతీవృత్తాంతముధర్మనందనునకుఁజెప్పుట 65
శతానందసుతుండు మిథిలకు తిరిగి వచ్చుట 66
సాయంకాల వర్ణనము ,,
తమోవర్ణన 67
చంద్రోదయ వర్ణన 68
కళావతి విరహము 69
మన్మథోపాలంబన 71
కళావతి స్వయంవరము 75
స్వయంవరమునకు రాజన్యులు వచ్చుట 76
కళావతి యుమాపూజ సేయుట 85
మాయాగౌరి కళావతికి రాజుల వేర్వేఱు గనబరచుట 97
కళావతి ధర్మరాజును వరించుట 82
ఆశ్వాసాంతము 95

తృతీయాశ్వాసము

ధర్మరాజు వివాహమహోత్సవము 98
జనకుఁడు సాలంకృత కన్యాదానము సేయుట 105
ముక్తపదగ్రస్తం 112
సమలఘుసీసం ,,
ధర్మరాజు కళావతితో ఇంద్రప్రస్థపురంబు చేరుట 113
దంపతులు అన్యోన్యానురాగ సల్లాపములు 114
ధర్మరాజునకు విదేహరాజు జననము 117
ఆశ్వాసాంతము. 118




గ్రంథ పోషక కర్త


శ్రీ వెలిచేటి సీతారామస్వామి ధొరగారు

జనసం. తేది 22-6-1894 సం॥ ఫొటో తేది 25-3-1949.



శ్రీ వెలిసేటివారి వంశ వృక్షము





వివరములు:—

1 చెలిచేరు గ్రామనిర్మాత
2 బంటుపల్లిగ్రామం, మల్లి కార్జునాలయం నిర్మాత
3 నడిపల్లిగ్రామం నిర్మాత
4 చిననడిపల్లిగ్రామం కట్టించెను
5 గోల్కొండ(సైన్యం)సర్ లష్కరుబాదుర్లాఖానును జయించెను
6 కృతిభర్త తండ్రి
7 కృతిభర్త నడిపల్లి వాస్తవ్యులు
8 ఈ గ్రంథ ముద్రణ కర్త, చిననడిపల్లి వాస్తవ్యులు

సంపాదకీయము

ధర్మనందనవిలాసమను నీ మూడాశ్వాసముల ప్రబంధము శ్రీ కాళ్లకూరి గౌరీకాంతకవి క్రీ. శ. 1800 సం॥ర ప్రాంతమున రచించి విశాఖపుఱిజిల్లా, నడిపల్లి గ్రామవాసియు, విజయనగర పూసపాటి గజపతుల సంస్థాన సేనానాయకులలో నొకఁడునగు శ్రీ వెలిసేటి గురురాయఁడను కమ్మదొరకు కృతినొసంగెను. తొలుదొల్త నీ యముద్రితగ్రంథవిషయము విజయనగరమహారాజాకళాశాల తెలుఁగుపండితులగు శ్రీ అడిదము రామారావుపంతులుగారు కళింగదేశచరిత్రలో బేరొక్కని యందలికొన్ని పద్యముల నందుదాహరించిరి వానిని జదివినపిమ్మట వారికివ్రాసి కృత్యాది పద్యములను మాత్రము బడసి, సంపూర్ణప్రతి లభింపకపోయినను, నేను కమ్మవారిచరిత్ర 2, 3 భాగములందు మరికొన్నిపద్యములను 1940, 42 సం॥ లలో ప్రకటించితిని. చారిత్రకోపయుక్తములగు నా పద్యములుదక్క నీ గ్రంథమింతవరకముద్రితమే.

కృతిభర్త వంశీకులలో సారస్వతాభిమానులును, సాధుసజ్జనసాంగత్యశీలురును, దానధర్మపరాయణులును, సుగుణసంపన్నులును, ఔదార్యవంతులునగు శ్రీ వెలిసేటి సీతారామస్వామిచౌదరిగా రొకప్రక్క దీనిని ముద్రింపించుటకై కొప్పిలి సీతారామయ్యయనువారిప్రతినిబట్టి 1899 వికారి సం॥లో గురాల లక్ష్మీనారాయణగారిచే వ్రాయబడిన యొక తాళపత్రప్రతిని సంపాదించి దానిని మరల వ్రాయించి " స్వదత్తా ద్విగుణం పుణ్యం పరదత్తానుపాలన " మ్మను వ్యాససూక్తిని దలంచి ప్రయత్నించుచు నింతలో నా గ్రంథములను జూచిన పిమ్మట దీనినిగూడ నన్నే ముద్రింపించుమని కోరి, వీనిని, వలయు ముద్రణావ్యయముతోబాటు నావద్దకు బంపిరి, వారి ప్రతులను బట్టియు, నావద్దగల యసంపూర్ణప్రతినిబట్టియు నీ గ్రంథము ముద్రింపనైనది.

శ్రీ సీతారామస్వామిదొర సారస్వతాభిమానమువల్లను, ఔదార్యవిశేషము వల్లను, కాలగర్భమున నశింపనున్న యీ పూర్వకవిరచితప్రబంధ మీ రీతి నాంధ్ర లోకమున కందింపగల్గితిని. కృతికర్త, భర్తల కితోధికయశస్సును జేకూర్చుచు, నీ గ్రంథమును వెలయించుచున్న శ్రీ చౌదరిగారు మిక్కిలి ప్రశంసనీయులు.

కవి విషయము.

ఈ గ్రంథము రచియించిన కవి సుప్రసిద్ధ పండితవంశమగు కాళ్లకూరి యన్వయములోనివాఁడు. ఈతని తండ్రియగు సూరకవీంద్రుఁడు సీతారామచరిత్రాది గ్రంథములను రచించెనఁట. పెదతండ్రియగు పేరయమనీషి రసవినోదాది కావ్యములను నిర్మించెను. వీరి వంశకర్త లక్ష్మీపతి సుభద్రాపరిణయాది కృతులంజెప్పెను. ఇవి యన్నియు సారస్వతమున నిప్పటికిని నిలచి ముద్రింపబడినవోలేవో పరిశీలింపఁ

దగియున్నది. కాళ్లకూరివారిలో నిప్పటికిని పల్వురు పండితకవులున్న విషయ మాంధ్రమహాజనులకు సువేద్యమే.

ఈ గ్రంథమంతయు శృంగారరసమున బొంగులువారుచున్నది. కొన్ని పర్ణనలు సంస్కృతసమాస భూయిష్టముగ నున్నవి. గద్యమందు కవి "కించిదాంధ్ర రచనా విధేయుడ"నని తెల్పుకున్నాడు. నిజముగా సంస్కృత రచనమందున్న పటుత్వ మితరతావుల గానరాదు. గ్రంథమందలి కథ రుక్మిణీకళ్యాణమును బోలి యుండును. ధర్మరాజు కళావతీలవివాహమిందు వర్ణితము. ఈ ప్రబంధము మిక్కిలి రసవత్తరముగా నుండి శబ్దాలంకారములతోను, అనేకజాతీయములతోను ఆంధ్రుల సాంఘికచరిత్రకుపయోగించు నమూల్యాభరణాద్యనేక వస్తువిశేషములతోను తెలుగు దన ముట్టిపడునట్లుగా ధారాళుద్ధిగల్గి విలసిల్లుచున్నది. శృంగారవర్ణనము లన్నియు పూర్వకవుల ఫక్కినేమితిమీరియున్నవనుట నిజమే యైనను, గొన్నితావుల నూతనత్వము గాన్పించును. ధర్మరాజునకు సమకాలికుడుగా ఋతుపర్ణుడనురాజు వర్ణింపబడుటజూడ గవికి చారిత్రకవిషయముల ననుసరించు పూనిక గానరాదు. మహాకావ్యములోవలె నిందనేక వర్ణన లున్నవి. ఎడనెడ గొన్ని వ్యాకరణ. లక్షణదోషము లున్నను మొత్తముమీద నిందుత్తమమగు పోకడలుగలవు. రసజ్ఞలోకము దీనియందలి స్వారస్యమును గ్రహించి యాంధ్రసారస్వతమున దీని నుచితస్థాన మలంకరింపఁ జేయును గాక!

ఇందలి 1, 2 పద్యములు పూర్వగ్రంథములలో నున్నవి. కవికి వానిపై ననురాగముకొలఁది జేర్చియుండును. (శాలిపాలికావర్ణనము) సీసపద్యములలో గొన్ని తావులను గవి నలలములను మిశ్రసమాసములను వాడియున్నాడు. ఇవి సారస్వతమున నపూర్వములు. దేవతాస్త్రీల యునికిని, వారికిని మహీపతులగు నరులకు గల సంబంధమును దాక్షాయణీరూపధారిణి మున్నగువారి సంభాషణాచర్యల మూలమున గవి యాయాచోట్ల వ్యక్తపరచి మూఢవిశ్వాసముల గొంతవరకు సడలించెను. మహాభారతములనంతలి నలోపాఖ్యానమునగూడ దేవతలపట్ల యిట్టి వర్ణనలే కలవు. దేవతలీలోకవాసులేనని తెలియగల ఘట్టములు మన గ్రంథములం దరుదుగానున్నవి కుంతీదేవి సఖ్యము మొదలగునవి యున్నను భారతాదులలో మహిమాస్పదములుగఁ జెప్పఁబడినవి. ఇందులోగూడ కవి యుపశ్రుతిదేవతను దాక్షాయణీరూపిగా నొనర్చినాఁడు. ఐనను సురనారులు, ఖేచరులు, నాగకన్నెయలామున్నగువారు హిమవత్పర్వత నివాసులుగా గవి వర్ణించి దేవతల యునికిని స్పష్టీకరించెను. శబ్దాలంకారములలో గవికిగల చాతుర్యమున కీ క్రింది పద్య ముదాహరణముగ దీసుకొనవచ్చును.

"సీ॥ అగ్రజన్ముల్లభంగి - నగ్రజన్ములఁగాంచు, తనయులభంగి పూ - తనయులఁగను
తమ్ములట్లర్థిజా తమ్ముల నీక్షించు, సముల యశస్సార - సములఁజేయు

శ్రితుల లక్ష్మీసమా - శ్రితులఁగా నొనరించు, నరుల కాటవి కా - పరులజేయు
తల్లులంచు సతీమ - తల్లుల నీక్షించు, చరుల నజ్ఞాన సం - చరులఁగగను

గీ॥ నెంతపుణ్యాత్ముఁడితడు మహీతలమున
సత్స్వభావుండు ధర్మని - ష్ఠాగరిష్ఠుఁ
డార్యసన్నుతచరితుఁడ - వార్యధైర్యుఁ
డతులవీర్యుండు గురువరా - యాహ్వయుండు."

ఇట్టివెన్నియో గ్రంథమున గలవు. సంస్కృతరచనా పటిష్టతకు ధారాశుద్ధికి నీ క్రింది పద్యము తార్కాణమగును.

"సీ॥ మందార కుందార - విందచందన చంద్ర, బంధురంబు జితాభ్ర - సింధురంబు
హీరముక్తాహార - హిమఫాణిభృదు - ద్ధారకంబపహృత - తారకంబు
శర్వపర్వత ధరా - ధూర్వత స్వర్ధేను - గోరసంబవధూత - సారసంబు
శరదర శిరవా - సవ తురగస్వను, శ్రీకరంబమిత సు - ధాకరంబు

గీ॥ శారదానంత పారద - శారదాభ్ర.
కారణంబమృతాంభోను - సారణంబు
సాధుజనగేయు వెలిచేటి - జగ్గరాయు
చారుతరభూరికీర్తి వి - శ్వప్రపూర్తి."

ఇట్టివి జూపమొదలిడినచో గ్రంథమంతయు జూపవలసి వచ్చును గాన నా విషయమిఁక పాఠకులకే వదలెదను. గ్రంథపాతము లొకటి రెండు చోట్ల నాచే పూరింపఁబడి బ్రాకెట్లమధ్య నుంపఁబడినవి. పాఠభేదము లశోభాగమున గనుపఱుప బడినవి.

కృతిభర్తవంశము - చారిత్రక పరిశీలన

కృతిభర్త యగు శ్రీ వెలిసేటి గురురాయనిది ఆంధ్రదేశములో ప్రసిద్ధి వహించిన కమ్మవంశము. ఈ కులోత్పత్తిని గుఱించి పూర్వకవుల రీతినే కవి యెట్లిందుఁగ్రాసినను, తత్పూర్వశాసనములను బట్టి యిది ప్రాచీనక్షత్రియవంశములలో నొకటియై యుండి, బౌద్ధ, జైన, వీరశైవ, వీరవైష్ణవాది మతవిప్లవములలో మతా చారములను కొంతవరకు వదలిన యొకశాఖయని రుజువుపడు చున్నది. దుర్జయ చోడ, చాళుక్యాదిక్షత్రియవంశశాఖ లనేకమిందంతర్భూతమై, తుదకు వారి నివాసము పేరిట కమ్మవారుగా బ్రసిద్ధపడినట్లు రుజువైనది. (కమ్మవారిచరిత్ర 1, 2, 3 భాగ ములు చూడుఁడు) శ్రీనాథమహాకవి 14 వ శతాబ్దములో నుడివినట్లీ పావనవంశాంత ర్గతమైనదే కృతిభర్తవంశమగు వెలిసేటివంశము గూడను. వీరు కందాళగోత్రీకులు, ఈ వంశపు మూలపురుషుఁడు తిరుపతిదొర. ఈయన వసిష్ట గోదావరీప్రాంతమున పెలిచేరను గ్రామమును క్రీ. శ. 1650 ప్రాంతములో గట్టించెను. ఈయనకు మంగాం

బిక వలన మల్లికార్జునుఁ డుదయించెను. ఈ మల్లికార్జునుఁడు బంటుపల్లి యను గ్రామమును విశాఖపురిజిల్లాలో భోగపురి సీమయందలి రణస్థలిపాంతమున నిర్మించుటయేగాక నచట తనపేర మల్లికార్జునాలయమొకటి నిర్మించి ప్రసిద్ధి కెక్కెను. విజయనగరపు పూసపాటివారి సంస్థానమున బ్రవేశించిన వంశీకులలో నితఁడే మొదటివాఁడు. ఈతఁడు విజయనగరరాజును దర్శించి. పౌరుషముచే బంటుపల్లిని గట్టించినట్లు కవి యీ ప్రబంధమున వర్ణించియున్నాఁడు ఈ గ్రామము పేరునుబట్టియే నితఁడొక సేనానియని యూహింపవచ్చును రెండవ కృష్ణరాజునకితఁడు సమకాలికుఁడు కావచ్చును ఈతనికి కూర్మరాయ, నారప్ప, తిరుపతి దొరలను మువ్వురు కుమార్తెలు జనించిరి. అందలో రెండవ తిరుపతిదొర నడిపల్లిగ్రామమును నిర్మించెను. ఈయనకు సీతమ్మాదేవివలన జనించిన చినకూర్మరాయ, నారప్పదొరలను వారిలో చినకూర్మరాయఁ డత్యంత ప్రతాపశాలిగను. పాదుషా సైన్యములను (గోల్కొండ ?) జయించినట్లుగ కవి నుడివి యున్నాఁడు. నారప్ప చిననడిపల్లి గ్రామమును గట్టించి పేరొందెను. రెండవ తిరుపతిదొర కచ్చమ్మదేవివల్ల పర్వతరాయఁడు, గోపన్న, జగ్గప్ప, అనంతరాయఁడను కుమార్తెలు గల్గిరి. ఇందలి పర్వతరాయుని కిర్వురు కుమార్తెలు. కృష్ణరాయ, కామనరాయుఁడనువారలు - ఇందలి కామనరాయుని కుమారుఁడే మన కృతిభర్త గురురాయుఁడు – ఈయన సోదరులు పాపరాయుఁడు, జగ్గరాయుఁడులు చినకూర్మరాయని గుఱించి యీ క్రింది యైతిహ్యమొకటి గలదు. చినకూర్మరాయనృపాలుఁడు పెదవిజయరామరాజుగారి వద్ద సేనాధిపతిగానుండి శ్రీకాకుళముకోట [లాంగుల్యనదీ ప్రాంతమును] వశపరచుకొనుటకై యచట పాలించుచుండిన బాదుర్లాఖానుమీదకు యుద్ధమున కేగెనట. ఈయనతోబాటు బొట్ల గురప్పదొరయను మరియొక కమ్మసేనానాయకుఁడుగూడ పంపఁబడెను. వీ రిర్వురును తమ సేనలతోవెళ్లి బాదుర్లాఖానుతో తారసిల్లి యుద్ధమొనర్చుటలో తమ శక్తినంతను ధారవోసినను; బాహుళ్యమైనట్టియు, యుద్ధనైపుణ్యమును గల తురుష్కసేనను జయింపలేకపోయిరి. గురప్పదొర యా రణరంగమందే వీరస్వర్గమలంకరించెను. హతశేషులు చినకూర్మరాయనితోసహా మరలి వచ్చుచుండిరి. త్రోవలో రేగయనే గ్రామమువద్ద అడిదము సూరకవిగారు పనసచెట్టెక్కి యాకులు గోసుకొనుచు, ఓడిపోయివచ్చుచున్న వీరి సైన్యమును గని యీ క్రింది పద్యము రచించెనఁట.

" మెత్తనైనట్టి యరిటాకుమీదఁగాక । మింటిమీదను జెల్లునే ముంటివాడి
బీదలైనట్టి సరదార్లమీదగాక । కలది క్రొవ్వాడి బాదుర్లుఖానుమీద ॥ "

దీనికి లోలోపల పశ్చాత్తాపపడుచున్న చినకూర్మరాయనికి మరికొంతదూర మేగుసరి కీ యపజయవార్త విన్న వీరమాతయగు నాతనితల్లి సీతమ్మాదేవి యింటినుండి రణతిక్కనకువలెనే పసుపు కుంకుమ లెదురు బంపెనఁట. దానికి లజ్జించి, మరలపౌరుషము దెచ్చుకొని, బాదుర్లాఖానును జయించినగాని మరలిపోనని శపథ

మొనర్చి. యా దాపుననే దేరసాము అనేగ్రామము ప్రక్కగల దండుబాటవద్ద డేరాలు వేయించుకొని, ఆరుమాసములు తనసైన్యమునకు సాముగరిడీలాదిగా యుద్ధనైపుణ్యా మంతయు నేర్పించిన పిమ్మట నితడు మరల యుద్ధయాత్రకు బయలు వెడలి బాదుర్లుఖానును జయించెనట.

అడిదము సూరకవియు, పెదవిజయరామగజపతియు క్రీ. శ. 1712 - 57 సం॥ ల మధ్యనున్నవారగుటవల్లను, కృతిభర్త కీయనకు మధ్య యొకతరమే యగు టను, కృతిభర్త క్రీ. శ. 1800 ప్రాంతీయుడగుటను, చినకూర్మరాయుడుగూడ క్రీ. శ. 1712 – 57 మధ్యవాడని చెప్పవచ్చును. గాని పెద్దాపుర సంస్థానచరిత్ర మునుబట్టి చూడగా క్రీ. శ. 1732 – 39 మధ్యను శ్రీకాకుళము పరగణాను రుస్తుఖానను హాజీహుసేననువాడును, 1739 నుండి ఆతని కుమారుడగు నూరు ద్దీనుసాహేబును, తర్వాత 1741 ప్రాంతమునుండి జాఫర్‌ల్లీయనువాడును, దర్వాత అబ్దఖాన్ అనువాడును, గోల్కొండసామంతులుగా పాలించినట్లు కనబడుచున్నది గాని విజయనగరపు మూడవవిజయరామరాజుపేర కృతియొసంగబడిన కూర్మపురాణ పీఠికలోకూడ రామేశ్వరకవి తమ్మిరాజు కాలములో నొకబహదుర్లాఖానుడనువాడు శరణుబొందగా తమ్మిరాజు రక్షించినట్లు వ్రాసియున్నాడు గాని యా తమ్మిరాజు దాదాపు క్రీ శ. 1520 ప్రాంతీయుడైనందున జినకూర్మరాయుడప్పటివాడు కాదు.

ఈతని గురించి యితర పారస్వతమున నేమైన యాధారము లున్నవేమో చూతము. రంగరాయవిజయ మను పద్యకావ్యములో దిట్టకవి, నారాయణకవి తాంద్రపాపయ్యచే నిహతుడైన మన విజయరామరాజు మృతికి శోకించిన బంధువుల యార్తాలాపములలో నీక్రింది విషయములను దెలిపియున్నాడు.

సీ॥ లీలమై జాభర - ల్లీయు బాదుర్లాది, సర్లస్కరులగిట్టి - జయముగాంచి
యసురులాఖానుని యంతలేసిసుబాల, నొగిజిలేబునను గొ - ల్వుంచి మించి
కిమిలి చీకటి రాజ్యరములు - చూబలుగొని, తద్దుర్గములమీద - దాడివెట్టి
యాగౌతమీ కట - కాంతరాళక్షమా, తలము నేకాతప - త్రముగనేలి"

ఇట్లాతని బంధువులు చెప్పుకొని దుఃఖించిరట. దీనినిబట్టి లోగడ నుడివిన బాదుర్లాఖానుగాక, విజయరామరాజుగారి కాలములోగూడ నొక బాదుర్లాఖాను సర్ లస్కరుగా నుండినట్లు స్పష్టపడు చున్నది. ఆతనితోబాటు జాఫర్‌ల్లీగూడా సర్ లస్కరుగా నుండెను. అసురులాఖాను మున్నగువారినిగూడ తానే సుబేదారుగాకొల్వా నందుంచెనట. కిమిడిచీకటి దుర్గములను జయించెనట, గౌతమీనది మొదలు కటకమువరకు తానే పాలించెనట.

ఈపైన నుడివిన బాదుర్లాఖానుమీదకే మన చినకూర్మనృపాలకు విజయరామ రాజుచే యుద్ధమునకు పంపబడి జయము పొందెననుటకు సందియములేదు.

ఈ పెదవిజయరామరాజుగారు క్రీ. శ. 1712 సం॥ లో తమ పూర్వరాజధాని పొట్నూరును మార్చి విజయనగరమున నూతనముగా నొకకోట గట్టించెను. ఈయన నైజామువారికి నామమాత్రముగా పన్నులు యిచ్చెను వారికి లోబడియుండలేదు. శ్రీకాకుళము పరగణా విషయములో వీరికనేక యుద్ధములు గల్గుచుండెను. 1741 లో నైజాముతాలూకు జాఫరల్లీ సేనానిని జయించి యితడు అబ్దుల్ ఖాన్‌ను శ్రీకాకుళం హవేలీ గ్రామముల పాలించనిచ్చెను. మరల జాఫరల్లీని నైజాంనవాబువారు పంపిరి. ఈ నైజాము ప్రతినిధులకు వీరికి తఱచు కలహములుండెను. ఈ తగాదాలలో 1752 సం॥లో గోల్కొండ సైన్యములనుగూడ నతడు జయించెను. (J A H.R S. XIII Pts 3,4 P. 161) ఇట్టి యుద్ధములందే చినకూర్మనృపాలుడు పాల్గొని తన యనుపమాన శౌర్యసాహసముల బ్రదర్శించి యుండును. అందువల్లనే మనకవి యీతని వర్ణించుపట్ల —

"ముష్కరపాదుషా - లష్కరులకుమిత్తి, చెలువారునే వీరు - చేతికత్తి
పాదుషాహి వజీరు - పౌజుల తలమేకు, చెలువారునే వీరు - చేతిబాకు
గడిదేశదుర్గాధి - కరుల పెనుమారి, చెలువారునే వీరు - చేతిసూరి
యుత్కళదేశాది - యూధకల్పాంతంబు, చెలువారునే వీరు - చేతికుంతము"

అని చెప్పినాడు. వశీకృతులుగాని దుర్జనాయకులగు జమీందారులపైగూడ నీసేనాధిపతి చర్య గైకొనుచుండినట్లు పైపద్యమువల్ల మనము భావింపవచ్చును. 1752 లో నైజాంవారు ఫ్రెంచివారి కాప్రాంతములపై నధికారమొసంగగా వారు శ్రీకాకుళమున ఇబ్రహీంఖాన్‌ను పాలనలోనుంచిరి. ఈ ఫ్రెంచివారితో స్నేహపడి, వారితోజేరి, తన సేనలో 10 వేలమందిని సాయముగా బంపి 1757 లో తనకు విరోధులుగానుండిన బొబ్బిలివారిపై దండయాత్రజేసి దానిని వశపరచుకొని, చివరకు తాండ్రపాపయ్యచే నీవిజయరామరాజు నిహతుడగుట నాంధ్రదేశ మాబాలగోపాల మెఱిగిన చరిత్రాంశమే—

ఈ రాజ్యముక్రింద సత్యవరము, కాశింకోట, జల్మారు, చికాకోలు, యిచ్ఛాపురం, పెక్కలి మున్నగు జమీందార్లు సామంతులై యేటేట పన్నులు పంపువారు. కోటలో 10 వేలపైగా సైన్యముండెడిది. జమీలలో 30 వేలసైన్యముండెను, అవసరమైనపుడీసైన్యముకూడ తోడువచ్చెడిది. ఈరీతిగా విజయనగరసైన్యము 40 వేలకు దాటియుండెను. దీనిని యాస్థిండియాకంపెనీవారుగూడ చూచి శ్లాఘించియుండిరి. కోటలోని సైన్యములను నడపుటకాకాలములో మిక్కిలి సమర్థులైన సేనాధిపతులుండిరనుట నిర్వివాదము. ఇట్టివారిలోనే మన వెలిచేటి కమ్మదొరలు జేరియుండిరి. సైనికులుగా సర్దారులుగా జాలమంది కమ్మవారు పనిజేయుచు వచ్చిరి. వీరిచర్యలే కొంతవరకు సూత్రప్రాయముగ కవి గ్రంథస్థమొనర్చెను. పెదవిజయరామరాజు కోరికపైననే చినకూర్మరాయుడు శ్రీకాకుళముకోట వశపరచుకొనుట కేగియుండును, ఈ

యిర్వుర కాలములనుబట్టి యీవంశములో మిగతావారి కాలములనుగూడ కమ్మచరిత్ర లో వ్రాసినదానికి మార్పుగా నిప్పుడీ క్రిందిరీతినిమనము నిర్ణయింపవచ్చును.

క్రీ.శ. దాదాపు-మధ్య	విజయనగరరాజు	ఆకాలపు కమ్మదొర	
,, 1612–87	వెంకటపతి, ఆనందరాజు I	మల్లిఖార్జునదొర	
,, 1687–1712	సీతారామ, ఆనందరాజు II లు	పెదకూర్మరాయ, నారప్పదొరలు	
,, 1712–57	పెదవిజయరామరాజు	చినకూర్మరాయ, పర్వతరాయుఁడులు	
,, 1757–59	మూడవ ఆనందరాజు	కామనరాయుడు, కృష్ణరాయుఁడు	
,, 1759–94	రెండవ విజయరామరాజు సీతారామరాజులు	}	డిటో
,, 1794–1915	దాదాపు, నారాయణగజపతి, కృతిభర్త, గురురాయుఁడు		

పెదవిజయరామరాజుగారు 1757 సం॥ లో స్వర్గస్థులైనంతనే యాతని యన్న కుమారుఁడగు ఆనందరాజుగారికి ఫ్రెంచివారిక్రింద లోఁబడియుండుట కిష్టములేక యాంగ్లేయులతో రాయభారముసల్పి ఫ్రెంచివారిని వెడలగొట్టుటకై యత్నించి, తాను గూడ తోడ్పడి ఫ్రెంచివారినోడించి యుండెను. 1757 లో చేబ్రోలువద్ద ఇంగ్లీషు ఫ్రెంచి యుద్ధము జరిగెను. అందానందరాజుగారు తనసైన్యముతో నింగ్లీషువారికి సాయపడెను. ఈయనయు, నింగ్లీషువారునుకలిసి తర్వాత పెద్దాపురం, రాజమండ్రి శ్యామలకోట మున్నగుకోటలు పట్టుకొనిరి. కుందూరు, ఉండూరు (శ్యామలకోటవద్ద గలది) మొదలగుచోట్ల జరిగిన యుద్ధములలో జమీందార్లు ఫ్రెంచివారికి సాయపడినను, ఆనందగజపతి సహాయమువల్లనే యింగ్లీషువారికి విజయము చేకూరెను. కృతిభర్త తండ్రియగు కామనరాయుఁడును, కృష్ణరాయుఁడును ఈకాలమందుండి యుద్ధకార్యనిమగ్నులగుచుండి రనవచ్చును. అందుననే కవి వీరిని వర్ణించుపట్ల —

"క. రంభాదికామినీకుచ । కుంభమృగీమదకదంబ-గురుక్షణదో
స్థంభాంతరులైదివిని వి । జృంభింతురుకృష్ణనీర-శేఖరశత్రుల్॥"

అనియు —

"చ. అనుపమసత్యశౌచ విజ । యాంకుఁడుకామయయుద్ధవేదికన్
దనభుజసత్వముంకువయె । నర్చియశోధవళాంబరస్ఫురత్
ఘనపథకాయమానము ప్ర । తాపమరాత్రికరూపమైఁదగన్
గొనియెజయేందిరన్ దిశలు । గోరికమున్తెపుసేసఁజల్లఁగన్"

అని వక్కాణించినాఁడు.

ఆనందరాజుగారు 1759లోచనిపోఁగా, నాయనభార్య చంద్రయ్యమ్మగారు తాళ్ళపాలెంలోని తనభర్త జ్ఞాతిబృందములోని రామభద్రరాజుగారికుమారుఁడు వెంకటపతి

రాజును పెంపుగైకొని రెండవ విజయరామరాజుగా బేరొక్కానెను. ఈయన చిన్నవాఁడుగమండఁగా యగ్రజుడును ద్వైమాత్రేయుఁడునగు సీతారామరాజుగారు పాలింపఁజొచ్చిరి. ఈకాలమునకు గోలొక్కండనవాబు నాయకత్వ మీరాజ్యముపై నశించి. యాస్టిండియాకంపెనీవారు ప్రవేశించిరి. వారికేటేట కవుళ్ళపద్ధతిపై పన్నులు వీరు చెల్లించుచుండిరి. 1759 – 84 సం॥ లమధ్య ననేకజమీ్ను కంపెనీవారు సీతారామరాజు పాలనలో నుంచిరి గాని జమీందార్ల తిరుగుబాట్లు మున్నగు చిక్కులవల్ల పన్నులు పూర్తిగారాలేదని కంపెనీవారు 1777 లో నీకోటనుగూడ పట్టుకొనిరిగాని తర్వాత వదలివేయఁబడెను. అప్పటినుండియు కంపెనీవారికిలోఁబడియే విజయనగర సంస్థానమున్నను, తగినంత సైన్యబలము 1810 వరకు ఉండెను. కూర్మపురాణ పీఠికలో యీసంస్థానమునకు లోబడియండిన జమీలనుగురించి యిట్లున్నది.

" అవ్విభుండుర్వీతలంబు మహాధర్మంబున నేలునప్పుడు పన్నులకనుసన్నల నిచ్చువారు సధ్భావుండగు జయపుర లాలాకృష్ణదేవుండును, సుతేజుండగు శృంగవరపుకోట ముఠాకాశీపతిరాజును, సుమతియగు మాడుగలలింగభూపతియు, నవ్యాజుఁడగు సాలూరు సన్యాసిరాజును, ధీరులగు కోఒపాలెపు ముత్తావారును, సాధుండగు కురుపాము శివరామమనోనాధుండును, విధేయుండగు ననకాపల్లి రామభద్రపాయరాయుండును, సుకృతియగు గొలుగొండ వీరభూపతియు, ప్రతాపసాంద్రుండగు పాలకొండవిజయరామరాజేంద్రుఁడును, ధవరయగునాంధ్రరామన్నదొరయు, నర్థిసుర మనోజ్ఞుఁడగు రేగులపలస పూసపాటి విజయరామరాజును, నజేయుండగు పోరాపు పాయకరాయుఁడును, సుశౌర్యుఁడగు పాచిపెంట వీరపరాయవర్యుఁడును, నిష్టంకుండగు సంగంవలస నిశ్శంకుండును, నూత్నభోజుఁడగు చెముడులక్కరాజును, సుప్రభావుఁడగు రాజా,రావు వెంగళరావును, గుణధౌరేయుఁడగు నరవమేదినీరావు వీరనరసింహరాయుఁడు" మొదలగువారు —

ఈ సామంతరాజు లద్దరివద్దను అనేకచిక్కులు కరవులుగల కాలములో పన్నులు వసూలుపరచి. కంపెనీవారికి జుమ్మా చెల్లించుటకు విజయనగరమున నెట్టి శక్తివంతములైన సైన్యములు, తదధిపతులు నుండవలెనో పాఠకులకు సులభముగా గోచరమగును. 1784 సం॥ లో సీతారామగజపతి బహుసామర్థ్యవంతమైన తన దివాన్‌గిరి పాలనను కంపెనీవారి యొత్తిడిచే వదలివేయుటవల్లను, సోదరులతో గల యభిప్రాయభేదములవల్లను విజయరామనృపాలుఁడే దర్వాత పాలన సాగించెను, వీరిపలుకుబడి కసూయజెంది వానివి తగ్గించుటకై యనేక కుట్రలు కంపెనీవారును, జమీందారులును పన్నుచుండిరి. తుట్టతుదకు 1794 సం॥ లో నీ విజయరామరాజు కంపెనీని ధిక్కరించినట్లు భావించి గొప్ప యుద్ధమొనరించిరి. ఇదియే పద్మనాభ యుద్ధము. దీనిలో వీరాగ్రేసరుఁడగు విజయరామభూపతి యాంగ్లేయుల ఫిరంగిధాకల కాగలేక తన బంధుపరివారము 310 మందితో గలిసి వీరస్వర్గమలంకరించెను, ఈయ

నను జంపుటన్యాయమని కంపెనీవారు చివరకొక తీర్మానరూపమున వెల్లడించిరి. ఈయన తర్వాత కుమారుఁడగు నారాయణగజపతి కంపెనీవారికి లోబడుటచే సంస్థానాధిపతిగాగుర్తింపఁబడి పాలనకు పచ్చెను.* ఈ నారాయణగజపతి సేనాధిపతులలో నొక్కఁడే మన కృతిభర్త గురురాయుఁడు. ఇతఁడుగూడ పైయుద్ధమునందు పాల్గొనియుండును. ఈయనకాలములో నప్పుడప్పుడు చిన్న యుద్ధము లున్నను, హెచ్చుగా గనపడవు. అందుచే నీయనకు తన పూర్వీకులకువలె గాక, కొంచెము విశ్రాంతి చిక్కినది. భాషాభిమానము తోడైనది. కవితావ్యాసంగము లారంభించెను. సమస్త పురాణాగమ పద పద్యార్థ భావసంపర్క విత్తర్కుండని పేరు వడసినాడు, చివరి కీ గ్రంథమునకు కృతిభర్తయైనాడు. ఈయన పైన నుడివిన పర్వతరాయునికి జగ్గమాంబ వలన జనించిన కామనరాయుని పుత్రులలో నొక్కఁడు. తల్లి వెంకమాంబ సోదరులు పాపరాయుఁడు, జగ్గరాయుఁడు ననువారు. వీరందరును అంగ, వంగ, కళింగ రాజ్యములందు ప్రసిద్ధులని, శూరాగ్రేసరులని కవి వర్ణించుటలో నతిశయోక్తి యుండదు. కృతిభర్త తండ్రిగూడ వీరాధివీరుఁడుగా జెప్పఁబడెను, కృతిభర్త ద్వాత్రింశదాయుధవిద్యాపారీణుఁడు. ఈయన గుణగణము లన్నియు గ్రంథమున విపులముగా నున్నవిగాన చర్వితచర్వణ మొనర్పను. కృతిభర్తవలెనే నారాయణ గజపతి గూడ సకలాయుధ రహస్యవేదియని, జ్యోతిష, మంత్ర, శాస్త్రరహస్యము లెఱింగినవాఁడని కూర్మపురాణమున నున్నది, ఆ కాలపు యుద్ధపరిస్థితులఁదలంచిన నివియన్నియు స్వభావోక్తులే యనవచ్చును. 1790-91 సం॥ ల మధ్య దేశమున గొప్పక్షోభము వచ్చెను. ఆ కాలములోను, దర్వాతను గృతిభర్త బంధుజనులను ఆశ్రితబృందమును పోషించి తన యౌదార్యమును బ్రకటించి యుండును. దీనిని గూడ కవి గ్రంథమున నుగ్గడించియున్నాఁడు. ఈయన నడిపల్లిలో వసించుచుండెను. ఇచట నిప్పటి కీవంశీకులున్నారు.

క్రమముగా సంస్థానములందు సైన్యములను తగ్గించుటకై యాంగ్లేయకంపెనీవారు పూనికొనిరి. 1802-10 సం॥ల మధ్య వీనిని పూర్తిగా తొలఁగించి తెల్లసైన్యములను అవసరమైనచోట్ల నిల్పిరి. నాటినుండి యీ విజయనగరసంస్థానమునందు గూడ సైన్యములు తగ్గింపఁబడెను. అందుచేనచట సైనికాధికారములు కోల్పోయిన కృతిభర్తవంశమువారు పరిపాలన కార్యములో నదృశ్యులైనను, పే రెన్నికగన్న సామంతులుగా నిప్పటి కాయా గ్రామములందు వసించుచు, వీరి పూర్వీకుల కీ బడిన నూరుయకరముల పైచిలుకు యీనాంభూముల ననుభవించుచు, మరికొన్ని భూభాగములు నార్జించి ప్రసిద్ధిగ నున్నారు. ఈ వెలిసేటివంశీకులకు యరమనేడివారు. బొట్లవారు, బొడ్డువారు, గురాలవారు, నెక్కంటివారు, బొల్లింపల్లివారు, మన్నెవారు మున్నగు కవ్మవారు బంధువులైయున్నారు. ఈ వంశీకులు వీరిబంధువులు నిపుడు

---

* కళింగదేశచరిత్ర, కూర్మపురాణ పీఠికలాధారము.

బంటుపల్లి, వెలిశేరు, పెదనడిపల్లి, చిననడిపల్లి, కమ్మశిగడాం. దేవరాపల్లి, సంచాం, విజయనగరం మున్నగుచోట్ల నివసించుచున్నారు.

వీరి బంధువులలో మొదటియుద్ధమునందు చనిపోయిన బొట్ల గురప్పదొర కిర్వారు సతీమణు లుండిరి. అందు జిన్నభార్యయగు మహాలక్ష్మీదేవి భర్తతో సహగమన మొనర్పఁగా నప్పటినుండి నామెపేర యేటేట యొకపురమును నిర్మించి యందామె కళ్యాణోత్సవము వైభవముగా జరుపుచు, బంటుపల్లి గ్రామస్థులు కళ్యాణమును, కమ్మసిగడాంవారు నిత్యపూజా పునస్కారములును, సంచాంవారు మేళతాళాదులు, వేల్పురాయి గ్రామంవారు పురనిర్మాణమును జేయుచు, నాదినములలో హరికథాకాలక్షేపాదుల సల్పుచు, నామెను దేవతగా ప్రాంతీయులందరు కొల్చుచున్నారు. ఈదేవత యరమనేడివారి వంశమున బుట్టినదై యున్నది.

కృతిభర్త యగు గురురాయఁడు భాషాభిమానియై, కవిపోషకుఁడై యుండనిచో నీ వంశచరిత్ర కాలగర్భమున నశించెడిదే. ఆతఁడీ గ్రంథము వ్రాయించి, తనకును, దనవంశమునకును. కవికిని శాశ్వతత్వముగూర్చుటయేగాక తన వంశచరిత్ర నాంధ్రలోకమునకు తెల్పి కృతార్థుఁడయ్యెననుటలో సందియములేదు. గ్రంథముద్రణ కర్తయగు శ్రీ సీతారామస్వామిదొర పైన నుడివిన చినకూర్మరాయన్నృపాలునికి 7 వ-పురుషాంతరమువాఁడైయుండి సప్తసంతానములలో నొకటియగు నీ కృతిని పునరుద్ధరించుట విశేషము. ఈయన వంశవివరము ప్రత్యేకముగ నున్నది. దానిని చదువుఁడు.

ఇట్లు,

సంపాదకుఁడు,

కొత్త భావయ్యచౌదరి.

సంగంజాగర్ల మూడి,
4-12-1950

ధర్మనందన విలాసము

గ్రంథపోషక కర్త వంశావళి

"మ॥ మహిమున్వాగనుశాసనుండు సృజియింపఁగుండలీంద్రుండుతఁ
మహసీయస్థితి మూలమై నిలుప శ్రీకాథుండు ప్రోవఁ మహా
మహులై సోముఁడు భాస్కరుండు వెలయింపఁ సొంపువాటిల్లునీ
బహుళాంధ్రోక్తినయ ప్రపంచమునదగ్రత్రాగల్భ్య మూహించెదఁ"

అను నార్యోక్తి ననుసరించి సనాతన కవి తల్లజులచే సక్రమాభివృద్ధిగావింపఁబడిన భాషామతల్లికి మహాకవుల హృదయరంగము నాటకరంగము వంటిది. వారిలో బేరొక్కన్న మహాకవియగు కాళ్లకూరు గౌరీకాంతామాత్యునిచే రచింపఁబడిన ధర్మనందనవిలాసము అను శృంగారప్రబంధమును ఆనాటి సుప్రసిద్ధ కమ్మవంశాలంకారుఁడగు వెలిచేటి గురురాయుని కంకిత మీయఁబడియెను. మఱియు నాకాలమున ముద్రణాదిసౌకర్యములు లేకుండుటచే నిట్టి మహాకావ్యమును నాంధ్రసోదర సోదరీమణుల కందించు భాగ్యము లభించలేదు. "స్వదత్తాద్విగుణమ్ పుణ్యమ్, పరదత్తాను పాలయన్" అనునట్లు గ్రంథనిర్మాణముకంటె ద్విగుణీకృత ఫలమునిచ్చు జీర్ణోద్ధరణమునకు నేతత్కృతిపతివంశీయుఁడును, శ్రీమంతుఁడును వినయవివేకాది లక్షణసంపన్నుఁడు నగు శ్రీ వెలిచేటి సీతారామస్వామిచౌదరి యీ మహాకార్యమునకు గంకణము గట్టుకొని చాల వ్యయప్రయాసలకులోనై నిర్వహించుట బహుశ్లాఘాపాత్రము. మఱియు నీ సుగుణమణి భగీరథునిమాట్కి తమ వంశీయులనెల్ల పవిత్రీకరణము సేయుటకు నిందు వంశానుబంధ వివరములు వ్రాయుటయం దతిశయోక్తి యని తజ్జులూహింపవలదు.

మరియు విశాఖమండలస్థిత కమ్మవంశీయులలో నీ వంశ మూలపురుషుఁడగు శ్రీ తిరుపతిదొరకు, రెండవ పురుషుండగు చినకూర్మరాయని సంతతి అనగ మూల పురుషునకు నీ పోషణకర్త యెనిమిదవ పురుషుఁడు. నాఁటినుండి నేఁటివరకు నీ వంశస్థులు ఆగర్భశ్రీమంతులును, సత్య, దాన, ధర్మపరాయణులై యున్నారు. అందు కందాళగోత్రమున జనించిన వెలిచేటివారు, గురుసాంప్రదాయముగా ఆత్రేయస గోత్రములోనివా రగుటచే ఆర్షసాంప్రదాయము ననుసరించి కుల గోత్ర గౌరవము లందు మిగుల వన్నెకెక్కి యుండి రనుటకు ననేక తార్కాణములు గలవు. ఏమనగ

వెలిచేటి అప్పయ్యదొర (1800 ప్రాంతం)

తిరుపతి దొరకు అయిదవ పురుషుడగు అప్పయ్యదొర సత్కార్యా చరణుండును, భూరిదాన దయాపరుండునై యనేక సత్కార్యంబుల గావించి కాలధర్మము నొందెను వారి ధర్మపత్ని సీతమ్మ యను నామె. ఆమె పేరు సార్థకముల గావించుకొని భర్తగారి యనుసరణకు నేమియు భంగము రానీయకుండ నతిథి బంధు సత్కారంబులును, దాసదాసీజన పరిపోషణంబును, ఆశ్రిత గురువిద్వజ్జనాభి వందనమును వహించిపతి యనుగు జాడల తప్పని ధర్మసంసారమును నడిపించి పతికి తన ధర్మ సతీత్వ ధర్మమును ననుసరించి ఆ నాటి మహిళామ తల్లులకు మార్గదర్శియై ఆమె పేరున తాంబూలవల్యాది ఆరామముల నెలకొల్పెను. అవి నేటికాలమువరకును సుప్రసిద్ధమైయున్నవి. దేవతాగృహతటాక నిర్మాణములఁ గావించెను. మఱియు ప్రియపుత్రరత్నములగు భోజన్న, రామయ్య గారలకు ననేకవిధములగు విద్యాబుద్ధులఁ గఱపించెను. కొంతకాలమునకు వారియువురును విజ్ఞానవంతులై గృహ, ఆరామజలాశయములనేర్పరచి, తమ పిత్ర గౌరవంబుల

అపరభోజుడగు భోజన్న (1815 ప్రాంతం)

నిల్చి యశోవంతులైరి. అందున జ్యేష్ఠుఁడు భోజన్నకు మన్నెవంశ సంభూతురాలగు రాజ్యలక్ష్మిని వివాహము చేసిరి. వీరలు నారాయణరాయఁడు సుందరరాయఁడు నను నిరువురు పుత్రరత్నములఁగాంచిరి. వారిలో ప్రథమ పుత్రుఁడు నారాయణ రాయనికి గురాల పాపయ్య కొమరిక ఆమ్మాయమ్మను నామెను వివాహము చేసిరి. భోజన్న రామయ్య గారలు యిరువురు జనించిరి. మఱియు నీ భోజన్న బహు విద్యావంతుఁడై పూర్వగ్రంథములలో భారతాదిపురాణములను తాళపత్రలిఖితముగా జేసి భాషాసేవ గావించెను. రూపమునందును తేజమునందును సద్గుణంబులందును భోజన్నకు భోజుండే సాటి యని యానాటి ప్రజాబాహుళ్యము మెచ్చుకొనిరని ప్రతీతి.

మరియు నీయనకు వాండ్రంగిగ్రామం మేదరమెట్లవారి వంశమునగల గురవన్నగారి కొమరిత, సీతమ్మ యనునామె ధర్మపత్నిగ నయ్యెను. ఇంక నీ సీతమ్మ భోజన్నలయందు సూరిరాయఁడు. సత్యనారాయణ, అను యిరువురు పుత్రులుదయించిరి. పుత్రికలు 1 పాపమ్మ. 2 కాయమ్మ, 3 సుందరమ్మ. 4 కోనమ్మ. 5 మహాలక్ష్మి అనువారలు. ఇందు పాపమ్మ, గురాల సూర్యనారాయణగారి కొమరుఁడు పాపయ్య కొసంగఁబడెను. మఱియు కాయమ్మను వేల్పురాయిగ్రామ కా॥ మేదరమెట్ల లక్ష్మీనరసయ్య కొమారుఁడు గురవయ్య కొసంగిరి. ఈ మేదరమెట్లవారు 15 వ-

శతాబ్దినుంచి గజపతుల కొలువులో సేనాధిపతులుగ నుండిరి. వీరికి, లక్ష్మీనర సయ్య. జగన్నాథము పుత్రులు, చిన్నమ్మాయి సుందరమ్మలుపుత్రికలు. సుందరమ్మ. పెద్దనడిపల్లి వాస్తవ్యుఁడు మన్నె బుచ్చయ్యగారి కామయ్యకు ధర్మపత్నిగా వయ్యేను. కోనమ్మను గురాల చిన్నగురవయ్యగారి కొమరుఁడు ప్రకాశరాయఁడు కొసంగిరి. మహలక్ష్మియను నామె గచ్చలవలస అగ్రహారం వాస్తవ్యులు మన్నె అప్పన్నదొర గారి కుమరుఁడు సత్యనారాయణకు ధర్మపత్ని యయ్యేను. అందు కాయమ్మ గుర వయ్యగారలకు లక్ష్మీనరసయ్య జగన్నాధము పుత్రులు. చిన్నమ్మాయి, సుందరమ్మలు పుత్రికలు. మహలక్ష్మి సత్యనారాయణలకు 1 లక్ష్మీనారాయఁ, 2 చిరంజీవి, 3 భోజన్న అను పుత్రులును, 1 అనంతమ్మ 2 రాజ్యలక్ష్మియను పుత్రికలు గల్గిరి.

గ్రామోద్యోగి రామయ్యగారు (1825 ప్రాంతం)

మఱియును నీవంశమున నారాయణరాయని కొమరుఁడు రామయ్య గ్రామో ద్యోగమును నిర్వహించెను. అతఁడు నిత్యము అశ్వారూఢుఁడై సంచరిం చుచు, రూప, వైభవముల బేరెన్నిక గన్న ధీరోత్తముఁడు. ఈయనకు భార్యలు ముప్పురు. అందు ప్రథమ కళత్రము గురాల సూర్యనారాయణ కొమరిత బంగా రమ్మకు సీతమ్మ రాజమ్మ అను కుమారికలు గలిగిరి. ఇందు సీతమ్మ కోష్టగ్రామవాసి మన్నెరామయ్యగారి పుత్రుఁడు సీతాపతి కీయఁబడెను.

ఈమెకు రామయ్య అను పుత్రుఁడు గలఁడు. ఈయనకు బంటుపల్లి వాస్తవ్యులు వెలిచేటి కూర్మన్నగారి వంశములో సూరప్ప కొమార్తె చిట్టెమ్మను పెండ్లిచేసిరి. ఆయనకు 1 సీతాలక్ష్మి యను కుమార్తె 2 సీతాపతి యను కొడుకు గలరు. రాజ మ్మను గురాల లక్ష్మీపతి కు॥ లక్ష్మీనారాయణ కిచ్చిరి. వీరికి నారాయణమ్మ యను పుత్రిక గలదు.

మఱియు గ్రామోద్యోగము గావించిన రామయ్యగారి ద్వితీయ కళత్రము గచ్చలవలస వాస్తవ్యులు. గురాల వెంకన్న కొమార్తె బంగారమ్మయై యుండెను. తృతీయ కళత్రము పశ్చిమ గో॥ జిల్లా ఆచంట వాస్తవ్యులు చిలుకూరి వీరాసామి, గారి కొమరిత సూరమ్మ యను నామెయై యుండెను. వీరికి నారాయణరాయఁడు, అమ్మాయమ్మ సావిత్రి యనువారు బిడ్డలు. వారిలో యిరువురు పుత్రికలు గురాల ఆప్పారావు చౌదరికి నొసంగఁబడెను.

మఱియు పైభోజన్న కు॥ సుందరరాయనికి కమ్మవారిసిగడాం వాస్తవ్యులు మన్నెవంశమున జన్మించిన సుందరయ్యమ్మను ధర్మపత్నిగా నొసంగిరి. వీరలకు ప్రభాకరరాయఁడు పుత్రుఁడు పుత్రికలు అచ్చమ్మ చిన లక్ష్మమ్మ యనువారు. అందు

ప్రభాకరరాయునకు. గచ్చలవలస అగ్రహారం వాస్తవ్యులు గురాల వెంకన్న పుత్రిక సుందరమ్మనిచ్చిరి. వారికి సుందర్రాయుడు. వరహాలు, నీలకంఠము అనుపుత్రులును అన్నపూర్ణ, వజ్రలక్ష్మియను పుత్రికలునుగలరు. అందు సుందరరాయనికి వేల్పు రాయివాస్తవ్యులు మేదరమెట్ల ఆదినారాయణగారిపుత్రిక భాగ్యలక్ష్మియొసంగఁబడెను. వరహాలునకు చిననడిపల్లి పె॥ నడిపల్లిగ్రామోద్యోగి గచ్చలవలస అగ్రహారం కా॥ మన్నేశీతారామస్వామికొమార్తె లక్ష్మీకాంతమ్మనిచ్చిరి. వీరికి బంగార్రాయుడు అను కొమారుఁడు కలఁడు. నీలకంఠమునకు మేదరమెట్ల అప్పలస్వామిపుత్రిక చంద్రావతి నిచ్చిరి. వీరికి ప్రభాకరరాయఁడు పుత్రిక వెంకటలక్ష్మియు కలిగెను.

మఱియు పైని జెప్పిన ప్రభాకరరాయని పుత్రికలు అన్నపూర్ణ, వజ్రలక్ష్మిలను వారిలో అన్నపూర్ణను గురాల రామయ్యకు॥ సుందరరాయున కిచ్చిరి. వీరలకు 1 వెంకటనారాయణమూర్తి, 2 రామచంద్రుఁడు. 3 వసంతుఁడు పుత్రులు. 1 అమ్మాజీ 2 లక్ష్మీనర్సమ్మ యను పుత్రికలు కల్గిరి.

పై వజ్రలక్ష్మిని బంటుపల్లి కా॥ మన్నె అప్పన్నకు॥ నారాయణమూర్తికిచ్చిరి. వీరికి పుత్రులు, 1 బాబుజీరావు, 2 వరహాలు, పుత్రికలు 1 బాలరత్న 2 విశాలాక్ష్మి గలరు.

గ్రంథ పోషణకర్త తాత – ప్రకాశరాయుగారు

(జననము 1839 – మరణము 1914)

మఱియు మూలపురుషుఁడు తిరుపతిదొరకు ఆఱవపురిషుఁడు భోజన్న కనిష్ఠ సోదరుఁడగు, రామయ్యకు మేదరమెట్ల వంశస్థుఁడు సీతారామయ్య తోఁబుట్టువు బంగారమ్మ నొసంగిరి. ఆ బంగారమ్మ రామయ్యలయందు ఏకైక పుత్రరత్నమును, వంశవర్ధనుఁడునైన ప్రకాశరాయుఁడను కుమారుఁడుదయించెను. వీరి తోఁబుట్టువులు. సీతమ్మ. కోనమ్మ. మహాలక్ష్ములు. వీరికో సీతమ్మ గురాల సూర్యనారాయణ కొసంగిరి. కోనమ్మను గురాల గురవయ్యకు నిచ్చిరి. మహాలక్ష్మి గురాల లక్ష్మీపతి కొసంగఁ బడియెను. మఱియు వీరి కగ్రజుఁడు ప్రకాశరాయఁడు కుల, రూప, సౌందర్యముల మిన్నయై అనవరత సత్య ధర్మపరాయణత్వమున దైవ బ్రాహ్మణభక్తియు యదృచ్ఛాలాభమున నిరంతరము కృషి ధర్మవ్యాపారమున బహుజనాంగీకృత. దాన ధర్మనిరతుఁడై మహత్తరపుణ్యకార్యములు జరిపి, నిరతాన్నదాన పానీయాది వసతుల నేర్పరచియు బ్రహ్మప్రతిష్ఠాది సప్తసంతాన గరిష్ఠుఁడై సుందర మందిరారామ నిర్మాణములందును సంతత విద్వజ్జనగోష్ఠియును గలిగి రారాజుసాంగత్యములచే సతత వాహనయానమున సంచారము చేయుచు తాను ధర్మమనుసరించి తదితరుల నాచరింపఁజేయుచు, భూలోకస్వర్గమనం దన గృహస్థాశ్రమమున నష్టయిశ్వర్య సిద్ధులబొంది, ధర్మార్థకామమోక్షములను చతుర్విధ పురుషార్థసిద్ధివడసి తనతోడి



శ్రీ వెలిచేటి ప్రకాశరాయుఁడు భొర గారు

జననం: 1859. :: అస్తమయం: 1914.

A

ఛాయవలె సర్వధర్మములను వడసిన లక్ష్మాంబతో బాల్య, యౌవన, కౌమార వార్ధక్యములు గడపి, డెబ్బదియ్దైదేండ్లు మించి పరమాయువుతో నిహపరములయందు ధన్యత్వమును వడసెను.

మఱియు వీరిధర్మపత్నియ్యైన శ్రీ లక్ష్మాంబ మేదరమెట్ల సీతారామయ్యగారి పుత్రీరత్నము. ఈమెసోదరీలు, 1 మహాలక్ష్మి. 2 అచ్చమాంబ, సోదరులు 1 కూర్మన్న 2 ప్రకాశం అనువారు. వీరలతల్లి గురాల రామయ్యగారికొమరిత చిట్టిమాంబయను నామె, యిందు అచ్చమాంబ వాండ్రంగివాస్తవ్యులు యరమనేడి రామమూర్తికి నొసంగఁబడియెను. వీరలకు ఁగుమారులు 1 నారాయణ 2 సీతారామయ్య 3 అప్పల రామమూర్తి 4 సత్యనారాయణఅనువాఁడు. కొమరితలు 1 గున్నమ్మ 2 చిన్నమ్మాయి 3 అప్పలమ్మ అనువారు.

ఇఁక లక్ష్మాంబ ప్రకాశరాయఁడు అను పుణ్యదంపతుల పూర్వ పుణ్య వ్రత తపోమహిమయనునట్లు పురుషాగ్ధములవలె నలువురు పుత్రరత్నములును, పుత్రికాద్వయమునుకలిగిరి. అందు పుత్రరత్నము 1 అప్పలనరసింహాస్వామి 2 సీతారామస్వామి 3 రామయ్య 4 సుందరరాయుడుఅనువారు. పుత్రికలు 1 బంగారమ్మ 2 రామలక్ష్మిఅనువారు. వీరలలో పుత్రిక బంగారమ్మ గురాల భాస్కరరాయునకును, రామలక్షి గురాల కూర్మన్నకు, ధర్మపత్నులుగా నొసంగఁబడిరి.

అప్పలనృసింహాస్వామిగారు 1914 – 42

మఱియు నా అప్పలనృసింహాస్వామి తండ్రి యనంతరము పితృపితామహ గౌరవప్రతిష్ఠల ననుసరించి, కార్యశూరత్వము గల్గి దుష్టశిక్షణయు, శిష్టరక్షణయును, నాత్మధనముగా వ్యవహరించి, సమస్తభోగభాగ్యమహిమాన్వితుఁడై యుండిరి. వీరి తండ్రి పూర్వులకు చిననడిపల్లిలో పాతలోగిండ్లు యినాం జిరాయితీ భూములు నూఱు యకరములు గలవు. అందున రామయ్య సుందరరాయులు పెద్దవారైనను యీ అప్పలనరసింహాస్వామి తండ్రి ప్రకాశరాయుఁడు కుటుంబయజమానిగ వ్యవహరించి, అందు సంగోరు వాటాను గ్రహించి, తన ప్రాగల్భమునను స్వకీయ పరాక్రమునను వారి అవసానకాలమునకు భూమిని దేవరాపల్లి అగ్రహారములోను చిన్ననడిపల్లి లోను గొల్లలములగాం, బూదపేట గ్రామములలో 250 యకరముల జిరాయితి యినాం భూములు, చిననడిపల్లి లో క్రొత్తలోగిలి సంపాదనముచేసి 1914 సం॥ లో కాలధర్మము నొందిరి. పిమ్మట అప్పలనృశింహాస్వామిగారు వ్యవహారమునకు వచ్చి దేవరాపల్లి అగ్రహారమున 150 యకరములు సంపాదించి, గొప్పలోగిలికట్టి తటాక కూప నిర్మాణముల గావించెను.

మఱియు చిననడిపల్లి గొల్లలములగాం, తిరుపతిపాలెం, తాళ్లవలస, మధురర్లపాలెం, వేల్పురాయి, పేరపి గ్రామములలో జిరాయితీ యినాంభూములు 350

యకరములు సంపాదించి, తన కుటుంబమునకును, తన సోదరుఁడు రామయ్యగారి కుటుంబమునకును సమస్త ఐశ్వర్యములకు వెలితిలేని గోహీరణ్య, పశ్యాది, గృహోపకరణశయన యానాది వివిధమార్గములందు తన పెద్దకుమారుని చేయూతగ జేకొని యితఁడభివృద్ధి గాంచెను. తన జీవితమున నెదురించినవారిని గర్వమడం చుచు, శరణాగతుల గాపాడుచు, సతత సత్కార్యనిమగ్నుఁడై కాశీ మొదలుగాగల పుణ్యతీర్థసందర్శనచేసి, దశవిధదానముల గావించి తన జీవితమును సార్థకముచేసి తమ తండ్రివలెనే డెబ్బదియైదేండ్ల పరమాయుర్దాయమున క్రీ. శ. 1942 సం॥ రం జనవరి 2 వ. తేదీని శ్రీరామనామపారాయణ జేయుచు తన స్వజనములతో తత్వ శాస్త్రము జెప్పుచు, గోభూహిరణ్యాది దానములుచేసి అనాయాసమున జ్ఞానమరణ మున స్వర్గమలంకరించెను.

మఱియు వీరి ధర్మపత్ని గురాల సూర్యనారాయణ కొమరిత, చిట్టిమాంబ జ్ఞానసంసారము ననుభవించి పతిహిత కార్యములయందు దైవార్చనమునందును, సాధుపోషణయు, దీనసంరక్షణయుగల్గి నమస్త పతివ్రతా ధర్మముల అలతివారల కుపదేశించి, తాను వంశమునకును, ఆనాటి యువతీమణులకును, బంధు బృందముల కును, తలకట్టుగా మెలంగి, అత్తమామల యాజ్ఞానువర్తియై పూర్వ సాంప్రదాయ ముగా సచ్చరిత్రముకల్గి మువ్వురు కొమారులను, మువ్వురు కొమరితలను వడసి, సుమంగళవతియై సతత అష్టయిశ్వర్య భోగభాగ్యముల ననుభవించి, తన బంధు మిత్ర స్వపరివారసమక్షమున శ్రీరామనామస్మరణయుక్తమగు మనస్సుతో పుణ్య స్త్రీ స్వర్గమలంకరించెను.

గ్రంథపోషణకర్త చంత్ర – వెలిసేటి సీతారామస్వామిగారు

(జననము 1894)

ఆ పుత్రరత్నములలో సీతారామస్వామి ప్రథమగణ్యుఁడు, ద్వితీయుఁడు బంగారురాయఁడు, తృతీయుఁడు సూర్యప్రకాశనారాయణరాయఁడు అనువారు. మాణి క్యాంబ, లక్ష్మీనరసమ్మ, శీతాలక్ష్మియనువారు పుత్రికారత్నములు. అందు మాణి క్యాంబ సీతాలక్ష్మమ్మలు గురాల వెంకన్నగారి కు॥ లక్ష్మీనారాయణగారికి ధర్మపత్ను లుగానొసఁగబడిరి. అందు సీతాలక్ష్మమ్మకు వెంకటరమణాంబయను పుత్రికయు, వెంకట బంగారురాయుఁడు అను పుత్రుడును గల్గిరి. మధ్యమురాలగు లక్ష్మీనరసమ్మ గురాల భాస్కరరాయని కు॥ ప్రకాశరాయునకీయబడెను. ఇట్లుండ నీయప్పలనృసింహ స్వామి జ్యేష్ఠపుత్రరత్నము సీతారామస్వామి క్రీ॥ శ॥ 1894 సం॥ జూన్ 22 వ తేది సరియగు శ్రీజయనామసం॥ ర జ్యేష్ఠ బ ళ శుక్రవార ధనిష్టానక్షత్ర కుంభలగ్నమున జన్మించెను. జన్మాదిగా బహుళభాగ్యభోగములలో నోలనాడుచు, తనకుటుంబమునకు ఉత్తరోత్తరాభివృద్ధిగ భూగృహ ఆరామసౌకర్యములు ధన ధాన్య పశు లోహ సమృద్ధియు అష్టయిశ్వర్య సంపదలుకల్గి యుభయవంశవర్ధనత్వమున నీ సీతారామ

స్వామి వెలయుచు బాల్యమునుండియు శ్రీ రామచంద్ర ధ్యానపరాయణత్వమున లోక సంగ్రహ విద్యల నభ్యసించి, మాతా పిత్ర గురు శుశ్రూషలచే ధన్యఁడై స్వజన పోషణయు, ఆర్యజనాదరమును, సాధుసజ్జన గురు పిత్ర దేవతాభివాదమును సంపాదించి, ప్రకృత పరాకృత విద్యను లౌకికపారతంత్రజ్ఞతకల్గి. బంధు మిత్ర స్నేహాను భూతిభావమున. విజ్ఞానవివరమున లోకవర్తనమును కర్మాచరణ, సత్యస్వభావమును కలిగి, కృషిచే సర్వధర్మపరాయణత్వమున జీవయాత్రనడిపింపఁబూని క్రీ. శ. 1926 సం॥ రమున జనపరి నెలలో శ్రీ చిరువూరి నారాయణబావాజీ గురుస్వాముల యొద్ద సమాశ్రయులై తన జన్మను పవిత్రీకరణము గావించుకొనుచు, ఏ తద్ధర్మము ననుసరించి మహాపురుషులను దివ్యస్థలములను కాంక్షించి శ్రీశైల, కాశీ, జగన్నాధ, రామేశ్వరాది పుణ్యతీర్థముల మెట్టి. ఏతస్థలమాహాత్మ్యముల గ్రహించెను. మఱియు తత్సమయమందు తిరుపతి గోగర్భాశ్రమమందు శ్రీ మలయాళస్వాములవారిని 1926 సం॥ రము మార్చి నెలలో దర్శించి, పూజించి వారి సమస్త గ్రంథములను, వారి వ్యాసాశ్రమ " యథార్థభారతీ పత్రికా " గ్రహణంబును గావించి అపారహముల యందు వారి గ్రంథ ప్రతిపాదిత విషయములే జీవితసమాచరణముసేయుచు వారినే బోధగురువులుగా ధ్యానించు చున్నారు.

ఇట్లు పిత్రార్జిత ధనభూగృహాదుల ననుసరించి వానిని స్వకీయాభివృద్ధిలోనుంచి దేశకాలపాత్రానుసారముగ సంభవించిన గాంధీయుగపురుషతత్వ సూత్రములు మనమున విమర్శించి, తన పూర్వార్జితజ్ఞానమునకు బోహదములైన, శాంతదయాసత్య శౌచముల మార్గములను అహింస, సత్యభూతదయాఋత్వ. హరిజనసేవాదుల ననుసరించి కృషిమూలముగ కర్మదేహము నడిపించుచు, గురాల కూర్మన్నగారి పుత్రీరత్నమగు సూర్య బంగారమ్మ యను సుశీలావతి పవిత్రగుణవతిని పితామహుని నిర్ణయము మేరకు గ్రహించి, ప్రాకృతసంసారపటను ఆర్షధర్మమార్గముగ నడిపించుచు. తన భర్త అనుసరించు విషయములనే స్వధర్మముగను భర్తతోడిదే లోకమని సంచరించు నీ పుణ్యవతితో జీవయాత్ర గడపు చున్నారు.

తదనంతర మీ గుణమణి దైవీయ సంపద్గుణములచే విలసిల్లుచు, మాతా పిత్ర గౌరవప్రపత్తులను పురస్కరించుకొని దశదిశలను తన కీర్తులను ప్రతిపాదించి తన సదుపదేశములచే మానవలోకము నారాధించుచు. సంతోషింపఁజేయుచు, శాంత, సత్య, జీవకారుణ్యముల ప్రధానాంగముగా గ్రహించి తమ వంశములవారి యాన్నత్యములను దలంచుచు, స్వగ్రామమగు చిన్ననడిపల్లిలో గాపురము స్థిరపరుచుకొనెను. కృతిపతివంశ మూలపురుషుఁడు తిరుపతిదొరకు అయిదవ వూరుషుఁడగు అప్పయ్యదొర చిన్ననడిపల్లి గ్రామమున శంకుస్థాపనముచేసి లోగిండ్లు కట్టించి దాసీదాసపరివారవర్గమును నెలకొల్పెను. ఈ ప్రతిష్ఠ దాదాపు రెండువందల యేండ్లగునని ప్రతీతి. మఱియు నా గ్రామము సమస్త సౌఖ్యములకు నాలవాలమై, తృణ, కాష్ఠ,

జల సమృద్ధిగలదై విరాజిల్లు చుండెను. తద్గ్రామ పరిసరమున తూర్పుగ చిన్ని పర్వతములు, సెలయేళ్లు, సుందరవనములు, పనతటాకంబుల విహంగ మారుతము లతో మహర్షి తపోయోగ్యమై నేటికిని వెలయుచున్న దీ చిన్ననడిపల్లె.

గ్రంథపోషణకర్త యగు సీతారామస్వామికి త్రిమూర్తులవలె మువ్వురు పుత్రులను, పుత్రికాద్వయమును పరమాత్ముడు ప్రసాదించెను. అం దగ్రజుడుగా తేది (8-6-1921) దుర్మతి సంవర జ్యేష్ఠ శు ౨ బుధవారం జగన్నాధరావును, (2) తే 28-12-1928, సరియగు విభవనామ సంవర మార్గశిర శు ౧౦ లు స్థిరవారం అశ్వినీనక్షత్ర మిథున లగ్నమందు అప్పల గోపాలరావును, 20-1-1939 తేదీకి సరియగు బహుధాన్యనామ సంవరం పుష్య బ ౩౦ లు శుక్రవారం ఉ॥ ష॥ నక్షత్ర మున రామచంద్రరావును జన్మించిరి.

పుత్రికలలో:-

తే. క్రోధననామ సంవర మార్గశర శు ౧౩ లు బుధవారం అలివేలుమంగాంబికయును
తే. శ్రీముఖనామ సంవర ఆషాఢ బ ౧౩ లు గురువారం లక్ష్మీభాయమ్మయును జన్మించిరి. అందు ప్రథమ పుత్రరత్నమునకు పశ్చిమగోదావరిమండలస్థల, ఆచంట గ్రామ వాస్తవ్యులు శ్రీ చిలుకూరి వెంకట్రాయులుగారి ద్వితీయ పుత్రిక ముత్యాలక్ష్మమ్మను వివాహము చేసిరి. వీరలకు తే. 1941 తారణనామ సంవర చైత్ర శు ౯ లు జానకీరామ్ను, తే 29-10-1948 సర్వధారినామ సంవర ఆశ్వీజ బ ౧౧ లు శుక్రవారం ఉపేంద్రరాములను పుత్రరత్నములు కలిగిరి.

పుత్రికలలో అలివేలుమంగాంబను గురాల భాస్కరరాయ ద్వితీయ పత్నీ మంగాంబ దత్తపుత్రుడు శ్రీరామమూర్తికి నిచ్చి వివాహము చేసిరి. వీరికి జ్యేష్ఠ పుత్రిక జానకీలక్ష్మి. తే. 22-1-1944 స్వభానునామ సంవర పుష్య శు ౧౨ లు బుధవారము కమలాకుమారీ అను పుత్రికారత్నము, తే. 26-8-46 భాస్కరరామ్ తే. 30-1-49 సర్వధారినామ సంవర పుష్య బ 30 లు నాడును కలిగిరి. వీరిట్లు పుత్రపౌత్రికాబృందముతో నొప్పారు చున్నారు.

మఱియు గ్రంథపోషణకర్త యగు సీతారామస్వామి ద్వితీయ సోదరుడు సూర్యప్రకాశనారాయణరాయునకు, విజయనగరంవాస్తవ్యులు,బొడ్డువంశప్రవర్థనులగు 1 వెంకటేశందొర, 2 వెంకటనారాయణ, 3 నరశింహము. 4 అప్పన్నదొరగారలు క్రమముగా సోదరులై వీరిలో వెంకటనారాయణ కు॥ వెంకటేశందొర కౌమారిత పాధ్వతమ్మనిచ్చి వివాహముఁ గావించెను. ఈయనకు పుత్రికలు ఆరుగురు క్రమముగా 1. సీతారత్నం, 2. లలితాకుమారి, 3. జయలక్ష్మి, 4. అనసూయ, 5. మంగాంబ, 6, వెంకటలక్ష్మి యనువారు. అందు జ్యేష్టపుత్రికను గురాల లక్ష్మీనారాయణ గారి కు॥ బంగారురాయునకును, రెండవ కన్యను తూ॥ గో॥ జిల్లా మేఘపాకగ్రామం కొరపాటి వెంకట్రావునకు నిచ్చి వివాహముఁ గావించిరి.

ఇక మన గ్రంథపోషణ కర్త్తయగు సీతారామస్వామిచౌదరికి పినతండ్రియగు రామయ్యగారి వంశక్రమం బెట్టిదనిన:—

ఈయన భార్య మేదరమెట్ల గురవయ్యగారి ప్రథమ పుత్రిక మహాలక్ష్మి. ఈమె పతివ్రతయు, కాంతాది సద్గుణోపేతయు ఉభయవంశపవిత్రియునై, సుమంగళయుక్తముగ కీర్తిశేషురాలయ్యెను. ఈ మహాలక్ష్మి రామయ్యగార్లయందు ప్రథమ పుత్రిక సుందరమ్మ, సుపుత్రులు 1. కాశీవిశ్వేశ్వరరావు (యీతఁడు దేవరాపల్లి అగ్రహారం గ్రామోద్యోగి) 2. ప్రకాశరాయఁడు అను యిరువురు పుత్రులుదయించిరి. ఇందు పుత్రికను పెద్దనడిపల్లిగ్రామ వాస్తవ్యులు మన్నె ప్రకాశరాయుడుగారి కు॥ అప్పల కామన్నగారి కొసంగెను. వీరలకు 1. వెంకటరమణారావు, 2. రామచంద్ర రావు, 3. గోపాలకృష్ణరావు, 4. సత్యనారాయణరావు అను పుత్రులును, కన్నాంబ యను పుత్రికయు గలరు. మఱియు పై కాశీవిశ్వేశ్వరరాయునకు గురాల లక్ష్మీనారాయణగారి ప్రథమ పుత్రికయగు వెంకటరమణమ్మను యీ గ్రంథపోషణకర్త తండ్రి తన మనుమరాలి వివాహముగావించెను, వీరలకు అప్పలకొండ యను ఒకకుమారుఁడు గలఁడు. మఱియు వీరి సోదరుఁడు ప్రకాశరాయునకు తూ॥ గో॥ జిల్లా రంగమ్మ పేట వాస్తవ్యులు ఉండవిల్లి సత్తిరాజుగారి ప్రథమ పుత్రిక సుబ్బాంబను వివాహము చేసిరి. వీరలకు నలుగురు పుత్రికలు. 1. లక్ష్మి, 2. ముక్తాభాయి, 3. రత్నం, 4. శిరోమణి అనువారు, ఒక కుమారుడు వీరవెంకటనరసింహారావు.

గ్రంథ పోషణకర్త మాతృవంశము

గురాలవారు (పాఠాంతరము) గుట్టాలవారు)

వీరి మూలపురుషుఁడగు గురాల రామయ్యకు నాలుగవ పురుషుఁడు సూర్యనారాయణ. ఈయన భార్య సీతమ్మ. సీతమ్మ పై గ్రంథపోషణ కర్తకు మాతామహియై యుండెను. వీరలకు లక్ష్మీనారాయణ, భాస్కరరాయుఁడు, పాపయ్య లక్ష్మీనారాయణ అనువారు నలుగురుపుత్రులు, (1) లక్ష్మీనరసమ్మ (2) బంగారమ్మ (3) సీతమ్మ అను ముప్పురు పుత్రికలు. అందు పుత్రులందు భాస్కరరాయఁడు సంస్కృతాంధ్ర జ్యోతిషములందును, పురాణేతిహాసములందును బహుప్రవీణత వహించి సత్యవాక్యధురంధరుఁడై నిత్య ధన భాగ్యశాలియై స్వకుల గోత్ర గౌరవము లందు ఆ నాఁటి పిన్నపెద్దలలో కీర్తివహించెను. ఆయనకు గ్రంథపోషణకర్త మేనత్తయగు బంగారమ్మనిచ్చి వివాహము గావించిరి. వీరలకు గలిగిన ప్రకాశ రాయఁడు అను పుత్రునకు గ్రంథ పోషణకర్త తోబుట్టువు లక్ష్మీనరసమ్మ నిచ్చిరి, రెండవ కళత్రము పశ్చిమ గోదావరిజిల్లా ఆచంట వాస్తవ్యులు నెక్కంటి రామయ్య

గారి పుత్రిక మంగాంబను యిచ్చిరి. ఈమె సోదరీ భర్త నవుడూరు వాస్తవ్యులు బొల్లింపల్లి రామస్వామి ద్వితీయ భార్యా శీతమ్మ పుత్రుడు శ్రీరామమూర్తిని దత్త స్వీకారము చేసుకొని గ్రంథపోషణకర్త పెద్దకుమార్తె అలిమేలుమంగాంబ నిచ్చి వివాహము చేసెను, పాపయ్యకు వెలిచేటి నారాయణరాయడుగారి కొ॥ భోజన్నగారి పుత్రిక పాపాంబనిచ్చి వివాహము గావించెను. వీరలకు (1) భోజన్న (2) నారాయణమూర్తి కుమార్లు, కుమార్తె శాంతాంబ. ఈ శాంతాంబను వెలిచేటి కామన్నగారి వంశములోగల సుందరరాయుని కిచ్చి వివాహము చేసిరి, వీరలకు భాస్కరరాయడు కామయ్య అను పుత్రులుగలరు, ఇందు భోజన్నకు కమ్మవారి సింగడాం వాస్తవ్యులు మన్నె నరసింహులుగారి కొ॥ సుందరమ్మ నిచ్చిరి. వీరలకు 1. పాపమ్మ 2. ఈశ్వరమ్మయను పుత్రికలు గలరు. ప్రథమ పుత్రికను భాస్కరరాయున కిచ్చెను. ఇందు ద్వితీయుడు నారాయణమూర్తికి గచ్చలవలస అగ్రహారం కా॥ మన్నె అప్పల సత్యనారాయణగారి పుత్రిక వెంకటనరసమ్మ నిచ్చిరి. వీరలకు 1. కోటేశ్వరరావు 1. వెంకటరంగమ్మ 2. వీరలక్ష్మి 3. ముద్దుబాబు అను పిల్లలు గలరు.

మఱియు సూర్యనారాయణ ద్వితీయ పుత్రికయగు సీతమాంబ యీ గ్రంథ పోషణకర్త సీతారామస్వామికి మాతృవునై యుండెను. ఇందు బంగారమ్మ వెలిచేటి నారాయణరాయడు కొ॥ రామయ్యకు ప్రథమ ధర్మపత్ని యయ్యెను. గ్రంథపోషణ కర్త వెదతల్లి లక్ష్మీనరసమ్మ మేదరమెట్ల సీతారామయ్య కొ॥ ప్రకాశమునకు నిచ్చిరి. వీరి సోదరుడు కూర్మన్న గారికి బంటుపల్లి వాస్తవ్యులు మన్నె లక్ష్మీనారాయణ కు॥ సుందరమ్మనిచ్చి వివాహము చేసిరి.

మఱియు నీ గురాలవంశమునకు మూలపురుషునకు అయిదవ పురుషుడు రామయ్య. వీరి కు॥ గురవయ్య, భార్య కోనమ్మ. వీరలకు రామ్మయ్య, కూర్మన్న గారలు పుత్రులు. వీరిలో ప్రథమ పుత్రునకు వెలిచేటి తిరుపతిదొరకు ఏడవ పురుషుడగు సుందరరాయని కుమారిక లక్ష్మమ్మ నిచ్చెను. వీరలకు సుందరరాయడు, నారాయణమూర్తి, గోవిందరాజు అను పుత్రులు గలరు, రత్నమ్మ, పరహాలమ్మ, మోక్లమ్మ, సుందరమ్మ, చిట్టెమ్మ అను అయిదుగురు పుత్రికలు. అందు సుందరరాయునకు ప్రభాకరరాయని కొ॥ అన్నపూర్ణ ద్వితీయభార్యగా [ప్రథమ భార్య మేదరమెట్ల కూర్మన్నగారి కు॥ సుందరనారాయణమ్మ] నిచ్చిరి. వీరికి 1. నారాయణమూర్తి, 2. రామచంద్రరావు, 3. వసంతరావు అను పుత్రులును, 1 అమ్మాజి, 2 సావిత్రి, అను పుత్రికలు గలరు.

2 నారాయణమూర్తికి కమ్మవారి సిగడాం వాస్తవ్యులు మన్నె బుచ్చిరాజుగారి కు॥ అప్పలనరసమ్మ నిచ్చిరి. ఈ బుచ్చిరాజుగారి జ్యేష్ఠపుత్రికయగు సుందరనారాయణమ్మను భోజన్నగారికి కు॥ సత్యనారాయణకు నిచ్చెను. మూడవ కొమరిత భాగ్యలక్ష్మిని గురాల వెంకన్నగారి కు॥ అప్పన్నకు నిచ్చెను.

3 గోవిందరాజునకు యీ బుచ్చిరాజు తమ్ముఁడు నరసింహులుగారి కుమార్తె రత్నమ్మ నిచ్చిరి. వీరలకు ఒక పుత్రుఁడు జగన్నాధరావు గలఁడు,

పుత్రికలు: నల్గురు.—

1 రత్నమ్మను భోజన్నగారి కు॥ సూరిరాయునకు యిచ్చిరి. వరహాలమ్మను మేదరమెట్ల లక్ష్మీనరసయ్య కు॥ సూర్యనారాయణకు నిచ్చిరి. వీనికి ద్వితీయము అయిదవ సోదరి మాణిక్యాంబనుగూడ నిచ్చిరి.

మొహర్లమ్మను వెలిచేటి గురవయ్య కొ॥ కామయ్యకు నిచ్చిరి. వీరలకు బంగారురాయఁడు, గోపాలకృష్ణ అను పుత్రులు గల్గిరి. సుందరమ్మను గచ్చలవలస వాస్తవ్యులు మన్నె అప్పలసత్యనారాయణకు నిచ్చిరి.

వీరికి 1. కొండలరావు, 2. వెంకటనారాయణమూర్తి, 3. మోహనరావు అను పుత్రులు, పుత్రికలు 1 వెంకటనరసమ్మ, 2 జయప్రద, 3 అలివేలుమంగమ్మ, 4 సావిత్రి, 5 చిన్నమ్మ అనువారు.

చిట్టెమ్మను కృతిపతివంశములో వెలిచేటి కామన్నగారి కు॥ సూర్యనారాయణ కొసంగిరి. వీరికి 1 వెంకటరమణయ్య, 2 నారాయణమూర్తి, 3 కామేశ్వరరావు, 4 గోవిందరావు అను పుత్రులు జనించిరి. వీరికి 1, చిరంజీవి, 2. రాములు 3. చిన్నమ్మ అను పుత్రికలుగూడ గల్గిరి.

పైన వివరించిన గురాల రామయ్యగారి సోదరుఁడు కూర్మన్నగారికి వెలిచేటి ప్రకాశరాయఁడుగారి కు॥ రామలక్ష్మి నిచ్చిరి. వీరలకు ఏకైక పుత్రిక సూర్యబంగారమ్మ. గ్రంథపోషణకర్తకు ధర్మపత్నియయ్యెను. పై గురాలవంశములో లక్ష్మీపతికి ప్రథమభార్య ప్రకాశరాయని తోబుట్టువు మహాలక్ష్మి నిచ్చిరి. ఆమె కుమార్తె మహాలక్ష్మి. రెండవ భార్య మేదరమెట్ల సీతారామయ్యగారి ద్వితీయ పుత్రిక మహాలక్ష్మి నిచ్చిరి. వీరలకు లక్ష్మీనారాయణ, వెంకన్న, సీతారామయ్య అను పుత్రులు. అందు లక్ష్మీనారాయణకు వెలిచేటి రామయ్య (గ్రామమునసబు) కుమార్తె రాజ్యలక్ష్మి నిచ్చిరి వీరికి నారాయణమ్మ అను పుత్రిక కల్గెను, ఈమెను కృతిపతివంశస్థులలో వెలిచేటి కామయ్య కు॥ వెంకన్నకు నిచ్చిరి. వీరలకు పుత్రుఁడు లక్ష్మీనారాయణ. పుత్రికలు 1 ఈశ్వరమ్మ. 2 బంగారమ్మ, అనువారు కల్గిరి. ఇందు సీతారామయ్యకు మేదరమెట్ల లక్ష్మీనరసయ్యగారి కు॥ గురవయ్య కుమార్తె చిన్నమ్మాయి నొసంగిరి. వీరికి 1 వెంకటరమణ, 2 చిరంజీవి, 3 నారాయణమూర్తి, 4 భాస్కరరావు అను కొమారులు, 1 అన్నపూర్ణమ్మ. అను వుత్రికయు గలరు.

లక్ష్మీపతి సోదరుఁడు అయ్యప్పకు వెంకన్న అను పుత్రుఁడును, లచ్చమ్మ అను పుత్రికయు గలరు. ఈ లచ్చమ్మ కృతిపతివంశములోనివాఁడగు వెలిచేటి కామయ్యకు ధర్మపత్ని యయ్యెను. వీరలకు సప్తఋషులవలె సప్తసంఖ్య పుత్ర

రత్నములు గలరు. వరుసగ 1. కామేశ్వరరాయఁడు, 2 ప్రకాశరావు, 3 అప్పల స్వామి, 4 లక్ష్మీనారాయణ, 5 సూర్యనారాయణ, 6 వెంకన్న, 7 కామయ్య లేక తాతయ్య అనువారు.

ఇందులో మొదటి గురాల వెంకన్నకు భార్య సుందరమ్మ కృతిపతివంశస్థులు అవ్వయ్యగారి పుత్రికలలో జ్యేష్ఠురాలు. తక్కిన సోదరీలు అచ్చమ్మ మొదలగువారు, పుత్రులు: 1 సింహాచలరాయఁడు, ఈ మువ్వురు గురాల సూర్యనారాయణ తోబుట్టు మహాలక్ష్మీ సంతతియై యున్నారు.

మఱియు యీ వెంకన్నగారికి కు॥ 1 లక్ష్మీనారాయణ, 2 సత్యప్రకాశము 3 ఆప్పన్న అను పుత్రులు, 1 మహాలక్ష్మి, 2 బంగారమ్మ, 3 సుందరమ్మ, 4 ఆమ్మన్న 5 చిన్నమ్మాయి అను పుత్రికలు — అందు పుత్రులలో ప్రథమఁడు గురాల లక్ష్మీ నారాయణగారు సంగీతసాహిత్య విద్వాంసారదుఁడును, రాజకీయ విద్వాదురంధరుఁడును, సత్యదయాశౌచగరిష్టుడునై ప్రఖ్యాతిగల కీర్తి సంపాదించెను. ఆయన స్వశక్తి వల్ల అగ్రహారభూములును, ఆరామగృహనిర్మాణములు గావించెను. మఱియు శ్రీమంతులై స్వపరివారమును పోషింపుచు, మృదంగాదివాద్యనాటకాద్యలంకార భరత శాస్త్రములయందు ప్రాముఖ్యత వహించి శంఖుపాలెం అను గ్రామోద్యోగ పదవిని వహించెను, వీరు నిత్యము బంధుమిత్రపరివారములతో నిత్యానందదాయకులై 1937 సం॥ రం జూన్ నెలలో దివి నలంకరించెను.

ఈయనకు గ్రంథపోషణకర్త యగు వెలిచేటి సీతారామస్వామిచౌదరి సోదరీ మణులు మాణిక్యాంబ, సీతాలక్ష్మియు వరుసగ భార్యలు. మరియు పతివ్రతారత్నములు. సర్వధర్మముల నెఱింగి, భర్తకు సమస్త కార్యములందు తోడ్పడి సచ్ఛీలము గల్గి సర్వమంగళవతులుగా స్వర్గమలంకరించిరి. ఇందు సీతాలక్ష్మికి వెంకటబంగార్రాయుఁడను పుత్రుఁడు, వెంకటరమణ యను పుత్రికయుఁ గలదు.

ద్వితీయుఁడు సత్యప్రకాశము. ఈయన భార్యా కృతిపతివంశములో వెలిచేటి కామయ్యకుమార్తె సాయమ్మ నిచ్చిరి.

వీరికి, 1 వెంకట్రావు అను కుమారుఁడు, 2 కుమార్తె పునర్వసు గలదు.

మూఁడవవాఁడు అప్పన్నకు కమ్మవారి శిగడాం కా॥ మన్నె బుచ్చిరాజులుగారి కనిష్టపుత్రిక భాగ్యలక్ష్మి నిచ్చిరి. వీరికి పుత్రిక అలిమేలు. ఈమెను గోదావరి జిల్లా రామచంద్రపురం తా॥ రామచంద్రపుర వా॥ కరుటూరి గోపాలకృష్ణకు యిచ్చి వివాహము చేసిరి.

ఈగురాల వెంకన్నగారి పుత్రికలలో మహాలక్ష్మమ్మను వెలిచేటి ప్రకాశరాయుడు గారికు। సీతారామస్వామి కొసంగిరి. 2 బంగారమ్మ వెలిచేటి నారాయణరాయుడు కుమారుడు చిననడిపల్లి, పెదనడిపల్లిగ్రూపు గ్రామోద్యోగియైన వెలిచేటి రామయ్యకు

యిచ్చిరి. సుందరమ్మను వెలిచేటి ప్రభాకరరాయునకు యిచ్చిరి. అమ్మన్నను కృతి పతి వంశస్థులలో వెలిచేటి కామన్నగారి కు॥ ప్రకాశరావు నకు యిచ్చెను. వీరికి 1 సుందరకామన్న, 2 రామ అను పుత్రులు, 1 పార్వతి, 2 చిన్నమ్మ అను పుత్రికలు గలరు. చిన్నమ్మాయిని బంటుపల్లిలో వెలిచేటి సారప్పదొర సంతతిలోని వారగు గ్రామోద్యోగి సింహాచలరాయునకు యిచ్చిరి. వీరలకు 1 రామం, 2 ఈశ్వరావు అను పుత్రులు. 1 అన్నపూర్ణమ్మ అను పుత్రిక గలదు.

— గురాల అప్పారావుబావాజీగారు —

పై కృతిపోషక మాతృవంశీయులకు సంబంధించినవాడగు శ్రీ గురాల ఆదెప్పగారి కుమారుడు అప్పారావుబావాజి బాల్యమున తూర్పునాటి కమ్మవారి సిగడాం గ్రామములో గాపురముండి, అతికోగపీడితుడై, బహువ్యాకులముగచరించి పశ్చిమగోదావరి, కృష్ణ జిల్లాలలోగల కమ్మవారి గ్రామములలో సంచరించి, అచ్చట నొక మహాపురుషుని యాశయించి ప్రాణాయామాది హటయోగాభ్యాసము వలన దివ్యశరీరమును దాల్చి, దృఢకాయుడై బహుతపస్సిద్ధి గాంచెను. మఱియు నీ పుణ్యపురుషుడు తేజోమయశరీరముతో నొక గొప్ప గోస్వామియై అనేక శిష్య బృందమును సంపాదించిరి వీరికి తూ॥ గోదావరి మండలస్థ కోరుకొండ వా॥ గడె క్రిష్టమ్మగారు కన్నాపురం గ్రామం కమ్మవంశీయులు గోదావరి స్టేషన్‌కు పోయే మార్గమధ్యమున, మఠము కట్టించిరి, అందు శ్రీస్వామి తపోసిద్ధులతో తన నాశ్రయించిన శిష్యులను తరింపజేయుచు, తపముసేయుచున్నారు. ఇట్టి మహాపురుషుల వల్ల మన భారతమాత పుణ్యభూమి యను పేరువహించి చెన్నలారు చున్నది.

— గురాల వెంకన్నగారు, ముస్తాదారు —

ఈ గురాలవారు పూర్వమునుండి చాల ప్రసిద్ధి వహించిరి. వీరిలో వెంకన్నగారను నాయన పూర్వ గజపతిరాజుల కాలములో వేమకోటి పరగణాలోని కొన్ని వందలగ్రామములకు ముస్తాదారను పదవిలోనుండి పేరుగాంచిరి. ఈయన బంటుపల్లిలో ఆ కాలమందు 4 యిండ్ల లోగిలి కట్టించిరి, ఆరామములను నిర్మించినారు. వీరు చాలా సత్యవంతులు, త్యాగులు, ధర్మస్వరూపులునైయుండి అశ్వారోహాదికాది వాహనారూఢులునై గొప్ప కీర్తిప్రతిష్టలు గలవారై వర్థిల్లిరి.

— గోపిన నారాయణగారు —

మరియు గ్రంథపోషణకర్త పితృవంశమునకుఁ జెందిన వెలిచేటి బోజన్న భార్య రాజ్యలక్ష్మి మన్నె లక్ష్మీనారాయణ మేనత్త ఆయి యుండెను. ఈ లక్ష్మీనారాయణ బంటుపల్లి వాస్తవ్యులు. ఈయన కుమారుడు అప్పలస్వామికి శ్రీకాకుళం దరి కొంగరాం వాస్తవ్యులు గోపిన నారాయణ తృతీయపుత్రిక లక్ష్మీకాంతమ్మ నిచ్చిరి.

ఈ గోపిన నారాయణకు సీతారామస్వామి యను పుత్రుఁడును. సీతారత్నము, రామారత్నము, లక్ష్మీకాంతము అను పుత్రికలు. వీరి ధర్మపత్ని మహాలక్ష్మి, వెలిచేటివారి పుత్రికయై యుండెను.

ఇఁక నీ నారాయణ పరమభక్తాగ్రగణ్యుఁడు. నిత్య శ్రీరామనామపరాయణుఁడునునై రామకోవిల ప్రతిష్ఠించి, సత్యధర్మపరాయణుఁడై జనకునివలె నిత్య జీవన యాత్ర జరుపుచు, ప్రపంచమును తృణీకరించి, అ పరవయస్సున తురీయాశ్రమము స్వీకరించి, తన యన్యోన్యసంసారమును తన కొమరునిపై నిడి, నిశ్చలముగ తపస్సు గావించు చున్నారు. మఱియు ప్రతి చైత్రశుద్ధములో శ్రీరామ నవమి పూజలు లోకోత్తరముగ జరిపించు పుణ్యరాశి ఈయన ఆశ్రమము నాగావళి (లేక) లాంగుణ్యానదికి పశ్చిమముగ నున్నది. వీరికి సుమారు 80 సం॥ రములు వయస్సు గలదు.

ఇట్టి వంశములవారు నానాటికి వంశాభివృద్ధి గాంచుచున్నారు. కాకతీయక్షత్రియ వంశస్థులు యీ కమ్మవారు. పశ్చిమదేశమునుండి తూర్పు కళింగరాజ్యమునకు శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి తా॥ లో బంటుపలి, సంచాము, తిరుమతిపాలెము, కమ్మవారి సిగడాం, వేల్పురాయి, దేవరపల్లి, చిన్ననడిపల్లి, పర్చి, పెద్దనడిపల్లి, గచ్చలవల్స, వాండ్రంగి, తండ్యాం, కొంగరాం మొదలుగాగల గ్రామములలో స్థిరనివాసము లేర్పరచి యున్నారు. వీరు ఆయా గ్రామములలో నధికారులై గ్రామ గౌరవ మర్యాదతో పూజనీయులై యున్నారు. ఇఁకఁడ నివసించువారల గృహనామములు 1 వెలిచేటివారు [కందాళగోత్రము], గురాలవారు [విరట్లగోత్రము], మన్నెవారు [వేల్పులగోత్రము] మేదరమెట్లవారు [తంగుళీయ * గోత్రము] బొట్లవారు, యిమ్మనేడివారు. మేకవారు, వుప్పలపాటివారు, ఇసుకుపల్లివారు, గోపినవారు, సంక్రాంతివారు, నడకుదిటివారు. వీరు తమలో తాము సంబంధబాంధవ్యముల జరుపుకొనుచు, కొంతకాలమునుండి పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలలోగల వారితో సంబంధములు కల్గి యున్నారు.

కులదేవతా ప్రశంస

(మహాలక్ష్మీదేవి)

ఇందు శ్రీ శ్రీ శ్రీ విజయనగరసంస్థానాధీశులు శ్రీ విజయరామగజపతిమహారాజా మన్నెసుల్తాన్ బహద్దర్ కె. సి. ఐ యి వారు వారికాలమున యాస్థానకవి అడిదము సూరకవిగారి సన్మానములో (కాలము క్రీ. శ. 1750 ప్రాంతం) శ్రీకాకుళం బాదుర్లకాను అను మహమ్మదీయరాజుతో యుద్ధముచేసి పలాయనమై, తిరిగి విజయరామగజపతిగారు తన ఆస్థానము చేరగ, కవియగు సూరన్న రాజుతో చలోక్తిగ నిట్లనెనట.—

---

* ఇది తమ్మలూరను దాని యపభ్రంశ వాడుకపదము — సం॥

" పలుచనై యున్న యరిటాకు-పైని గాని
మంటపై జూపనేర్చునె-ముంటివాడి
బీదపడియున్న సరదార్ల-మీదగాని
కలదె ! మగటిమి బాదుర్ల-ఖానుపైని "

అని పలుకునంతనె పశ్చాత్తాప పడి మఱికొంత యధికసైన్యమును గూర్చు కొని దండయాత్రవెడలి మహమ్మదీయ చక్రవర్తిని జయించెను. గాని సేనానాయకులలో నొకడగు బొట్ల గుర్వప్పదొరను పై నుదహరించిన మహమ్మదీయ సైనికులు జంపగ నా శూరశిఖామణి వీరస్వర్గమలంకరించిన వార్త సంచాముగ్రామములో తన అత్తవారింటనున్న మహలక్ష్మి యను వీరపత్ని (గుర్వప్పదొర ద్వితీయభార్య) విని తిరుగ మహారాజావారు బాదుర్లఖానును జయించి రణస్థలమార్గమున రామతీర్థముల దండు బాటగావచ్చుతరి కమ్మవారిగడాం గ్రామందరిని శ్రీరాజావారిని దర్శించి, తాను సాష్టాంగ దండప్రమాణయగుచు, సహగమనమును కోరెను అంత వీరపత్ని స్వధర్మమునకు యనుజ్ఞనిచ్చి చందనాదిసుగంధద్రవ్యయుక్తమగు కుండమునగావించి తాను సైన్యముతో నుండగనె, శ్రీమహలక్ష్మి పవిత్రయై భర్తను భగవంతునిధ్యానించి ప్రత్యక్ష సీతాదేవివలె యగ్నిప్రవేశ యయ్యెను. తన దైవత్వముజూప నామె ధరించియున్న చీరె చెరుంగు కొంతభాగమును పసుపు కుంకుమాదులును యగ్ని దగ్ధములు కానుండుటజూచి అప్పటి పెద్దలు యీమె కేవలము దైవస్వరూపముగ వారి కులదేవత యనుటకు సందేహము లేదని చెప్పగ, నామెయు కొంతమంది తగువారి స్వప్నమున సాక్షాత్కరించి, తనకు దేవతాగారమును నిర్మింపవలసినట్లు శాసించెను, ఆమె సహగమన దినము ఆనగ మాఘ శు ౧౦ మీ లకు కోహణీ నక్షత్రికాలమున కల్యాణమహోత్సవము బంటుపల్లివారిని చేయుమనియు, వాద్య విశేషములు మేళములు తన అత్తవారగు బొట్లవారు జరుపవలసినట్లు కమ్మవారి సిగడాం వారిని నిత్యపూజలు సేయుమనియును, వేల్చురాయి కాపులకు కోవెలలో పందిళ్ళు వేయమనియు సంపూర్ణశాసనం చేసెను. నాటినుండి నేటివరకు ఆ ప్రాంతవాసులుగాక అంతమందియు నామెను ప్రత్యక్షదేవతగ భావించి, రోగవిముక్తులయందును, కార్యజయములయందును మ్రొక్కుబడులుచేసి జయములను బడసియు, ప్రతి సంవత్సరము మాఘ శు ౧౦ లు లగాయితు వరుసగ మూడు దినములు భాగవత, హరికథ, నృత్యగీతవాద్యములతో పెద్ద మహోత్సవము జరుపుచున్నారు.

దీనిని పుణ్యస్థలమని పలువురు చరిత్రికారులు వ్రాసియున్నారు. యీ పుణ్యక్షేత్రమునకు మార్గము :—

ఆంధ్రదేశములో విశాఖమండలములో విజయనగరంనుండి శ్రీరామతీర్థమున మార్గముగా శ్రీకూర్మక్షేత్రమునకు పొయ్యేరోడ్డు పదునాలుగవ మైలురాయికి ఉత్తరముగ నాలుగు పర్లాంగుల దూరాన సీ పుణ్యక్షేత్రమును దేవతాగృహమును కలవు.

పాఠకమహాశయులారా !

ఈ ధర్మనందనవిలాస గ్రంథమునకు చారిత్రికపీఠికయు, గ్రంథవివరణయు, శ్రీ కొత్త భావయ్యచౌదరిగారు వ్రాసియే యున్నారు. అయినను నా నేర్పుకొలఁది కృతిపతివంశీయుల వివరములు వ్రాయుటకు గారణమేమన, నా బాల్యమునుండియు తూర్పునాటి కమ్మవారల నందఱిని నేను తెలిసియుండుటయును గాక, నలుబది సం॥ రముల కాలము వారి గ్రామములలో వారి పిల్లలకు సంగీతసాహిత్యాది విద్యల నభ్యసింపఁజేయుటచే, వారి పోషణముననే గాపురముండుటచే స్నేహవాత్సల్యాభిమానములచే నున్నవాఁడను. మఱియు నీ గ్రంథము మాకు మాతృవంశీయుఁడగు కాళ్లకూరి గౌరీకాంతకవిచే వ్రాయఁబడి తాళపత్రములలోనుండునప్పుడు కృతిపతివంశీయు లప్పుడప్పుడు వాని వివరములు నావల్లవినుచు, యానందము చెందుచుండిరి. దీనిని ముద్రగావించుట కెన్నియో ప్రయత్నములు జరిగెను. కారణాంతరమున నవి నిష్ఫలములయ్యెను. ప్రస్తుతకాలమునకు శ్రీ వెలిచేటి సీతారామస్వామి చౌదరి ఈ మహాకార్యమునకు బూనుకొని తాను స్వయముగ మా గృహమున కరుదెంచి తమ వంశీయుల సంబంధవివరములును, ఇతర విషయములను నాకు కొంత శ్రుతపరచినందునను, నాకు గల చిరపరిచయముచేతను పై వంశవివరములు వ్రాసినాఁడను. ఇందు ప్రమాదస్ఖాలిత్యములను సవరించుకొని అర్థగ్రహణము గావించుదురని విరమించు చుంటిని.

ఇట్లు,

పండిత భారతీతీర్థ.

రాచిరాజు కృష్ణమూర్తి, గీతనపల్లి.

పాలకొండ తా॥ శ్రీకాకుళం జిల్లా 20-1-51

విక్రృతినామ సం॥ర పుష్య శు ౧౩ శీ స్థిరవారం లాంగుల్యవేగావతి, సువర్ణముఖినదీసంగమము దక్షిణదిశకుగల శ్రీమల్లికార్జునస్వామి తీర్థస్థలమునగల గీతనపల్లి, ఆనంద ఆశ్రమము.

శ్రీరస్తు — శుభమస్తు

ధర్మనందన విలాసము

ప్రథమాశ్వాసము

ఇష్టదేవతాస్తుతి

శా. శ్రీవెల్లోంద శివావనీజ లొగి దన్ ♦ సేవింప వేడ్కం జగం
బేవేళం దయతోడఁ బ్రోచు శివరా♦మేశాహ్వాయ బ్రహ్మా మి
ష్టావాప్తిన్ వెలిచేటివంశ్య గురురా♦యాభిఖ్యునిన్ భూరి తే
జో విద్యాభినవైక భోజుఁ గృపఁ♦బ్రోచున్ బాపరాయానుజుఁ. 1

శా. శ్రీకో రంజలు వేట్కతో నడుగులన్ ♦ జీరాడు సొన్నంపు జు
న్నాతాబూ జిగిమీరు దువ్వలువతో ♦ నవ్వారు నెమ్మోమునో
భాతారుణ్య మొయారమూరఁదగు నై♦ఢ్వాకు ప్రభుండైన వ
సీతారాముఁడు పావయానుజుని సు♦శ్రీయుక్తగాఁ జేయుతన్, 2

శా. శ్రేయస్సవ్య మొసంగునంచు జగముల్ ♦ సేవించు నెవ్వాని భ
పాయోపాప్రియుఁ డవ్విభుండు కరుణా ♦ సంపత్కటాక్షంబునఁ
దాయాద్యాభ్యుదయం బనంత ధనధా♦న్యశ్రీఁ బ్రసాదించి దీ
ర్ఘాయుష్మంతునిఁజేయు శ్రీగురువరా♦యాఖ్యేయశోమాన్యునిఁ.

సీ. తన కటాక్షంబు సం♦తత మాత్మదాస సం
తతికి నభ్యుదయ సం♦ధాయి గాఁగ
తన పాదయుగము బృం♦దారక మకుట ర
త్నములకు శోభాప్ర♦దాయి గాఁగ
తన కాంతి మాని యూ♦ధమున కాత్మార్థ వి
జ్ఞానైక లోచనాం♦జనము గాఁగ
తన నాథు భజనచే ♦ తన కోటికాంతి కో
ద్యానస్థ సంతాన ♦ తరువు గాఁగ

గీ. తనదు లావణ్య మా పురా♦తన జటిలు న
కంబుజేషు సమోహనా♦స్త్రంబు గాఁగ
బరఁగు శ్రీ యన్నపూర్ణాంబ ♦ బోపరాయ
సహాజ గురురాయు రక్షించు ♦ నహారహంబు. 4

సీ. ఏదేవి పాదాభి ♦ వాదనం బనిల నం
దన వాలవహ్నికి ♦ ఘనరసంబు
ఏదేవి కరుణార ♦ సేక్షణం బోపన్ని
వారకం బఖిల ల ♦ క్ష్మీకరంబు
ఏదేవి సుగుణ స ♦ మృద్ధి సతీజనో
ద్యానంబునకు వసం ♦ తాగమంబు
ఏదేవి మృదువాణి ♦ వేదాది కళలకు
జీవనం బాత్మార్థ ♦ భావనంబు

గీ. నట్టి సీతామహాదేవి ♦ యధినసించు
చత్ర చామ రాందోళికా ♦ సామజాశ్వ
భర్మ్య హర్మ్యాదు లొసఁగుచుఁ ♦ బోపరాయ
గురువురాయుల భవ్య ♦ మందిరము లందు. 5

శారదాస్తుతి

కం. శారద నిల్చు సమస్త వి
శారద కబరీ భరాభ ♦ శర్మితవర్షా
శారద గమన విధూతస
శారద నయమార మద్ర ♦ సంజ్ఞా స్థానిక. 6

గీ. సర్వ కార్యంబు లొనరించు ♦ సమయమునను
కమలభవ ముఖ్య దివిజ నికాయమే గ
జాననుని సేవ గావింతు ♦ రతఁడు నాదు
కావ్యమునకు సాకల్య మాం ♦ గళ్యమొసఁగు. 7

సుకవి స్తుతి

చం. తవిలి భజింతు నెప్పుడు వి ♦ ధాతృ సదృక్కులఁ బ్రాజ్ఞవీన స
త్కవులను నవ్యకావ్య కవి ♦ తారస సిద్ధికి వామలూరు సం
భవుని పరాశరాత్మజుని ♦ బాణుమయూరుని గాళిదాసుఁ భా
రవి భవభూతి నన్న కవి ♦ రాయునిఁ దిక్కన భాస్కరాదులన్. 8

కుకవి నింద

గీ. నిరతము సువర్ణ నియమగుణ ♦ నియతివీడి
విమల శయ్యా చమత్కార ♦ వృత్త భంగ
మునకు నోర్చి కుకవి కృతి ♦ యనుదినంబు
జారగతి నుండగనరు స ♦ జ్జనులు దాని. 9

వ. అని యివ్విధంబున నిష్ట దేవతావందనంబును, సత్కవితాభినందనం
బును, గుకవినింద యుఁ గావించి, యేనొక్క ప్రబంధం బగణ్యపుణ్య
లావణ్య రాజన్య చరిత్రానుబంధంబుగా రచియింప నూహించు
సమయంబున— 10

కృతిపతి ప్రశంస

సీ. నిత్య గంగాస్నాన ♦ నిఖిల దేశాస్థాన
పూజితకీర్తియే ♦ పుణ్యమూర్తి
శ్రీరంగనాథ ప ♦ దారాధనోన్మేద
పరమపవిత్రమే ♦ ప్రభుచరిత్ర
మురు సువర్ణాంబు వ ♦ ర్షోదయకారి మా
ధవ వర్మయే కులో ♦ త్తముని పూర్వ్య
డశనిఖండన పటి ♦ ష్ఠాఖండ దోర్దండ
పాండిత్యుఁ డేగోత్ర ♦ పతికు లేశుఁ
గీ. డట్టి శ్రీ పూషపాటి వం ♦ శాబ్ధిచంద్ర
విజయరామ సర్వ్యంసహా ♦ విభుతనూజుఁ
డరుణ నిభతేజుఁ డలరు నా ♦ రాయణ గజ
పతి మహారాజు భోగ సు ♦ పర్వరాజు. 11

వ. మఱియు శ్రీ మన్మహా కనకదుర్గాంబికా వరప్రసాదలబ్ధ సామ్రాజ్య ధౌరేయ దోర్దండాఖండాఖండల నైభవశ్రీ శ్రీ మన్మహా మండలే శ్వర మన్నె సుల్తానాది దివ్యాంక సంకలిత శ్రీ విజయరామరాజ తనూజానుగ్రహ ప్రవర్ధమాన సంపన్నిధానుండును, తదీయ దేశ జనలోక సుధాభానుండును, నిఖిల వరిపంథి వీరపరికర ప్రబలాంధ కార ఘోరాక్కుండును, వీరాధివీర విక్రమార్కుండును, సమస్త పురాణాగమపద పదార్థ భావసంపర్క విదక్కుండును, ద్వాత్రింశ దాయుధ విద్యాపారీణుండును, సామ దాన భేద దండాది చతురో పాయ ప్రవీణుండును, సకల విద్వజ్జనగేయుండును, పుణ్యకాయుం డును, శ్రీరామచంద్ర చరణారవింద భజనానంద మకరంద బిందు సందోహతుం దిశేందిందిరాయమాణ మానసుండును, నానా బంధు మిత్రామోద ప్రధానాన్నపానీయాది ప్రదాన సంస్తూయమాన మహోమానసుండును, శ్రీకందాళగోత్ర పవిత్రుండును, సాధుసన్నుత చారిత్రుండును, అగణ్యపుణ్య గుణాధార వంశవిస్తార కామయ నామధేయ కుమారుండును, సదామోదిత సద్గుణ సద్గుణాలంకా రుండును, శ్రీ వేంకమాంబికా గర్భశుక్తి ముక్తాఫలుండును, యాచకాశ్రితాది సంరక్షణ దీక్షాఫలుండును, ననుపమిత సహధర్మ చారిణ్య భయకులాలంకారిణ్యనంత నామధేయ కాంతామణీ సహాయ సంపత్సంతతాచరిత తరుతటాక ప్రముఖ నిఖిల సంతా నుండును నైన శ్రీ గురురాయాభిధానుండు ప్రధానాస్థానంబున బుధబాంధవ వితానంబుతో సుఖాసీనుండై యొక్కనాఁడు— 12

సీ. తప్పొప్పుగాఁజూచి ♦ దాదుదాదని వచ్చి
శరణన్న రక్షించు ♦ బిరుదమొకటి
చనవర్ల గెల్చి దే ♦ శస్తుల మునుపటి
కన్న నగ్గించిన ♦ ఘనతయొకటి
దుర్భిక్షమందు బం ♦ ధులరీతి నన్యులా
శ్రితుల రక్షించిన ♦ చిహ్నమొకటి

ఆడితప్పకను బ్ర ♦ హ్మా ప్రతిష్ఠాముఖ
సత్కృతుల్ గూర్చు లాం ♦ ఛనము నెకటి
గీ. గలుగు మీహాద్ధ పద్ధావ ♦ తులను బాహు
బలము కలిమి కులస్థాన ♦ పౌరుషములు
వర్ణనము సేయఁ దరమె ♦ యెవ్వారికైన
పురుషగాంగేయ వెలిచేటి ♦ గురువరాయ. 13

వ అని యివ్విధంబున బుధ బాంధవ కవి గాయక వందిమాగధులు బొగడుపొగడి కలు వేడుకల గడలుకొనం దగువారి నాలోచనంబు గావించి, నన్ను రావించి, సరస చతురతర సుధామాధుర్య గాంభీర్య ఘోషణ భాషణంబుల పంతోషంబుతో నిట్లనియె. 14

సీ. శ్రీగోత్ర పతిభక్తి ♦ మీ గోత్ర పతులెల్ల
కీర్తులయి రమర భా ♦ ర్గవులరీతి
మీ వంశకర్త ల ♦ ఙ్మీపతి భద్రా ప
రిణయ ప్రముఖల స ♦ త్కృతులఁ జెప్పె
మీ పెదతండ్రి ని ♦ ర్మించెను రసవిన్నో
దాది కావ్యములపే ♦ రయమనీషి
మీ తండ్రి రచియించె ♦ బ్రీతి సీతారామ
చారిత్రముఖకృతుల్ ♦ సూరసుకవి
గీ. గాన వాణీకటాక్షు వీ ♦ క్షణముచేత
కవనమెప్పుడు మీ యింటఁ ♦ గలిగియుంట
జేసి తత్ప్రసాద సం ♦ సిద్ధివలన
పొందియున్నది రచనా వి ♦ భూతి నీకు. 15

మ. కృతులై నట్టి పురాణపూరుషుల చా ♦ రిత్ర ప్రపంచోదయ
స్థితు లాచారవిధానముల్ మొదలుగా ♦ తెల్లంబు గావించు స
త్కృతి సంతానవరేణ్య మీసకల ది ♦ గ్దేశంబులం ద్రిమ్మరుఁ
చ్యుతి యొక్కింతయు లేక నాయకునకి ♦ చ్చు న్నిత్యకళ్యాణముల్.

కం. తక్కిన సంతతు లెక్కడ
నక్కడనే యుండుగాని ♦ యఖిలావనిఁ బే
రెక్కించలేవు, కృతి నల్
దిక్కుల విహరించు కీర్తి ♦ తేజము నించుక. 17

వ. అదియుం గావున. 18

శా. శ్రీకాశీశ కృపాకటాక్షమున నీ ♦ చేదోడు వాదోడు వి
ద్యాకాంతామణి! కాళ్లకూరి కులజ ♦ న్మా! సూరయామాత్య గౌ
రీకాంతాహ్వయ! పూర్వపుణ్య నృపచా ♦ రిత్రానుబంధంబుగా
మాకిమ్మొక్క ప్రబంధమాంధ్ర కవితా ♦ మాధుర్యధుర్యంబుగ.

వ, అని దక్షిణతాంబూలాదులు బహూకరించిన నేనును సంతుష్టాంత
రంగుండనై, కావ్యకన్యకాలంకారంబైన కృతినాయక వంశావ
తారం బభివర్ణించెద. 20

కృతిపతి వంశ చరిత్ర

ఉ. కమ్మనివిల్తు నయ్యకు ము ♦ ఖమ్మున బాహులనూరు పాదప
ద్మమ్ములఁ బ్రాహ్మణాదులు ప్ర ♦ మమ్మునఁ బుట్టిరి భేదధర్మ్మలై
కమ్మలనంగ బ్రాహ్మణులు ♦ క్షత్రియు లార్యులు శూద్రులాంధ్రదే
శమ్మున నుంట *శూరులు ప్ర ♦ శస్తికి నెక్కిరి యందు కమ్మలై.

ఉ. క్రమ్మి వికోధిగర్వ మధి ♦ కమ్మగ జిమ్మెడివారు కమ్మవా
రుమ్మలి కొందనీయక మ ♦ హోన్నతితో శరణంబటన్న క్రో
ధమ్మెదమాని వైరుల ము ♦ దమ్మున గాచెడివారు కమ్మవా
రిమ్మగ దానసంపద వ ♦ హించిన వారలు కమ్మవా రిలన్. 22

గీ. అందు కందాళగోత్ర ప ♦ యఃపయోధి
యందు పూర్వాంబునం దుద ♦ యంబు నొంది
చందురుని చందమున నుల్ల ♦ సత్ప్రభావ
గరిమ మిన్నంది తిరపతి ♦ దొర వెలింగె. 23

పాఠాంతరము — *శూద్రులు.

కం. తీరపతిదొర తిరపతిదొర
కరుణను సిరినొంది భూజ ♦ గము నిండఁగ వి
స్తరకీర్తి పౌరుషంబుల
సరసుండై గాంచె సప్త ♦ సంతానంబుల్.

ఉ. ఆతతకీర్తి పౌరుషము ♦ లారసి యా రసికాగ్రణిక బుధ
వ్రాతము లీతనింట గుణ ♦ వంతు లనంతశయానభక్తిమ
చ్ఛేతను లైనవారు వెలి ♦ సేరని దీవన లియ్యనట్లు వి
ఖ్యాతులు బుట్టిఁ గాంచిరి గృ ♦ హాహ్వాయముక వెలిచేటివారనక

గీ. ధరణి నతఁడు వశిష్ఠ గో ♦ దావరీ ని
కటమున స్వేలిచేరను ♦ గ్రామ మొకటి
గట్టి మంగాంబికను జెట్టఁ ♦ బట్టి మల్లి
కార్జునుని గాంచె వజ్రిజ ♦ యంతుఁ బోలి. 26

చ. అతఁడు కళింగరాజ్యమున ♦ కర్థిగ మించి తదీయ మేదినీ
పతి బహుమాన మందుకొని ♦ పౌరుషమారఁగ బంటుపల్లి సు
స్థితి రచియించి భోగపురి ♦ సీమ రణస్థలి చెంత నందు సు
స్థితముగ నిల్చి యచ్చటఁ బ్రతిష్ఠ యొనర్చెను మల్లికార్జునక.

గీ. మేలునకుఁ దల్లి కీర్తికి ♦ పాలవెల్లి
తల్లి తల్లికి క్రొత్త ము ♦ త్యాలఝుల్లి
వెండి బంగారముల కెల్ల ♦ నిండు ఘుల్లి
ప్రాభవఁపు ఢిల్లి యతఁ డేలు ♦ బంటుపల్లి. 28

కం. ఆ మల్లేశుఁడుఁ దనతో
నే మల్లేశుఁడును ననికి ♦ నెదురొగవమి ది
గ్భూమీశ సభల నెగడెను
భూమీశ పదాంబుజాత ♦ పూజారతుఁడై. 29

ఉ. అచ్చమదేవి నాతఁడు ప ♦ దంపడి బెండిలియాడె పద్మినిక
బచ్చగురాలకేడు రతి ♦ భద్ర మదేభగతిక సమున్నతిక

బచ్చని వింటివాడుఁ దన ♦ పై నతిమోహినిపైన రోహిణిఁ
లచ్చి యనుంగుఁదోడుశుభ ♦ లక్షణయుక్తి వరించుకైనడిఁ. 30

కం. జాయాపతు లయ్యిరువురు
దాయాదాభ్యుదయమంది ♦ దగిరి సమిత్ గాం
గేయుల వితరణగుణ రా
ధేయుల సత్కవిసుతాభి ♦ ధేయుల ముగురఁ. 31

కం. వారెవ్వారన్న కూర్మ్మయ
నారప్ప తిరపతిధీర ల ♦ నం గీర్తులఁ బెం
పారిన వార్వ్వారల వే
ర్వేరను వర్ణింతు సత్క ♦ వి త్వ ప్రౌఢిఁ.

సీ. కాదంబ కాదంబ ♦ కాక్రాంతమగు వియ
ద్గాపగా జల మదు ♦ గంటఁ1 జేసి
శారీశుకీపికీ ♦ చంచరీకావృతా
మర భూరుహంబుల ♦ ప్రమానుపరచి
మందరమథన జా ♦ భాల దూషితదుగ్ధ
పాథోనిధానంబు ♦ భంగపరచి
దివిజేంద్ర నీలదే ♦ హ విభాపరీతాభ్ర
కరిచెక్కులఁ జెమర్వఁ ♦ గా నెనర్చి

గీ. స్వర్గల రసాతల రసాత ♦ ల స్థలముల
నిండె నెవ్వానికీర్తియ ♦ తండు మల్ల
పధీర కగ్రసుతుండు శ్రీ ♦ బంటుపల్లె
నుండు వెలిచేటి కూర్మ్మరా ♦ యుండు వెలసి. 32

చం. వెలిచెటి పెద్దకూర్మ్మవిభు ♦ విశ్రుతకీర్తి పరంపరాభి వృ
ద్ధులు కమలాసమృద్ధులు వి ♦ ధుప్రతిమాన యశోనిబద్ధు లు
జ్వల సుగుణప్రసిద్ధులు ని ♦ జ ప్రభుకార్య ధురీణతా ప్రబు
ద్ధులు పరిపంథి నిర్మ్మథన ♦ దోఃకరవాలపటిష్ఠయుక్తులై. 3

(1) గలిపి పాఠాంతము.

క. ఆకూర్మ విభు సహోదరుఁ
డాకూర్మప్రభు పదాంబు ♦ జాగ్రాంత ధ్యా
నైక వినయానఘాత్ముఁడు
నైకవినుతులొందినార ♦ పాఖ్యుఁడు వెలసెన్. 34

చ. పలుకఁడసత్యవాక్యములు ♦ పాటి యొకప్పుడుదప్పఁ డాశ్రిత
వళిఁ గలలోన నేమరఁడు ♦ వారి జనాభ కథాతిరిక్తముల్
దలఁపడు విప్రభక్తి మది ♦ దప్పడు నారపరాయఁ డుర్వరా
స్థలమున గల్గు దాత్మ పరిషన్మణిగాఁడె ♦ తలంచిచూడఁగన్. 35

క. నారప్ప సుగుణతా నం
భారుండై నిలిచి బంటు ♦ పలి లోపల బెం
పార1దోర్బలమునను న
వారణుఁడై పుత్రపౌత్ర ♦ వర్ధిష్ణుండై. 36

వ. అంచు కనిష్ఠుండైన తిరపతిరాయుండు, 37

చ. సకల శుభావహంబు వన ♦ జాల సమగ్రము సర్వదేశ నా
యకము నభీష్టదాయకము నర్థవిదూర రమాప్త బంధుపో
షక గృహమేధి సమ్మితము ♦ చారుసరోవర శోభితంబు వి
ప్రకుల సుఖాస్పదంబు నడి ♦ పల్లి ప్రధానపురంబు గాఁదగెన్. 38

వ. మఱియు నతని గుణంబు లభివర్ణించెద. 39

క. కరములు శ్రీహరి పూజా
కరములు వాక్యములు విష్ణు ♦ కళ్యాణగుణ
స్మరణోత్సుక్యము లహహా
తిరుపతిదొరకు దయపూర్తి ♦ తిరుపతిదొరకున్. 40

సీ. చక్రావనేభ త్రి ♦ విక్రమ పదలబ్ధి
నందనినాఁటి బ ♦ ల్యాహ్వాయుండు

---

1. దోర్గర్వమునను అని పాఠాంతము.

బుధసత్ర భుగ్విసా ♦ ద్భుతకరోధృతమైన్య
మూాననినాఁటి మం ♦ ధాననగము
త్వష్టృకృచ్చిల్పి యం ♦ త్రివ్యధాహృతదీ ప్తి
నెందని నాఁటి ఖ ♦ ద్యోతనుండు
కలిదోష దూషితా ♦ కార వికాంబు
నెరయఁజేయని నాటి ♦ నిషధరాజు

గీ. దాన ధైర్య ప్రతాప సౌం ♦ దర్యములను
ధన్యరాజన్య లోకైక ♦ మాన్యుఁడైన
భూరివెలిచేటి సత్కులాం ♦ బుధి నిశా స
హాయుఁడౌ తగు తిరుపతి ♦ రాయ మూలి. 41

క. ఆ తిరపతిదొర భార్యలు
సీతమ, యచ్చమ యనంగ ♦ శ్రీమత్సుగుణ
ఖ్యాతులు మెలఁగుచు గాంచిరి
ప్రీతిక నందనుల నార్య ♦ రిని గ్రమమొప్పఁ. 42

సీ. సీతమ్మ నారయ ♦ చిన కూర్మరాయుల
గనె నచ్చవాంబిక క్రమముతోఁడ
పర్వతాహ్వాయుని గో ♦ పన జగ్గపానంతు
లనువారి మువ్వుర ♦ ననఘ యశుల
గనియెఁ జతుర్ది శా ♦ జనవద విఖ్యాత
చరితుల సుగుణోప ♦ భరితులఁ గత
దురితుల సమర వి ♦ దూతారిదోర్బల
చరితుల దానాంబు ♦ జాత బహు చ

గీ. రితుల వేర్వేర హారల ♦ నుఖి యొనర్చు
అందఱికి పెద్దయా నార ♦ పాహ్వాయుండు
పుత్రపౌత్రాభివృద్ధిచే ♦ పొలుపుమీఱె
సేతు శీతాచలాంతరో ♦ ర్వీతలమున. 43

క. అతనికి సోదరుఁడు బుధ
స్తుతుఁడగు చినకూర్మాయ రిపు ♦ సూదనుఁడు రమా
న్వితుఁడు చతురబ్ధివేష్టిత
కుతల సుకవి గేయమాన ♦ గురుచరితుండై. 44

సీ. ముష్కరపాముపా ♦ లష్కరులకు మిత్తి
చెలువారు నే వీరు ♦ చేతికత్తి
పాడుపాహి వజీరు ♦ పొజుల తలమేసు
చెలువారు నే వీరు ♦ చేతిబాకు
గడిదేశ దుర్గాధి ♦ కాకుల పెనుమారి
చెలువారు నే వీరు ♦ చేతిసూరి
యుత్కళ దేశారి ♦ యూధాంత కల్పాంతంబు
చెలువారు నే వీరు ♦ చేతికుంత

గీ. మతఁడు రాజాధిరాజ మా ♦ న్యప్రతాప
రాజపూజిత బిరుద వి ♦ రాజితుండు
సీతమాంబోదరాంభోధి ♦ శీతభానుఁ
డాయతయశోధనుఁడు కూర్మ ♦ యాఖ్యఘనుఁడు. 45

సీ. చినకూర్మరాయ న్న ♦ సింహ మేతెంచెను
రాకుఁడీ మన్నెసా ♦ రగములార !
సీతాంబికాసుత ♦ శ్వేతాననుఁడు వచ్చె
కదలుఁడీ మ్లేచ్ఛ నా ♦ గంబులార !
తిరపతిదొర సంత ♦ తి శశాంకుఁడేతెంచె
వీఁగుఁడుత్కళ చక్ర ♦ వీరులార !
వెలిచేటికులజాత ♦ వీతిహోత్రుఁడు వచ్చె
చనుఁడు శ్వేతాశ్వ వృ ♦ ష్టచరులార !

గీ. యనుచు ననన్యోన్య భయవిహ్వ ♦ లాత్మలగుచు
సకలపరిపంథు లెవనికి ♦ ఱుడిసిపోదు

రఖిలదిక్కోటరంబుల ♦ కతఁడు మనుజ
మాత్రుడే కూర్మరాయు ప ♦ విత్రమూర్తి. 46

సీ. గట్టిగాశ్రితులఁ జే ♦ పట్టెనా వదలునా
పట్టి బ్రహ్మాదు ల ♦ ట్టిట్టులైన
నాడెనా తప్పైన ♦ గూడు నా మాటకు
నిందు సూర్యులు తల ♦ క్రిందులైన
హెచ్చుగా ధన మర్థి ♦ కిచ్చెనా యచ్చెరు
వల బలిశేఖరా ♦ దులకునైన
నిలచెనా దురములోఁ ♦ దొలఁగింప వచ్చునా
కొలఁది భీమార్జు నా ♦ దులకునైన

గీ. కలఁడె యిటువంటి సుగుణ ని ♦ కాయఁడెందు
చతురుదన్వత్సమావృత ♦ క్ష్మాతలమున
ననఁగ వెలిసేటివంశసం ♦ జనితుఁడైన మ
హాప్రభవహించు చినకూర్మ ♦ యాభిమందు. 47

వ. వీరలకు సాపత్నీ మాతృగర్భ సంభూతుఁడైన పర్వతాభిధేయుండు.

ఉ. తమ్ముఁడు చిన్నకూర్మయకు ♦ దారుఁడు శౌర్యవివేక ధైర్య స
త్యమ్ముల కాకరంబు విన ♦ యావనశీలుఁడు పర్వతాలు ర
త్నమ్ము సమాన యోధ సము ♦ దాయములోపల సత్కవీంద్రలో
కమ్ము నుతింపనించెను ద ♦ గన్నిజకీర్తి జగత్ప్రపూర్తిగా. 49

శా. నించెఁ గీర్తులు కోధసిఁ నృపులు మ ♦ న్నించఁ బుధశ్రేణి బో
షించెఁ పౌరుషదూరకార్యములు దూ ♦ షించెఁ బురాణంబు లా
లించెఁ సర్వదిశావకాశముల నే ♦ లించెఁ బ్రతాపార్కుఁ జే
యించెఁ బర్వతరాయుఁ డిద్ధరణి ని ♦ ర్మించెఁ దటాకాదులన్.

గీ. అతనికి నహోదరులును గో ♦ పనయు జగ్గ
నాహ్వయుఁ డనంతుఁ డభ్యుద ♦ యంబు నొంది
మూఁడు లోకంబులను నిండ మూర్తి విద్య
శ్రీ ప్రతాపంబు లందిరి ♦ శాశ్వతముగ. 51

ఉ. పేరున బెంపునన్ మిగుల ♦ పెద్దటికంబున నీతిచాతురిన్
నేరుపు నొర్పులన్ దయను ♦ నిర్మలకీర్తిని సాధుపూర్తనన్
వీరికి వీరెఁగాక పృథి ♦ వీస్థలి వీరికి సాటివారు లే
రారయనంచు పెద్దలన ♦ నా ఘనులార్యులు బొల్చిరెంతయున్. 52

క. ఆర్యులలో మధ్యముఁడు సు
పర్వేంద్ర సమాన భోగ ♦ భాగుండగు శ్రీ
పర్వతరాయఁడు గొనియెన్
పర్వేందు వదనల నచ్చ ♦ పను జగ్గాంబన్. 53

సీ. జన్నంపుదిండి వ ♦ స్తాదు దేవేరికే
రారాణి పవలింటి ♦ రామితారి
నుడువు వాల్వం గడు ♦ పొడయుని గేస్తురా
లలరారు వలఱేని ♦ యలరుబోణి
నలుఁడను రాచక ♦ న్నాకు ముద్దులగుమ్మ
వెలిమానుల వజీరు ♦ కలువకంటి
పుట్టుగుడ్డగువాని ♦ పువ్వారుబోణియు
కరువలి చెలికాని ♦ కలికిమిన్న

గీ. యైన మగనిచిత్తంబుల ♦ నలరుగొనము
లందుగందుఱె తులయని ♦ యందఱనఁగ
నందముగ నెప్పె సంతతా ♦ నంద హేతు
చరితులగు నచ్చమాంబ శ్రీ ♦ జగ్గమాంబ. 54

గీ. తనయులనుగాంచె శ్రీ పర్వ ♦ తప్రభుండు
మతియు జగ్గాంబవలన కా ♦ మన సమాఖ్యు
వారిలో గృష్ణరాయఁడు ♦ జ్వలత మెరసె. 55

క. రంభాది కామినీ కుచ
కుంభమృగీమదకదంబ ♦ గురులక్షణ దో

స్తంభాంతరులై దివిని వి
జృంభింతురు కృష్ణవీర ♦ శేఖరు శత్రుల్. 56

క. ఈ రసికాగ్రణి సోదరుఁ
డై రాజిలు కామరాయుఁ ♦ డనుపమగుణ వి
స్తారుండై హరి విభవ
స్ఫారుండై పెంపుగాంచె ♦ చతురంతపయిన్. 57

సీ. తతి నపత్యప్రవ ♦ ర్తకుఁడయ్యెనని ధర్మ
దేవతాత్మజుమతి ♦ స్థిరతరోన్నె
పోటూదవిన బీర ♦ పోయెనటంచును
పార్థుని శౌర్యసం ♦ పద హసించె
యొక రాచవాని ఢా ♦ కకు భంగపడెనని
జలధిగాంభీర్యంబుఁ ♦ దలఁపమానె
యగ్రపంభపుల గ్రే ♦ యస్సుల కోర్వని
దేవేంద్రవై భవం ♦ బేవగించె

గీ. యనవరత సత్యవాగ్వృత్తి ♦ యచలశౌర్య
శక్తియునభాగగాంభీర్య ♦ సత్ప్రభుతల
ఖ్యాతిఁగనె జగ్గమాంబికా ♦ గర్భశుక్తి
జనిత ముక్తాఫలుండు, కా ♦ మన ఘనుండు. 58

ఉ. గండరగండ భూవిభవ ♦ ఖండన కామనరాయ సైనికో
ద్దండ మదోపమాన్య బిరు ♦ దప్రతిపుంజత కాహళధ్వనుల్
కాండమునిండ నంత రివు ♦ కామిని కంచుక మువ్వగోవధూ
మండలి కంచుకంబు నెక ♦ మాటు వడిన్ విడె నేమిచిత్రమో. 59

చ. అనుపమ సత్యశౌచ విజ ♦ యూర్కుఁడు 1కామయ యుద్ధవేదికన్
దన భుజసత్వముగ్ గృపయొన ♦ ర్చి యశోధవళాంబరస్ఫురత్
ఘనవధకాయమానము ప్ర ♦ తాపమరాత్రి కరూపమైఁదగన్
గొనియె జయేందిరన్ దిశలు ♦ గోరిక ముత్తెఁపుసీసఁ జల్లఁగన్. 60

---

1. విజయాంకుఁడు (పాఠభేదము)

సీ. నలరాజుఁబోలు సౌం ♦ దర్య మొక్కఁటికాదు
నలరాజు తేజంబు ♦ గలుఁగువాఁడు
రాజరాజును బోలు ♦ లక్ష్మియొక్కఁటి గాదు
రాజమాన విరాజ ♦ రాజితుండు
దేవతాగము బోలు ♦ ధృతి యొక్కటియె గాదు
దేవతాగ వదాన్య ♦ తా విభుండు
హార్యర్భకుని బోలు ♦ శౌర్య మొక్కటి గాదు
హార్యర్భక సుసాహ ♦ సాన్వితుండు
గీ. యూరె యీతఁ డటంచును ♦ సూరిజనులు
సకల దిగ్దేశ రాజన్య ♦ సభలఁ బొగడ
ప్రబల వెలిచేటి పర్వత ♦ ప్రభుకుమారుఁ
డాయుధ జితారి శ్రీ కామరాయసూరి. 61

వ. అమ్మహానుభావుండు. 62

సీ. శ్రీలు వర్ధిల్లఁ బ్ర ♦ సిద్ధ దానాలు ధ
రం జేయువారు గు ♦ రాలవారు
మేలు గురాలు వ ♦ రాలు ముత్యాలు స
రా లిచ్చువారు గు ♦ రాలవారు
పాలకీ లందలాల్ ♦ మేలు బంగారు శా
లూ లందినారు గు ♦ రాలవారు
వాలూని కేల సూ ♦ బాలను గెలచి శ
రా జూపినారు ♦ గురాలవారు
గీ. బాల గోపాల పదభక్తి ♦ స్వాల్ జవాబు
లందు గడుశక్తి దీనపో ♦ షాను రక్తి
చాల గల్గినవారు గు ♦ రాలవారు
రాజసము గల్గువారు గు ♦ రాలవారు. 63

గీ. అట్టి శ్రీమద్గురాలాన్వ ♦ యమునఁ బుట్టి
కొమరుగన్నట్టి కోనమ్మ ♦ గురువరాయ

లకును తొలుతటి పట్టి యై ♦ న్నికలగట్టి
విమల సద్గుణ నికురంబ ♦ వెంకమాంబ. 64

వ. మఱియు నప్పరమ పతివ్రతామణికి సహోదరత్రయంబు గలిగె వా రెవ్వరనిన— 65

సీ. కుమతాహితవ్రాత ♦ కమలినీవనవన్య
సామజంబు గురాల ♦ రామమూర్తి
దీప్యత్సుకవిరాజ ♦ దివ్యవాగ్వినుతాభి
ధేయుఁడై తగు జగ ♦ న్నాయకుండు
పుండరీక భవాండ ♦ భాండ సంభరిత వి
ఖ్యాతయశుండు వెం ♦ కట మనీషి
వేదత్రయము రీతి ♦ విబుధవిధేయమై
యా మహాపురుషత్ర ♦ యంబు వెలసె

గీ. చెఱువులొనరించి బెండ్లిండ్లుఁ ♦ జేసి ధనము
బాతి తోటలు వేయించి ♦ ప్రబల దేవ
తాగృహంబులు గట్టించి ♦ తమ యశోభ
గాంచిఁ గృతులండె వీరన ♦ ర్గంబులోన. 66

క. వీరికి తోఁబుట్టువుగా
పేరుఁ గన వేంకమాంబ ♦ పెండ్లాడె గుణా
ధారుఁ పర్వతరాయ గు
మారుఁ గామయను మేరు ♦ మందరధీరుఁ. 67

ఉ. ఆ కమలాక్షియందు సుతు ♦ లారయ కామయ కుద్భవించి రా
ఖ్యాకలితుల్ సుధీయుతుల ♦ హర్షతి తేజులు కీర్తిరాజు లు
ల్లోకవిరాట్ప్రబంధనుత ♦ విశ్రుతకీర్తులు సంతతార్థి ల
క్ష్మీకరమూర్తు లభ్యుదయ ♦ సిద్ధులు సర్వదిశాప్రసిద్ధులై. 68

క. భూతల విఖ్యాత మహా
పూతాత్ములు సుతులు మువురు ♦ బుట్టిరి విలస

జ్యోతిత్రయ తేజులు పటు
శాతాయుధ యుద్ధవిజిత ♦ శతృసమాజుల్. 69

గీ. పాపయాభిధేయుఁడును జగ్గ కై పయును గురువ
రాయలును సాధ్వసత్క–వి కై గేయులు నుత
కాయు లాహవ సిజిత గాం కై గేయులు సదు
పాయు లూర్జితగుణ్యస కై హాయు లెవుడు. 20

క. కామయ్య తోడఁబుట్టువు
భూమహిత సతీత్వ సహిత కై బుచ్చమ ప్రియకాం
తామణియై సిరిగాంచెను
రామయ్యను మన్నెవంశ కై రాయున కెలమిన్. 71

క. తన గర్భవాసమున బు
ట్టిన యచ్చప బుచ్చపలు ఘు కై టించిరి తను బు
ట్టిన యింట మెట్టినింటను
వననిధికన్యక సదా ని కై వాసము సేయన్. 72

చ. అనయము మన్నె రామయ సహేమాఖ్యునకున్ బ్రియపత్నియై జగ
జ్జన నుతిగాంచి యచ్చమ బ్రశస్తియశంబును గాంచి నిత్యశో
భన తనయానుభూతి పరికేవర్తిత నీతిఁ జరించి మించె శ్రీ
వనిత ముకుందుతో గలసి కై వర్తిలు చందము దోప నిచ్చలున్.

గీ. శ్రీగురాలపాపాహ్వయుఁ కై జెట్ట బట్టి
గాంచె అచ్చమ యోగభా కై గ్య ప్రపూర్తి
చంద్రు నల రోహిణీదేవి । చందమునను
బలుని సతియైన రోహిణీ । భామ రీతి. 74

క. ఈ పరమపుణ్య సతులకు
దాపున జనియించి సమధి కై దానాధికులా
పాపయ, జగ్గయ, గురవయ
దీపించిరి భువిని కీర్తి కై తేజము లలరన్. 7

వ. అందుఁ బెద్దయగు పాపయాభిధేయుండు, 76

సీ. త్రేతాగ్నులను సము ద్ధ్రిప్త తేజంబుచే
తనెకాదు కినుకచే ఁ తను జయించె
నాలుగంభో నిధా ఁ నంబులు గంభీర
తనె కాదు కరుణచే ఁ తను జయించె
నైతుకల్పకముల ఁ నధిక దానంబుచే
తనె కాదు కీర్తిచే ఁ తను జయించె
షడ్చక్రవర్తుల ఁ శమదమ జ్ఞప్తిచే
తనె కాదు బలిమిచే ఁ తను జయించె
గీ. భళిభళీ యీతఁడే మహా ఁ భాగుఁ డనుచు
సకల భూమీవరో త్తమ ఁ సభలలోన
బుధజనములెన్న పేరు పెం ఁ పును వహించె
నవని వెలిచేటి పాపరా ఁ యూహ్యాయుండు. 77

సీ. కవచకుండలములు ఁ గాంక్షింప హరికిచ్చి
యర్థరథుండయ్యె ఁ నంగరాజు
వరుసఁ గోరినకళల్ ఁ నురల కర్పించి కా
శావిహీనుండయ్యె ఁ రాత్రిరాజు
నెకమూరు పాదత్ర ఁ యోర్వి నర్పించి యం
తట శాంతపడె బలి ఁ దైత్యరాజు
చెలికాని నెకని పో ఁ షింపఁ జాలకను మూ
లను దాచుకొనె సొమ్మ్ ఁ రాజరాజు
గీ. గాని నీవలె నిరతాన్న ఁ దాన ధర్మ
శూరులా? కారు వారల ఁ దారివేర
టంచు సుకవులు పొగడఁ బ్ర ఁ ఖ్యాతిఁ గాంచె
నవని వెలిచేటి పాపరా ఁ యూహ్యాయుండు. 78

సీ. వెలిచేటి గోత్రప ఁ విత్ర కామనరాయ
నందన పాపయ ఁ నామధేయ

వింత నీకోర్తి గో । దోం తరం బంతట
కరిఖగరత్ని గ్గరమహీజ
రాశివారాశి ప గ్ర్వతహరి దీశ్వర
పంక్తులు నిజమూర్తి గ్ర ప్రబలెనెంట
రెంటిమూడింట నా గ్ల్లింటనై దింటనా,
జెంట నేడింట గ్ర నెన్మి దింట నంటి

గీ. కంటి తోడయ్యె నలతమ్మి గ్ర కంటిదొరకు
నింటితోడయ్యె నలబేసి గ్ర కంటిదొరకు
వెంట తోడయ్యె నలదచ్చి గ్ర కంటిదొరకు
వంటి తోడయ్యె నలతెర గ్ర గంటిదొరకు 79

సీ. ఈరమ్యుండాత్మ గ్ర ళీ రత్నతోన్నిద్ర
జాగత్ప్రతాప దీ గ్ర క్షాచణుండు
ఈశూరుం డరిభటో గ్ర ద్భాసకంఠవిలుంఠ
నాతిశాతోపేత గ్ర హేతిబాహుం
డీధన్యుం డఖిలభూ గ్ర మీదురా ధ్రాకేయ
చటుల నిశ్చలగాఢ గ్ర సారభుజుండు
ఈ సత్యవాక్యుండ గ్ర నేకకళాపూత
చాతుర్య విద్యావి గ్ర చక్షణుండు

గీ. ననుచు కవిరాజులెల్ల వ గ్ర ర్ణనముసేయం
బ్రతిదినంబును నెగడె భూ గ్ర పాల సభల
నంగ వంగ కళింగ రా గ్ర జ్యంబులందు
ననుప మానోదయుండు పాప గ్ర యాహ్యాయుండు. 80

సీ. శ్రీసుందరీమయ గ్ర ప్రాసాదముల్ గల్గి
నవరత్న సింహాస గ్ర నంబుగల్గి
మానితాట్టాలకా1 గ్ర జానేయములుగల్గి
ప్రమదయుగ్దంతావ గ్ర ళములుగల్గి

---

1. మానితారట్టకా (పాఠాంతరము)

ధరియింప నమల ము గ్రాహారములు గల్గి
సత్పుత్ర ధుక్పశు గ్రచయము గల్గి
గోత్రానుగుణ పుత్ర గ్రపుత్రీచయము గల్గి
శాసింప పూజ్య రా గ్రజ్యంబు గల్గి
గీ. భటనటీనట గాయక గ్రప్రతతి గలి
సకలవిద్యావిశేష వ గ్రజ్ఞనము గలి
మీరి వర్ధిల్లు నా గ్రచంద్రతారకముగ
నవనివెలసేటి పాపరా గ్రయాహ్వాయుండు. 81

ఉ. శ్రీ మహితాత్మ్ర డీతఁడు ప్ర గ్రసిద్ధగురాల కులాధినాథుడా
రామయఁ బుత్రినచ్చపను గ్రరంజిలఁ బెండిలియాడె యామెతో
తామర తంపరై సిరులు దార్కొని గ్రమైమగు రాడుబిడ్డలన్
గామయ రామ యాప్పయల గ్రగాంచెఁ గుమారుల మేరుధీరులన్.

ఉ. తమ్ముఁడు: బాపరాయునకు గ్రదారుఁడు జగ్గయనామధేయుఁడా
గ్రమ్మికయుండఁగా మెలఁగె గ్రకార్యవివేకము ఖడ్గరీతి దన్
నమ్మినవారి బ్రోచుట స గ్రసాధత నిత్యమమూల్య సాధుత. 38

సీ. మందార కుందార గ్రవింద చందనచంద్ర
బంధురంబు జితాభ్ర గ్రసింధురంబు
హీరముక్తాహార గ్రహిమధారుణీభృధు
ద్ధారకం బపహృత గ్రతారకంబు
శర్వపర్వత ధరా గ్రధూర్వత స్వర్ధేను
గోరసం బవధూత గ్రసారసంబు
శరదర శిశిర వా గ్రసవతురగస్వరు
శ్రీకరం బమిత సు గ్రధాకరంబు
గీ. 1శారదానంత పారద గ్రశారదాభ్ర
కారణం బమృతాంభోను గ్రసారణంబు

---

1 శారదా పారపారద యని పాఠాంతరము.

సాధుజనగేయు వెలిచేటి గ జగ్గరాయ
చారుతర భూరికీర్తి వి గ శ్వప్రపూర్తి. 84

క. వీరుఁడు జగ్గపదొర సుకు
మార తనుస్ఫూర్తి నూత్న గ మదనుండనగా
పేరొందిన కామయ సుకు
మారుఁగా గనియె నక్క గ మను బరిణయమ్మై. 85

క. అందఱికిఁ గనిష్ఠుఁడు (శ్రీ)
మందిరలోచనుఁడు సుగుణ గ మందిరుఁడు యశ
స్తుందిల దిక్కందరుఁడా
నందుఁడు గురురాయఁడుఁ గృతి గ నాయకుఁడు దగన్. 86

గీ. బొట్ల తిరుపతిదొర వంశ గ మున జనించి
పేరుగను వెంకనదొర గ బిడ్డయగు న
నంతమను బెండ్లియాడె కా గ మయకుమార
వరుఁడు గురురాయఁ డాశ్రితా గ వన నిరతుఁడు. 87

సీ. సత్యవచోరూఢి గ చంద్రమతీ హరి
శ్చంద్రుల రీతిఁ గ బ్రభస్థిగాంచి
దాననిరూఢి విం గ ధ్యావళీ బలిచక్ర
వర్తులఁబోలి స గ త్ప్రభవహించి
పరమవ్రతార్థాను గ చరణరూఢి నరుంథ
తీవశిష్ఠుల మోజ గ దేజరిల్లి
అనవరతంబు న గ న్యోన్యానురూఢి చే
రోహిణీచంద్రుల గ మోహమూని

గీ. సప్తసంతాన కర్మఠ గ చతురులై రి
అంగవంగకళింగ రా గ జ్యంబు లందు
సంతత శుభాభివృద్ధి న గ నంతమయువ
తీ గురువరాయలు పదార్థ గ మోగమునను. 88

క. కాంతాకాంతులుఁ బొగడ న
నంతమ గురుతాయ వరులు । మైక్యతమదిలో
జింతింప ననంతాస్థలి
సంతత శుభవృద్ధి గొనలు । సాగుటచేతన్. 89

వ. అని జగజ్జనంబులు గొనియాడ వేడుకనివ్వటిల్ల నవ్వధూవరులు.90

చ. చెరువు లొనర్చిఁ బెండిలులు జేసి । ధనంబులు బాతి దేవమం
దిరములు గట్టి సత్కృతి ప । తిత్వము గాంచి ప్రజాభివృద్ధిచే
వరలి కళింగదేశమున । వారలు మెచ్చఁగఁ గీర్తి తేజముల్
నిరతము గప్పుచుండి రవ । నీతలనాథులు సత్కరింపఁగన్. 91

వ. మఱియుఁ గృతినాయకుండైన శ్రీగురురాయుండు ప్రాగల్భ్య గాం
భీర్యాది గుణంబులఁ బ్రకాశింపుచు. 92

క. తన వంశకర్తయై తగు
చినతిరపతిదొర ప్రతి । ష్ఠచే నిల్చి రచిం
చిన, నడిపల్లెను నిలచెను
తనకుం దనవారలకుఁ బ్ర । థాన పురముగాన్. 93

వ. అట్టి గురురాయుని మహనీయసద్గుణంబులు వర్ణించెద. 94

సీ. ఆశ్రిత జనముల । కానందమూరంగ
నుకవీశ్వరులకు గో । రికలు గురియ
శాస్త్రవాదులకు ని । చ్చాపూర్తి చేకూర
సంగీతగాఁ। డ కు । త్సవమెలర్ప
బ్రహ్మవిద్వాంసులు । పరమసంభ్రమమొంద
వందిమాగధులు కై । వార పరుప
బంధుల కధిక సం । పదలుఁ జెన్నొందంగ
దీనజనంబుల । తృష్ణఁ దొలఁగ

గీ. సర్వశత్రులరణ్య వా కై సములుఁ జెంద
ప్రబలి దేవేంద్రవైభవ కై పదవిఁగాంచె

వెలిచెటి కులాంబురాశి నా గ విర్భవించి
రమ్యగుణపూర్తి శ్రీ గ గురురాయమూర్తి. 95

సీ. చెవులందు కట్టాణి గ చవులీను ముత్యాల
చౌకట్లు భుజముల గ చౌకళింప
డంబుగాకంబుకం గ తంబునదాల్చిన
చంద్రహారములు ర । స్థలిఁజెలంగ
మహితోర్ధ్వరేఖాస గ మంచితాంగుళములు
దివ్యమాణిక్య ము గ ద్రికలు వెలయ
కటితటంబున ప్రభా గ పటల సంఘటితమే
ఖలజగాజిగి చుట్టి గ గడలు కొనఁగ

గీ. చీనిచీనాంబరములు దా గ ల్చి నవమోహా
నాకృతిని వచ్చుదను నభి గ నవమనోజు
గాఁగవెలఁదులు వర్ణింపఁ గ గాఁదనర్చె
రమ్యగుణపూర్తి శ్రీ గ గురురాయమూర్తి. 96

సీ. మేడిప్యఖర్వాలా । స్యాడంబర చరస్వ
రాడగ్రధున్యార్మ్మ । లక హాసించి
సాధ్వీమరుజ్యేష్ఠ । వధ్యాయతోరోభ
వాధ్వాంకహారాళి 1 గ బాళి మించి
నాకరజన్యటీ । నీకభ్రమితకు భృ
త్వాకటోద్ధాబ్ధి ది । రస్కరించి
కుంభినీభృచ్చిదా గ జృంభణదంభోళి
ధరతరుపంక్తి పాం । డురతనించి

గీ. యహిపతను కాంతినించి ప్ర । ఖ్యాతిఁగాంచె
స్వస్థల రసాతల రసాత । లస్థలముల
పురుషగాంగేయ వెలిచేటి । గురువరాయు
చారుతరకీర్తి కాంత వి గ శ్వప్రపూర్తి. 97

---

1. వాధ్వాంకహారాచ్ఛభాళియని పాఠాంతరము.

సీ. నినునాశ్రయించువా । నిదిగదా దేవేంద్ర
భోగంబు లక్ష్మీస । మాగమంబు
నిను వినుతించువా । నిదిగదా ! ప్రాజ్యసాం
ప్రాజ్యంబు జగదేక । పూజ్యదంబు
నీ ప్రాపుగన్నవా రి నిదిగదా నిత్యజీ
వస్వర్గసుఖము త్రి । వర్గసుఖము
నిను శరణొందు వా రి నిదిగదా నిజకులా
భ్యుదయంబు సకల రి రి పుక్షయంబు

గీ. నహహా ! నిను గొనియాడఁగా రి నలవి యగునె
యెన్నికలుఁగన్న భాగ్య సం । పన్నులందు
ననుచు సుకవులుఁ బొగడఁ ప్ర । ఖ్యాతిఁ గాంచె
రమ్యగుణపూర్తి శ్రీగురు । రాయమూర్తి. 98

సీ. అగ్రజన్ముల భంగి - నగ్రజన్ములఁ గాంచు
తనయుల భంగి పూ । తనయులఁ గను
తమ్ము లట్లర్థిజా । తమ్ముల నీక్షించు
సముల యశస్కార । సములఁ జేయు
శ్రితుల లక్ష్మీ సమా రి శ్రితులఁగా నెనరించు
నరుల కాఁపడవి కా । పరులజేయు
తల్లులంచు సతీమ । తల్లుల నీక్షించు
చరుల నజ్ఞాన సం । చరులుగ గను

గీ. నెంత పుణ్యాత్ముఁ డితఁడు మ । హీతలమున
సత్స్వభావుండు ధర్మని రి ష్ఠాగరిష్ఠుఁ
డార్య సమ్మత చరితుఁ డ । వార్య ధైర్యుఁ
డతుల వీర్యుండు గురువరా । యూహ్యాయుండు. 99

సీ. ఎంత పర్యంతంబు । దంతావళంబులా
శాంత సంవహనేచ్ఛ । నలరుచుండు

ఎంత పర్యంతంబ । నంతాభరం బూని
యాదివరాహేంద్రుఁ । డలరుచుండు
ఎంతపర్యంతం బ ♦ నంతరత్నక్షిపా
పతు లహర్నిశమును ♦ ప్రబలుచుండు
ఎంతపర్యంతంబు ♦ పృథ్వీసుతానాథ
కథ లోకపావన ♦ క్రమముమీరి

గీ. ప్రబలునండాక వంశప ♦ రంపరాభి
వృద్ధినిశ్చల లక్ష్మీస ♦ మృద్ధిగల్గి
వర్ధిలుచునుండుగాఁత భ ♦ వ్యక్రమమున
రమ్యగుణవంత శ్రీగురు ♦ రాయుమూర్తి. 100

షష్ఠ్యంతములు

క. ఏతాదృక్సద్గుణ సం
జాతునకుఁ బోషితాగ్ర ♦ జాతునకు శుభ
వ్రాతనికేతనునకు రుషా
కేతన తుల్యాకృతికి సు ♦ కృత సంతతికిఁ. 101

క. కరుణాంతఃకరణునకుఁ
శరణాగత దీనమనుజ ♦ సంభరణునకుఁ
తరుణారుణతేజునకు వి
తరణామరమణికి, వీర ♦ తనయాగ్రణికిఁ. 102

క. ప్రవిమల వెలిచెటికుల సం
భవ తిరపతిరాయవంశ ♦ పాథోనిధిపూ
ర్ణవిభావర్యధిపతికిఁ
భవభాజ్జాతాళి భక్తి ♦ తత్పరమతికిఁ. 103

క. కరగత కౌమోదకునకు
శరధివృతోర్వీశగీర్తి ♦ సంధాయునకున్
దురితయుత శత్రుజిత్సం
గర గాంగేయునకు సుకవి ♦ గణగేయునకున్. 104

క. శ్రీ వెంకమాంబికా గ
ర్భవాస సరోజునకును ♦ హరితేజునకున్
భూవనదార్యస్తుత నా
నావిద్యాగ్రహణ కాభి ♦ నవభోజునకున్. 105

---

* కథా ప్రారంభము *

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నా యెనర్పంబూనిన ధర్మనందన
విలాసంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన. 106

సీ. పాలమున్నీటి పా ♦ పని కాలమునన్నైన
మన్నీలలో సడి ♦ పన్నవాఁడు
చిలువజన్నముసూడు ♦ చేఁజేయఁబూని జేఁ
జేధరణిఁ బొగడ ♦ వర్జించినాఁడు
నుడ్డకేల్దోర యాడు ♦ బిడ్డ బిడ్డనికిని
మనుమడన్ వాసిగై ♦ కొనిన వాఁడు
కడగండ్లురాకుండ ♦ గనిపెట్టి ప్రజలెల్ల
నేలనాలు తెఱంగు ♦ లేలినాఁడు

గీ. దీవిపుట్టువుబొసవాల్ ♦ దేవర నుడి
కారములగల్గు చలిపాన ♦ కంబుగ్రోలు
ననఘుతరమతి జనమేజ ♦ యక్షితిపతి
మనవిగా వైశంపాయ ♦ మునకు ననియె. 10

ఉ. తాపసనాథ నాకు పెద ♦ తాత యుధిష్ఠిరుఁ డర్థి మున్నుగా
ద్రౌపదిఁ బెండ్లియాడి తన ♦ తమ్ములతోఁ నటమీఁద మైథిలి
ఝాన్సి పరిపాలు బాలికను ♦ కామినిగాఁ గొనుఁబెట్లు చెప్పవే
శ్రీపరిణామవాక్యముల ♦ చే యతిలోక వతంస నావుఁడున్. 108

వ. వినుమని వైశంపాయనుం డిట్లనియె. 109

ఇంద్రప్రస్థపుర వర్ణన

క. విప్రవరాజ్ఞ్యశేష్ఠ ఫ
లప్రదమై మేలుఁ గొమ్మ ♦ లం బెనఁగుచు లో
క ప్రస్తుత తరుగతి నిం
ద్రప్రస్థ సమాభిధాప్ర ♦ స్థాన పురిఁ దగున్. 110

మ. పరిఘాబ్ధి ప్రతిబింబితాంఘ్రియమణీ ♦ ప్రాకారశుంభచ్ఛిఖో
త్కరమున్ శేషఫణాళియున్ భ్రమ సదా ♦ గ్రాసార్థమైవచ్చి యా
గరుటామంతుఁడు స్వాంఘ్రిఘాతములకున్ ♦ గాకుంటబోలించి వే
సరియేగున్ ప్రతినిత్య మీర్ష్యను యధే ♦ చ్ఛాదుర్లభస్వాంతుఁడై. 111

గజవర్ణన

చ. దరివిరిఁ దోఁటప్రాసాదుల మొ ♦ దళ్లను గట్టుకువచ్చి యేనుఁగుల్
గరజుక పక్కెముక్కలను ♦ గ్రక్కిన గింజలురాలి వీపుల
గరమున నేలగ్రొచ్చి పయి ♦ గట్టిన [1]మట్టి మదోదకాప్తి నం
కురములుగట్టి చెట్లగుట ♦ కొండల పోలిక నుండు నందున. 112

అశ్వవర్ణన

మ. అరడెక్కల్ దడిగాక యుండను ప్రవా ♦ హాంభంబు పైనాడు బ
య్యెరకున్ బాముల వేటకానికిని ము ♦ న్నై పారు వేళంబుపై
కురు కంసాదుల కింకవన్నియల జో ♦ డూనించు బాచాల్ పురిం
బరగున్ నన్నె కొకొక్క లక్షయుగుచున్ ♦ బాగాలు నిండారఁగన్.

---

1 గప్పిన యని పాఠాంతరము,

భటవర్ణన

మ. పులి మీసల్ దెగదీసిపారఁగ కరం ♦ బుబ్బి గంధేభముల్
నిలుపన్ రోజుడు పాముకోఁ బెరుకన్ ♦ బేతాళురావించి ధీ
కొలుపం గోటను వెన్కముందరగఁ బైఁ ♦ గుప్పించి దాటంగ సా
ముల వస్తాదు తనంబు గన్న భటు లిం♦పుల్గంద్రు పెక్కండ్రటన్.

స్త్రీ వర్ణన

గీ. నయనముఖ కరతల చర ♦ ణములు విరులు
బాహులు బిసంబు లుదుటు గు ♦ బ్బలు మొగడలు
పలుకు మావులతేనెమై ♦ వలినిడి యట
పద్మినుల పద్మినులఁ జేసె ♦ పద్మభవుఁడు. 115

గీ. నడలమాంద్యము కేలందు ♦ దొడల కుంభ
గరిమ పిరుదల సిబ్బెంపు ♦ గుబురుకుచముల
రదరుచి నఖంబులను గూడ ♦ బాదివి యచట
పద్మినుల పద్మినులఁజేసె ♦ పద్మభవుఁడు 116

చ. కలకులతోడ నేస్తముల ♦ గట్టినవారలువచ్చి వేల్పుటిం
తులు బొలయల్కనుంట గని ♦ తో నదిదీర్చి మరుంగు దీపిక
జ్జలమిడి గొప్పులన్ మెడల ♦ స్వర్ణదితంబుల దండలుంచి కాం
తులఁ గవగూర్చి వారలను ♦ త్రోవలుపట్టుదురందు మేడలన్.117

శా. కొమ్మల్ రత్నవిమానరాజములపై ! గూర్చుండి గుండక్రియన్
జిమ్మంగా నమృతంబువాడ ఖచరుల్ ! చిత్రస్థపాంచాలికా
ఘమ్మంగూడుక నాలకించి తుదినే ! గన రామినందంటి ని
త్యమ్మర్థింపుచు బ్రోవుచుంద్రు మగుడన్ ! తద్గీతముల్ గొల్వఁగన్.

సౌధవర్ణన

శా. సింగారంబుగ పైడిమేడలపయిన్ ! శృంగారిణుల్ గూడి సా
రంగోద్గీతము వాడచెంతజను సా ! రంగాంక సారంగ మ

థిం గుప్పించఁ దలంచ నాతఁడు నిరో । ధించంగ తత్పాద ధూ
తాంగస్రావసుధాప్తి వాటికిని సా । ధాభిఖ్యగల్గెం జుమీ. 119

బ్రహ్మ క్షత్రియాది వర్ణన

శా. అందెల్లప్పుడు యాగభాగములకై । యాసింపఁగావచ్చి పో
సందొక్కింపుక లేక దివ్యులు పురీ । సంవాసులై యుండుటన్
కందర్పజ్వర పీడితాంగులయి త । త్కాంతల్ తదీయాగ్ర భూ
బృందప్రార్థన సేయఁజుండెదరు స్వా । భీష్టార్థసంసిద్ధికిన్. 120

సీ. శేషుండె విద్యావి ♦ శేషుండు మదిదేలి
వారి చుట్టుక పాకు ♦ లాడుచుండు
చందురుండే రాజు ♦ సంజ్ఞఁ డెల్లప్పుడు
నక్షత్ర మార్గంబునం జరించు
యక్షుఁడే సంపన్నఁ ♦ డర్థిదుండై యల
కాపురంబునఁ ♦ జేరి కాపురించు
ముసలియే హలికుఁడై ♦ ససిలేక తా తెల్ల
బోయి యేసనిసేయఁ ♦ బూన కరుఁగు

గీ. ననుచు హాస్యంబు సేయుచు ♦ నప్పురమున
బ్రహ్మణ క్షత్ర వైశ్య శూ ♦ ద్ర ప్రముఖులు
సకల వేదులు స్వకులాను ♦ సారు లుచిత
వర్తనులు కార్యకరులయి ♦ వరలు చుండ్రు. 121

రసిక వర్ణన

సీ. వారిజనయన నీ ♦ యూరు పేరేమన్న
వాల్జూపు మీగాళ్ళ ♦ వైపు 1జూపె
కోమలీమణి నీదు ♦ కులమేది యన్నను
నూనూగుమీసాల ♦ నెగ్గఁజేసె

---

1. వంచె యని పాఠాంతరము.

ననఁబోడి నీదగు ♦ నునికిపట్టేనన్న
గొప్ప తామరతూఁడు ♦ ద్రిప్పిఁ గేల
శామావతంస నీ ♦ నామ మెయ్యదియన్న
కువలయపత్రంబు ♦ గోరఁజేరె

గీ. పొలతి దయఁజూడుమనుచుఁ దాం ♦ బూలమియ్య
నంది చెవిమూసి కీల్జడ ♦ నాని చనియె
భావము నెఱిఁగి సరసుఁ డ ♦ ప్పాటి నరిగి
యతను సంభోగ సామ్రాజ్య ♦ మనుభవించె. 122

పుష్పలాలికా వర్ణన

సీ. పూబోణి నీ పొన్న ♦ పువ్వంటవచ్చినా
వెలలేని గరియంట ♦ ఫలముఁగలదె
పొలతికో తమ్మి మొ ♦ గ్గలు బయల్ పరుపుము
వలపు నిలుపఁగరా ద ♦ వస్యముగను
ఇంతిరో దండలం ♦ దిమ్మి కేలంటఁగ
కొన గొసరెద రెందు ♦ గుణమెఱుఁగక
కోమలీమణి జపా ♦ కుసుమ మెంతో మీరు
బలు కుచ రుంచంగ ♦ భ్రమ గలిగిన

గీ. సనుచు సరసుల కామోద ♦ మంకురింప
నర్మ మర్మోక్తులాడుచు ♦ కూర్మి నెఱయ
నలరు విల్తుని పువ్వుజిల్కలు ♦ విధమున
విలుతురటు పూలు పుష్పలా ♦ వీజనములు. 123

శాలిపాలికా వర్ణన

సీ. ముత్తెపు సరులతో ♦ జొత్తిల్లునవి మల్లె
గుత్తులా దెల్పుము ♦ కోమలాంగి
సరసుండ వహహా య ♦ జ్జాడ లెఱుంగవు
చేలచాటున జూడ ♦ బోల దింతి

గనరాదె చేలచా ♦ టున వెల్లుగల్గిన
పట్టి చూడఁగరాదె ♦ పద్మగంధి
పట్టిన చిక్కులు ♦ బెట్టరా మగవారు
కలయఁజూచిన తప్పు ♦ గలదె చెపుమ

గీ. తప్పుమాటలు పెద్దలు ♦ తలపఁబోరు
పగలు గాకుండ జూతురా ♦ పాళ్ళమైన
ననుచు పాంథులతో సూక్తి ♦ లాడుకొనుచు
లీలఁ బొలుతురు శాలిపా ♦ లి కలు వీఁట. 124

ఉద్యానవర్ణన

క. విరజాజులు చామంతులు
సరసపు సంపెఁగలు పారి ♦ జాతంబులునుఁ
విరిమల్లెలుఁ దరుచ్ఛాయట
విరిదోటల కరణి పరులు షెలయఁగఁ బండున్. 125

మలయమారుత వర్ణనము

సీ. మందార కుందార ♦ వింద మాధ్వీరసా
సారపూరంబు వి ♦ స్తార పరచి
మలయాగరాడ్దుహా ♦ నిలయాగ వలయాహి
కులభుభుక్తాపేక్ష ♦ గుంటపరచి
బోళనాళీక ము ♦ ఖీలలా మానన
గోళ తాంబూల క ♦ సాళీ గ్రోలి
శారీ శుకీ సహ ♦ కారీ వనీచర
న్నానీతనుగ్లాని ♦ వారి నడచి

గీ. పొలయులుక మారుమోముతై ♦ మలయుఁ జెలులు
మైఁ గగుర్పాటుతో నల్క ♦ మాన్పి ప్రియుల
కౌఁగలింపఁగఁ జేయుచు ♦ కడకుతోడ
సోకు వేలుపు వేకువ ♦ సోకు నచట. 126

చ. క. చిలుకలు భట్టరీతి నుతి ♦ సేయఁగ గోరలు నూడిగంపు వా
రలగతి రచ్చమ్రోలను బ ♦ రాబరిసేయఁగఁ గేకులాడ కో
కిలములు మేలుపల్క కల ♦ గీతము తేఁటులు సేయ పువ్వుఁదో
పులను మదుండు నిచ్చల ప్ర♦భుత్వము జూపుచు నుండునప్పురిన్.

వ. మఱియు మహాదేవుని దేహంబునుఁ బోలె సర్వమంగళాలంకృతం
బై, నారాయణ ప్రవేశంబు బోలె నిష్కపట భాసురంబై, పితా
మహుని ముఖంబునుంబోలె చతుర వాణీవిలసనంబై, నభంబును
బోలె చంద్రతారకాభిరామంబై, స్వర్లోకంబునుబోలె రంభా
రామావృతంబై దినలక్ష్మింబోలె ననంత మహాబంధురంబై, మధ్య
మానామృతార్ణవంబులుం బోలె ఘుమఘుమారావ భరితంబై
యొప్పు నప్పుర మున కధీశ్వరుండు. 128

ధర్మరాజు

సీ. తన కీర్తి సతి కటి ♦ స్థల మేఖలా ఘంటి
కలన కాండ కటాహా ♦ ములు వెలుంగ
తన ప్రతాపత్రయీ ♦ తనున కగ్నిత్రయీ
తనులు ఖతోయ్యతంబు ♦ లను జెలంగ
తన దాన జల సము ♦ ద్రమున కంభోనిధుల్
పల్వలంబులరీతి ♦ జెల్వుఁ జూప
తన కర ఖడ్గ ధా ♦ త శతకోటినినై
భూ భృత్పటలి శిలా ♦ స్థాపితిఁ గాంచఁ

గీ. దేజరిల్లును సకల దిగ్దేశ రాజ
మండలేశ సభాస్థలి ♦ పండిత కవి
కాండ జేగీయమాన వి ♦ ఖ్యాత మహిత
దృఢచరిత్ర స్థిరుండు యు ♦ ధిష్ఠిరుండు 129

సీ. కేలు మోడుచుట యే ♦ కాలంబునను లేదు
బుధ గురు దేవ స ♦ న్నిధులఁ గాని

చెనటిమాటకుఁ జెవి కే జేర్చుచెన్నఁడులేదు
విమలగురూప దే కే శమునగాని
ఆడితప్పుట కల కే నైన లే దరిజన
విత్త జీవనభంగ కే వేళగాని
చెంత జేర్చుట పర కే స్త్రీల నెన్నఁడులేదు
లలితయైోదగు జయ కే లఱ్ఱిగాని
గీ॥ అనుచు తనదు చరిత్రంబు కే లార్యజనులు
సన్నుతించంగ ధాజన్య కే పభలనెగడె
కా ర్తికే చంద్రమఃకాంతి కే కీర్తి పాండు
రాజసుతుఁడైన యీ పాండు కే రాజసుతుఁడు. 130

సీ. ప్రత్యర్థినల నల కే ప్రత్యర్థి ప్రత్యర్థి
దుర్గాధినాయక కే దుర్గములను
వి ద్వేషివృష వృష కే విద్వేషి విద్వేషి
దండధరోత్తమ కే దండధరుల
పరిపంథిగజ గజ కే పరిపంథి సరిపంథి
భూధరాగ్రేసర కే భూధరముల
విప్రియ ఘన ఘన కే విప్రియ విప్రియ
భోగివరాధీశ కే భోగి వరుల

ఆ. వె. కాల్పు, గర్వమణఁప, ఖండింపఁ కే ద్రుంపస్వా
హాధిరాజు పశు గ కే ణాధిరాజు
శౌరికాధివాస కే నారాధిరాజు ప
తంగవంశరాజు ♦ ధర్మరాజు 131

సీ॥ అధిగుణరరత్న ర ♦ త్నాకర రత్నాక
రాంతరోర్వీజన ♦ క్రాంతమునకు
అర్థిచాతక చాతకా ♦ ర్థిప్రత్యర్థిభూ
మండలాధీశ వే ♦ దండములకు

ఆశ్రిత కువకువ ♦ లాశ్రితయాశ్రితో
ద్యానావనీజసం ♦ తానమువకు
బాంధవ నలసల ♦ బాంధవబాంధవ
వార కీర హితోప ♦ చారములకు

ఆ॥ వె॥ భాగ్యలక్ష్మినించి ♦ పాలించి తూలించి
బహుసమృద్ధిబెంప ♦ ఫలము నింప
భరతరాజసత్ర ♦ చరరాజు బుతురాజు 132
ధైవ తాగరాజు ♦ ధర్మరాజు.

సీ॥ ఎవ్వాని సద్వృత్తు ♦ లేబ్రోద్గు భువనత్ర
యీధర్మ సంస్మృతి ♦ నెసఁగుచుండు
ఎవ్వాని తేజంబు ♦ లెంతేత్రిమూర్త్యాత్మ
కస్ఫూరిభూత జా ♦ గ్రతనుఁదెల్పు
ఎవ్వాని ఘనయశం ♦ బేడువార్ధులనుంచి
శుచిమీరి త్రిపథగా ♦ శోభఁజెలఁగు
నెవ్వాని గుణధర్మ ♦ మెంచేఁద్రిశుద్ధిగా
రవమై యజాత శా ♦ త్రవము చెనఁగు

గీ॥ అతఁడు నిజభక్తి భావమో ♦ దితమనస్కు
బాంధవామాత్య దైవతా ♦ ప్రభుహితాప్తు
కృతదయావృత యదువేష ♦ కృష్ణమూర్తి
తలఁప కేవల మర్త్యుఁడే ♦ ధర్మసుతుఁడు. 133

క॥ ఘనులనుజులు భీమార్జును
లు నకుల సహదేవులన ♦ నలుగురతనిం బో
లినవా ర్నలుగురు బలు మా
రును నని నలుగురును బలుమరు నిరూపించన్. 134

వ॥ అమ్మహానుభావుండు రాజ్యపరిపాలనంబుఁ జేయుచు — 135

సీ॥ హరివాసరవ్రతా ♦ యతపరాయణత చే
రుక్మాంగదుని మనో ♦ రూఢిగల్గి
ద్వాదశీవ్రతస ము ♦ త్వాదనోన్నతి గన్న
యంబరీషునకు తు ♦ ల్యంబుగాంచి
నిరతాన్నదాన వి ♦ స్ఫురణాభిషక్తి చే
బలిచక్రవర్తికి ♦ తులవహించి
సకల ధర్మాధర్మ ♦ సాంప్రదాయక వివే
క విహ్వతిచే భీష్మ ♦ ని విధముగాంచి

గీ. భానుతేజమును శీతభాను సుప్ర
సన్నతాభూతి దేవతా ♦ చార్యబుద్ధి
గలిగి పరిపూర్ణవిశ్వ వి ♦ ఖ్యాతిగాంచె
దీనరక్షాస్తిరుండు యు ♦ ధిష్ఠరుండు. 136

సీ. కుంభినీనాథ ది ♦ క్కుంభినీ నాథుల
కిచ్ఛావిహార పం ♦ తృప్తిగలిగె
నాగాధినాథ ఘ ♦ నాఘాదినాథుల
నవనీభరము ప్రోవ ♦ నల్పమయ్యె
భానుమత్పాలేయ ♦ భానుమత్ప్రముఖ ఖ
గంబుల కధిక ప్ర ♦ కాశమబ్బె
పవనంబునకు పురో ♦ పవనంబునకు శైత్య
సౌరభ్య ముఖ్యవాం ♦ ఛలు లభించె

గీ. తల్లిదండ్రులగతి నన్న ♦ దమ్ములట్లు
ప్రజలఁ బాలింపుచును ధర్మ ♦ పథము విడక
సకల వర్ణాశ్ర మాచార పం ♦ భృతముగ
నాతఁ డుర్వీతలంబేలు ♦ నవసరమున. 137

వ. ఇట్లు తన దమ్ములు దాను సుఖంబున నుండ. 138

క. వారలు దనమది కెపుడను
సారులుగా నిత్యధర్మ ♦ చారులుగ సుధా

ధారులుగా నిఖిలారి వి
దారులుగాఁ దలఁచుచుండ । ధర్మజుఁడలరెఁ. 139

సీ. ఆ పాండుసుతులు స్వ । యంవరలబ్ధయా
పాంచాలితో ప్రియ । వడివసించు
తరి నారదుఁడు వచ్చి । తదనుచితంబెంచి
సమయంబుఁ జేసె వ ర్ష్మమఁన కొకఁడు
గానట్లు వసియింప ♦ గ్రమమున నాలో యు
ధిష్టరుండు కళావ ♦ తిని వరించి
గనె ప్రజాభ్యుదయమ ♦ క్కుడ వినుపించెద
మానవేశ్వర సావ ధాన మతిని

ఆ. వె. వినుము సకలమైన । జనపదములలోఁ బ్ర
శస్తిగను విదేహ । జనపదంబు
జరయు రుజయు లేక ♦ పరిపూర్ణ ధనధాన్య
మహిత మగుచు భద్ర ♦ సహిత మగుచు 140

మిథిలాపురవర్ణన

సీ. సాకల్య ధన నిధా ర్యాకరం బగు నల
కాపురం బిల మిథి ర్యలా ప్రరంబు
శ్రీకర రత్న చా । మీకరప్రాకార
గోపురంబిల మిథి ర్యలాపురంబు
పరవాహినీశ సం । భరితమా జలదేవ
తాఘరంబిల మిథి ర్యలాపురంబు
బహుభోగినీభోగ । సహితమా భోగవ
తీపురంబిల మిథి । లాపురంబు,

గీ॥ ధర్మకర్మంబులకు నెల్ల ర్యదాపురంబు
క్రౌర్యనృప జయలక్ష్మికి ర్యకాపురంబు
భూపురంధ్రీమణి మణికి ర్యనూపురంబు
గోపురం బమ్మహా మిథి ర్యలాపురంబు 141

జనకుడు పత్నీయుతముగ తపంబు సేయుట

సీ॥ ఆరాజధానికి । నాధిపత్యముసేయు
సకల ధాత్రీజన । జనకుఁడగుచు
జనకుండు విజ్ఞాన కే సనకుండు కలనైన
వినకుండు పిశనుని కే విన్నపంబు
గనకుండ పరకాంత । లను కడచూపుల
ననకుండు కడ నాలు । క నన్యతంబు
గనకుండు నిల తన । కునుగానిది ధనంబు.
జనకుండు నన్యాయ కే సరణి నెపుడు

గీ॥ దాను మును దినకుండు మి♦త్రతతి విడచి
యగ్రమున కుండు సంగ్రామ ♦ మావహిలిన
వెనక వెనకుండు కొలదోర । కొనిన చోట
తనివి సనకుండు హరిపద కే ధ్యాననిరతి 142

సీ॥ శ్రీరామమూర్తి ద ♦ ర్శించిన రీతినే
ప్రభుఁజేరువాఁ కా ♦ పదలు దొలఁగు
విశ్వనాయకుని సే । వించి నట్లీమహేం
ద్రుఁ గన్నవారికై ♦ శ్వర్య మబ్బు
దేవేంద్రు కరుణ నెం । దిన భంగి నీరాజు
బొగడువాగికి మహా ♦ భోగమబ్బు
చంద్రుగన్నట్టు లీ ♦ సర్వజ్ఞ మూళిని
గన్నవారికి భాగ్య ♦ కళలుఁగల్గు

గీ॥ ననుచు దిగ్దేశ రాజ స ♦ భాంతరముల
దీనమార్గణ సుకవి సం ♦ తాన మను ది
నంబు బొగడంగ కీర్తి జ । గంబు నించె
జనక భూజాని విజ్ఞాన ♦ సరణి నూని. 143

గీ. కౌరవేశ్వరుఁ డల్లుండు । గాఁగ దగిన
భాగ్యమునకై హిమాచల ♦ పార్శ్వమునకు

జని మహేశ్వరుఁ గూర్చి నిశ్చల తపంబు
సలుప వలె నని ప్రియవధూ సహితుఁ డగుచు. 144

వ. ప్రధానీ జనయుక్త రాజ్యభారుండై యతండు చని. 145

హిమనగ వరన

మ, ఎలుగుల్ గొంతులుకొండముచ్చులునుకాశ్మీరంగులుల్ లొట్లుబం
దులు చీరండలు నక్కపోతు లెనుబోతుల్ లేళ్లు జవ్వాది బి
ల్లులు తోడేళ్లును మన్నులుగణుసులిశ్మల్ దుప్పులుల్ గొండగొ
ట్టెలు రేచుల్ పులులంది యొండొకటితోకేపాడిజాంపెట్టగన్. 146

ఉ. భూరి హిమాంబు గొజ్జగల పూపొదరింట్లను నుండి ధారలై
భోరున జారి చంద్రమణి భూములబ్రౌమి తదంబుసిక్తమై
యేరులుగట్టి చూడఁబడె నిందుముఖీ కుచకుంభ వీథిపై
దారెడు తారహారముల తాళతళీరుచిశ్రేణి సేయుచున్. 147

వ. పొలుచు నక్కలాచలంబు సుందర మందిరాంతర్వాసినీ కిన్నర
కింపురుష విద్యాధర గరుడ గంధర్వ విలాసినీ బృంద సంగీత గానా
నందిత సాహిత్యాకారముకుంద తనూలావణ్యరస కందళంబుల చం
దంబున నందంబైన మిళిందబృందంబులు నమ్మహాత్మునకు ఘన
తరువులు పట్టు పసువుచాయ పుట్టంబు లల్లాభంబుల కరణి పిల్ల
కరువలి నెగసిన యగణితవితానావృత గగనోల్లేఖిత విశాల
శాఖాగ్రశాఖాసంతానావలంబ వసంత సమయ సంపత్సౌభాగ్యాం
కురిత సుమనో మనోహర పరాగ పటలంబును, యువ యువతీ
మనోధృతి ధన సర్వస్వాపహరణ నిపుణుండైన మదనునకు యదృ
చ్ఛాలబ్ధ బాణాకారంబులైన ప్రసూనంబులును, నిరంతర తపో
నుష్ఠాన పటిష్ఠ మునిశ్రేష్ఠ వన తరుచ్యుత ఫలరస ప్రవాహంబు
మిహిరాంశుతప్త రవి కాంతులపైఁ బడి పొంగి పొరలి చూత్కా
రంబు లిచ్చు, గొంగు బూరుగుల పొడవు కొమ్మలం బెట్టిన తేంట్లు
గాంచి యెలుఁగు బంట్లొనర్చిన గోటపోంట్ల దారిజారు తేనెలో

నెనగూరి దిగు పరువడి పాఱుటఁ దేరిచూచి సురనారులు నిజ కల గానంబని సంతసింప, మఱియు నెక్కొక్కెడ జక్కని తీవియ లుయ్యాలలగా బాగుపరచు యూగు నాగకన్నియల ముడివీడిన కిప్పుకొప్పుల మేని యొప్పులంగొని ఘనాఘన భ్రమగొని రమణీయ కలాపంబులు విప్పియాడు కలాపిగణ మదాలాపంబునకు జోడుపడి కూయు కోయిలల పలుకుల కలికి తొలినాఁటి దీరని పొలయలుక లనెందిన సుందరీజన స్వయంకృతాశ్లేష సౌఖ్యసంజనితానంద కామురక ఖేచర సందోహంబు గలిగి, బిల్వాశ్వత్థ, రసాల, సాల ఖర్జూర, కోవిదార సింధువార, కందరాళ, చందన, భుజపత్ర, నారికేళ మధూక, హింతాల, తాల, జంబీర, సారంగ, శిరీష, శింశుపాశోక, కదంబ, పున్నాగ, చంపక, హరిచందన, మందార, పారిజాత, సంతాన బవాళంబును, మల్లె, చామంతి, సురపొన్న, గన్నేరు, పెన్నేరు గొజ్జంగులు మున్నగు పూపొదల తావి దిక్కులాఁరింప సమస్త మృగ పక్షి కోలాహంబులును నై, మేరునగంబునుబోలె రత్నసాను విస్తారంబై, సత్యలోకంబునుబోలె మహర్షిసేవ్యమానంబై, పుత్ర కామేష్టియునుం బోలె కుమారోదయ కారణంబయి, శరత్కాలం బును బోలె శ్రవణవిస్తారంబై, తత్ర తత్ర తపోధన కృతాగ్ని హోత్రసంజాత ధూమసంభారంబై, రజిత మహారజిత ధాతునిధా నంబై, భువన జేగీయమానంబై యొప్పు నందొక్క నిర్మల ప్రదే శంబున నాశ్రమంబు గల్పించుకొని గౌరీజానిఁ గూర్చి తపంబు సేయుచుండె నంత— 148

ఉ. నేలకుం నింగికిఁ నదుమ నీ నిండి ఘనాఘన మాలికల్ హరిత్
కూలము లాక్రమించి బవు నీ ఘోషణ భీషణయు క్తటిల్లతా
జాలయుతంబునై కుతల నీ సాంద్రప తత్కరకాగణంబులై
జేయి బవళ్లు వాన లెడ నీ లేక తరిం గుటిసెఁ భృశంబుగఁ.

గీ. కట్టి వర్షావసరమున నీ నినుఁడు దుర్ది
నాంతరస్థుండు నగుచు మ నీ హా తపంబు

బూని సన్మార్గవృత్తిమై నొ బొల్చె పొలపు
దులకు తనచాయ పొలతుక ♦ తోడఁ గూడి. 150

హేమంత వర్ణన

వ, తదనంతరంబ, 151

చ. జలముల నెల్లఁ గృంగ హిమ నొ శైల సమావృతశీత వాతముల్
నలుదెసల న్మెలంగ నన నొ లంబు జనంబుల కాంత భంగి మై
చెలు వలరంగ దిక్పటల నొ సీమల హైమము బొటిలంగ వృ
ద్ధులు బలుబెఁగ బృంగతరినొతో చలికాల మిలం జెలంగఁగన్.152

గీ. తొలి మలదమ్మోహ్మ నెడలించి నొ చలికి నులికి
కడలి చలిమిరి కడలి బగ్గల్వడిని నార్వ
ములు బరచ దాని వలన న నొ మోహు గతిని
యహము లల్పంబు లయ్యె. న నొ య్యవసరమున. 153

వ. అట్టి హేమంత కాలంబున నయ్యనంతా కాంతుండు కంఠాక్రాంత
జలాంతరంబున నత్యంత తపంబు సేయుచుండ. 154

గ్రీష్మర్తు వర్ణనము

గీ. కనలి బలుగాలితోఁ గూడి ♦ వనములను హ
రింపు జనులకుఁ జూచుట ♦ కింపుఁగాక
భూతభీతిగ దావాగ్ని ♦ పోలి వెలిఁగి
భీష్మమై భూమిపొడచూపె ♦ గ్రీష్మబుతువు. 155

వ. అట్టిసమయంబున 156

చ. బెడిదఁపు వెట్ట నీరువుర నొ వింటికి మొగ్గలు త్రొక్కి త్రుళ్లఁగా
ళ్లడరఁగ పత్రపత్రములు నొ నైదనరంజనె పక్షి భావ మే
ర్పడ నలహంసతో జతత నొ వాపెడి తత్కరణోగ్రవృత్తి దా
నుకువఁగ నేగు సారసము నొ లోయన సారసముల్ సరస్సులన్.157

ఉ. బిట్టగువెట్ట నీరివుర । బెద్దతటాకములంపు చేవులన్
దొట్టుపడైకతన్ నిలిచి । దొట్టునటించుక విప్పు తెక్కలన్
గట్టెరఁదోప నేపుగ బ । కంబులు బోల్చెను కావిధోవతుల్
పట్టుగదాల్చి వారుణ జ । పంబులు జేసెడి విప్రులోయనన్. 158

మ. ఖరమృష్టిఘృత తిగ్మభానులను దీ । ర్ఘంభావి బీజాగ్రమా
స్థిరతిన్ దిష్ట కృషీవలుం డఖిల ధా । త్రీజాతముల్ బల్లి నూ
ర్ఛరహిం గాలికిఁబట్టెనో యనఁగ బో । ల్చెన్ భగ్నపర్యాప్త ప
త్రరజఃకాండ మఖండచండ తమరు । చ్ఛాతుర్య తిర్యగ్గతిన్. 159

మ. కొనె నెవ్వేళ భజించు యబ్జిజను లో । కుల్మెచ్చ నీలానురూ
ప నితాంత ప్రియభూతినెంచె విరహ । వ్యాప్తైకసంతప్తగా
దనుఁజేసెన్ హరియించు భూరమణి చి । త్తంబందు నిట్టూర్పులో
యన పేగాడ్పుల నుబ్బ నుబ్బతిలె ను । ద్యద్దీపకరంబై ధరన్. 160

మ. మును రాజొక్కఁడు వెన్కనన్ గడనగం । బుం జేరి దత్సౌమ్య శా
సనముల్ గాకొనరింపఁబూని నిజతే । జఃప్రాపులం బంప న
య్యిన సంబంధులు దన్మహావిధుల నెం । చేదుగ్రమల్ గొంచు బో
ల్చిన లీలందగిరేల దావశిఖ ల । ద్రిశ్రేణి నుద్దీప్తమై. 161

వ. ఇట్లు గ్రద్దండంబైన యెండకాలంబున నయ్యిలా మండలాఖండలుం
డఖండ నిష్ఠాగరిష్ఠత్వంబు హృదయ పుండరీకంబున మెండుకొన
నల్లడల చండాగ్నుల నిండుకొని, మార్తాండ లోకనంబు సేయుచు
యస్తోకతపంబు జేయుచున్న యవసరంబున— 162

జనకునకు శంభుఁడు ప్రత్యక్ష మగుట

సీ. ఫణిఫణాయత లస । ద్ఘృణిమణియుత భూష
ణాళితో నతభక్త । పాళితోడ
నవనతస్మేరధా । మాంచితానన వామ
భామతో సంభృత । ప్రేమతోడ
నురు సువర్ణ విచిత్ర । తరశుభానంత చే
లమ్ముతో మౌని । జాలమ్ముతోడ

లోకపాలన ఘృణా ♦ లోకాఢ్య చాకచ
క్యములతో మధురవా ♦ క్యములతోడ
గీ. నతుల శోభావిభూతి రా ♦ మా కృతీంద్ర
ఈవధూ కచభూషణ ♦ కృత దశాస్య
గర్వ భేదాతిశయ పదా ♦ గ్రమహిమా ప్తి
నలరు పరమేశ్వరుండు ప్ర ♦ త్యక్ష మయ్యె. 163

గీ. ఇట్లు సాక్షాత్కరించి దా ♦ నెలమిఁ నంది
వాహనారూఢుఁడైన య ♦ వ్వామదేవు
గాంచి యానంద పూర ము ♦ త్కటము గాగ
హృదయ కాసారమున బొంగ ♦ ముద మొసంగ. 164

గీ. తపము చాలించి లేచి భూ ♦ ధవుఁడు తనదు
తరుణితో గూడ సాష్టాంగ ♦ దండ మొఱఁగి
లేచి కరపాళి తలను గీ ♦ లించి పల్కె
త్రిభువనాధారు నా దేవ ♦ దేవు నభవు. 166

శివరామాత్మక కల్పిత కల్పవల్లి సీసము

సీ. దీనమందార వ ♦ ర్షిత భూతవారగా
నానుమోదాత్మ గం ♦ గామలాత్మ
దాక్షాయణీశ సం ♦ స్తవ నిర్జరేశ ర
క్షాధిపధ్వంస రా ♦ జావతంస
సాకల్య పుణ్య శా ♦ శ్వతకీర్తిగణ్య లో
కేశ్వర స్తోత్ర లో ♦ కైక పాత్ర
కోట్యర్కతేజ స ♦ ద్గుణవందితాజనా
ద్యాది సంతోష నా ♦ గాదిపోష
గీ. భావనోద్దీప నిర్భర ♦ భవ్యరూప
భావనాతీత చిత్పర ♦ భక్తజాత
సర్వ దుర్మార్గభంజన ♦ సాధుసర్గ
గర్వ యుక్షేక్షుశంకర ♦ కంబువీక్షు. 165

వ. అని మఱియు నిట్లనియె. 167

సీ. హరి ముఖ్య పాలితో ♦ త్తరదిశా వాసాయ
వాసవాద్యమరాళి ♦ వందితాయ
కైలాస భూధర ♦ కంధర గేహాయ
వర్ణిత వృషభేంద్ర ♦ వాహనాయ
స్వర ధిపద్విచ్ఛ దే ♦ శాంతాయ దాంతాయ
శేషాహిరాజ వి ♦ భూషణాయ
దారిద్ర్యదోష వి ♦ స్తార విదూరాయ
సమ్యగ్దయారస ♦ సాగరాయ

గీ. పరమభ క్త మనోంబుజ ♦ భాస్కరాయ
దీపితామల భూతి వి ♦ లేపనాయ
శ్రీమనోనాయకార్చితాం ♦ ఘ్రిద్వయాయ
మహదభినుతాయ భవతే న ♦ మశ్శివాయ. 168

సీ. ఫాలలోచన భ క్త ♦ పాలక నారద
గానలోల కృపాని ♦ ధే నమోస్తు
సకల లోకైక ర ♦ క్షక పార్వతీనాథ
శ్రీనాయకార్చిత ♦ తే నమోస్తు
చంద్రావతంసదే ♦ వేంద్రముఖామరా
ధీశ్వర భూతేశ ♦ తే నమోస్తు
కైలాసవాస శం ♦ కర పుంగవ తురంగ
దీనావనాధ్యక్ష ♦ తేనమోస్తు

గీ. అనుచుఁ బ్రణుతింతు నీదు పా ♦ దాంబుజముల
కసుర వరభంగ మౌనిహృ ♦ దాబ్జ భృంగ
మథిత మాతంగ లింగ వా ♦ రిధి నిషంగ
మేరు చాపశుభాంగ భూ ♦ మీశతాంగ. 169

సీ. దండంబు కోటి మా ♦ ర్తాండ సన్నిభతేజ
దండంబు దీనమం ♦ దారభూజ

దండంబు ఘన శర ♦ త్పుండకీక శుభాంగ
దండంబు ధృతకరాం ♦ తర కురంగ
దండంబు ఘోరవే ♦ దండ దానవ భేద
దండంబు గాన వి ♦ ద్యా వినోద
దండంబు పార్వతీ ♦ దానవ్రోత్సన లోల
దండంబు వాయుప ♦ ద్యాదుకూల

గీ. దండ మనలాక్ష రూక్ష కం ♦ దర్పశిక్ష
దండ మా భూషణీత శేష ♦ దళితదోష
దండ మగధామసోమ భృ ♦ న్మత్తసీమ
దండ మకలంక శంకరో ♦ త్తమ వృషాంక. 170

వ. అని బహుప్రకారంబుల నభిపంవనంబు లాచరించి మఱియు నిట్లనియెను. 171

సీ. శ్రీమద్గుణాధార ♦ శ్రితజనమందార
అహిరాజ కేయూర ♦ యఘవిదూర
ఖండచంద్రకిరీట ♦ గంగాజటాజూట
వీతఘోరనిశాట ♦ వృషభఘోట
శరదభ్రనిభకాయ । సురరక్షణోపాయ
యగజాసహాయ మ ♦ హర్షి గేయ
కరభృత్కపాలలో ♦ కస్తుత్య వరశీల
కరుణాలవాల భ ♦ క్తజనపాల

గీ. మాధవనుతాంగ దోషత ♦ మఃపతంగ
యమమడవిభంగ మూని హృ ♦ దాబ్జభృంగ
మధితమాతంగ లింగవా ♦ రిధి నిషంగ
మేరుచాపశుభాంగ భూ ♦ మిశతాంగ. 172

సీ. విశ్వంభరంబు స ♦ ప్తాశ్వచంద్రులు న
భంబును కనకాచ ♦ లంబుశేష
పన్నగేంద్రుండును ♦ పద్మాసనుండు వార్ని
ధానంబు నిందిరా ♦ ధవుండు శ్రుతులు

స్యందనంబును రథ ♦ చక్రంబు లాతప
త్రంబును బా ♦ ణాసనంబు మార్వి
సారథి శరధియు ♦ సాయకంబును తురం
గంబులుగాక వి ♦ క్రమము మిగిలి

గీ. త్రిపురములుగెల్చి కృపజగ ♦ త్రికముఁగాచి
నట్టి వీరావతారుని ♦ న్నభినుతించి
కేలుమోడ్చెద సకలది ♦ గ్జాల చేల
పాలితామరజాల కృ ♦ పాలవాల. 173

సీ. గతజన్మ సంప్రాప్త ♦ కలుష సంఘంబులు
నేఁటితోజనె మాకు ♦ నీలకంఠ
పరమశోభన పరం ♦ పర సమగ్రంబుగ
నేఁటికబ్బెను మాకు ♦ నిగమవాహ
అనుపమైశ్వర్య మ ♦ హావిభవప్రౌఢి
నేఁటికి సమకూరె ♦ నిష్కళంక
ఘన సదానంద యో ♦ గజ్ఞాన సంపత్తి
నేఁటికి చేకూరె ♦ నిటల నయన

గీ. ఆద్యమై నిత్యమై జగ ♦ దాంతరాత్మ
మై యగోచరమై యజ ♦ మైన నీదు
పాదదర్శనమాట నో ♦ పరమపురుష
భూషిత భుజంగ హారదా ♦ బుధ నిధాంగ. 174

క. పరికించిన నెపుడు సుధా
కరుఁడును భాస్కరుఁడు ♦ యజ్ఞగగనంబులు న
క్కరువలి కరువలి నెచ్చెలి
ధరణియు యన నీవె కావె ♦ ధర్మవిదారీ. 175

సీ. పరమాత్మ పరమేశ ♦ పరమపావనరూప
దీనసంరక్షక ♦ దేవవంద్య

సర్వలోకాధీశ ♦ శైలజా హృదయేశ
కంఠే కళంక రం ♦ గ ద్వ్యాషాంక
శైలాస గిరివాస ♦ శమనీయ దరహాస
చంద్రఖండ కలాప ♦ శైలచాప
శరధిహారావార ♦ యురగేంద్ర కేయూర
సజ్జనావళిలోల ♦ చర్మచేల

గీ. భూతనాథ మహాదేవ ♦ పుణ్య చరిత
ధారుణీధర భక్తమం శ్రీ దారభూజ
కమలలోచన వినుత శం శ్రీ కర మహేశ
నిను వినుతిసేయ నెవ్వాడు శ్రీ నేర్చు నీశ. 176

సీ. కాలంబు యజ్ఞంబు శ్రీ కర్మంబు ఫలమును
మోక్షంబు సురలును శ్రీ మునులు నీవ
నీవ స్త్రీ పురుషులు శ్రీ నీవ చరాచగం
బులును దిక్కులు జగం శ్రీ బులును నీవ
ఖగములు తార లోం శ్రీ కారంబు సత్వ ర
జ స్త్వమో ముఖము యు శ్రీ మస్స్వరూప
ములు నీవఖిల బీజ శ్రీ ములునై త్రిమూ ర్తులై
సృష్టి స్థితి లయంబు శ్రీ నేతువీవ

గీ. నిరుప సద్గుణ నిర్మల శ్రీ నిత్యశుద్ధ
బుద్ధమైన పరంజ్యోతి శ్రీ భూతిమై మ
హిమను కేనలమును వెల్గు శ్రీ దీవు యట్టి
నీవ సర్వంబుఁ దలపోయ శ్రీ నిగమవంద్య. 177

గీ. ఇట్టి నిన్నుఁ బ్రతీక్షించి శ్రీ యేత్వదీయ
దివ్యతేజో మహిమను ను ♦ తించనేర
గావునఁ బ్రసన్నమూ ర్తివి శ్రీ గమ్ము వేగ
బవాశుభోపేత యాశ్రిత శ్రీ పారిజాత. 178

చ. అనికొని యాడుచు నొసల కే హస్తయుగంబిడి సమ్మదాశ్రువుల్
కనుఁగవ జారఁగా నెదుట కే గాఢతరంబగు భక్తి నున్న య
జ్జనకునిఁ జూచి యిట్లనియె కే చారుసుధామధురోక్తుల జగ
జ్జనపుఁ డపాంగరంగ దధి కే సమ్యగపార గృపారసంబునన్. 179

జనకునకు శివుఁడు ప్రత్యక్షమై వరము లిచ్చుట

ఉ. ఓయి! నరేంద్రచంద్ర! భువ కే నొన్నత తావకభక్తి సాత్వికా
మేయనయాదికంబునకు కే మెచ్చితి నిచ్చెద నిచ్చతోడ నెం
తే యఖిలేప్సితార్థము ల కే నేకమొసంగఁగ వేడుకయ్యె మా
కీయెడ నీకటంచు పర కే మేశ్వరుఁ డానతి నియ్య నావుఁడున్. 180

వ. సవినయ భక్త్యానందలబు హృదయంబు నందుఁ గండళింప నానంద
బిందు సందోహంబు కందామరలం దిగఁజార ముకుళితకరార
విందుండై జనకుం డిట్లనియె— 181

ఉ. ఓ మహితానుభావ! భవ కే దుజ్జ్వల సత్కరుణాకటాక్షవీ
క్షామధురామలామృత ర కే సం బిసుమంతయు సోకినంత సు
గ్రామసమాన వై భవప కే దంబును బొందితి నింక నెక్కటే
నామది బాయకున్నది వి కే నంగ నెనర్చెద నాలకింపవే. 182

గీ. పరమ కల్యాణ సహిత సం కే పత్కళా ని
ధానమై తగునట్టి సం కే తానమును భ
వత్పదాంబుజయుగళ నే కే వాపరత్వ
మనిశ మిమ్మన నప్పుడ కే య్యధిపునకును. 183

చ. నరవర మత్ప్రదేప్సిత మ కే నర్ఘ్యము గైకొని దీని నీవు నీ
పురి నరుదెంచి సుస్థిరత కే భూపరిపాలన నేయుచున్న యం
చరుముగ నుండు బొమ్మనుచు ♦ నప్పరమేశ్వరుఁ డానతిచ్చె య
చ్చెరువుగ విచ్చుమొగ్గయిన కే చిత్తముతోడ ధరాధినాథుఁడున్.

చ. తన భక్తితోడ గూడి విబు కే ధ ప్రకరంబులు మేలు మేలనన్
మనమున నమ్మహేశు మహి కే మంబులు మాటికి దూటికెన్నుచున్

ఘనత దలిర్పఁగా సఫల కే కాముఁడు నై జనుదెంచె నాతఁడున్.
దన నిజరాజధానికి ము కే దంబున పాండవరాజ నందనా. 185

వ॥ తదనంతర కథావిధానం బెట్లని యడుగుటయు.

— ఆశ్వాసాంతము. —

మ॥ తపనీయాచల ధీరసద్గుణగుణా ♦ ధారాసుధారాశి శో
బిపరార్థ్యాయతకీర్తి వార యహితా ♦ భీలావలేపాధికా
భ్యపహృద్ధైర్య్యగ సారసారసదళా ♦ శ్రీంఘ్రిద్వయీ పంకజై
కపదానంద రసప్రపూర్ణ హృదయా ♦ కందాళగోత్రోద్భవా.

కం. సుకవివర నికర శుకకుల
సకలేష్ట ఫలప్రధాన ! శతమఖసాలా
వికట పరిపంథిభటలో
క కవి ఘటనసార ఘోర ! కరకరవాలా. 188

మాలినీవృత్తము.

నిరుపమిత విలాసా ! నిత్యలక్ష్మీ నివాసా
సరస సుకవిగేయా ! సాధువిద్వద్విధేయా
విరచిత శుభయూథా ! విష్ణుసేవానుమేధా
పరమగుణసమేతా ! పాపరాయానుజాతా. 189

గద్యము.

ఇది శ్రీ శివరామేశానుగ్రహపాత్ర భారద్వాజసగోత్ర
పవిత్ర కాళ్లకూరి సూరకవిపుత్ర, కించిదాంధ్ర
కవితావిధేయ గౌరీకాంత నామధేయ
ప్రణీతమయిన ధర్మనందనవిలాసం
బను ప్రబంధంబు నందు
ప్రథమాశ్వాసము.
శ్రీ శివరామేశ్వరార్పణమస్తు.

శ్రీరస్తు — శుభమస్తు

ధర్మనందన విలాసము

ద్వితీయాశ్వాసము

క. శ్రీకామరాయకుల ర

త్నాకర భవరాజ పాప ♦ యానుజ పుణ్య
శ్లోక ఘనదాన ధారా
ద్రీకృత దిగ్గజనికాయ ♦ శ్రీ గురురాయా. 1

వ. అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 2

ఆ. అట్లు సఫలకాముఁ ♦ డై జనకావనీ
జాని తెనదు రాజ ♦ ధానిఁ జేరి
సకల జనులుఁ గొలువ ♦ సామ్రాజ్యవంతుఁడై
సుఖము బడయుచుండె ♦ సఖియతోడ. 3

వ. తదనంతరంబ—

క. ఆరాజేంద్రుని యువతి ము
న్నోరమకుఁ నెల మసలె వి ♦ నూతనమై క్రొం
కాఁఱు మెఱుఁగు లోనై వెలుఁ
గారెడి కాదంబినీ మ ♦ హత్వము దోపఁ. 5

సీ. ఒడలు నీర్వట్టి నే ♦ న్నడ లల సటమించె
నడుము బయల్పడే ♦ తొడవు లిరికె
వళులు హరించె కో ♦ ర్కెలు మించె చన్ను ము
క్కులు నలుపయ్యె చె ♦ క్కులు వెలసెను
చిట్టెముల్ఁ దొట్టెను ♦ రెట్టించెఁ దెల్పు క
న్నుల నోకి లింతలు ♦ బలువుకొనియె

కును కెక్కఁడయ్యెను గ దినమన్న రుచియయ్యె
దినమన్న మనుకార్మ్య గ మనుసరించె,

గీ. సఖులు ముచ్చటవినఁ జెప్ప గ సైపడయ్యె
నూరుపులు మిక్కిలయ్యె నో గ రూరసాగె
నాఁడునాఁటికి కొంతకొం గ త గననయ్యె
గర్భ చిహ్నము లా నుధా గ కరముఖికిని 8

గీ. నెల లొకటిరెండు దప్పిన గ డెలిసి ఘన త
పో ధనులఁ చేతఁ జేయించె గ పుంసవనము
రాజచంద్రుండు తన మనో గ రమయనంగ
దగు మనోరమ కధిక మో గ దంబుతోఁడ. 2

క. శ్రీమంతుఁడైన భూ భృ
త్స్వామి యెనిమిదవనెల బ్ర గ సన్నద్విజవా
క్సామాన్యముతో గర్భ
క్షేమంబునకై రచించె గ సీమంతంబున్. 8

క. నవమాసము లిట్లత్యు
త్సవముగఁ గడతేర ప్రసవ ♦ సమయం బైనన్.
వివరింపదు జవరాలవు
నవు నంచున్ వృద్ధ మహిళ ♦ లరుదెంచి తగన్. 9

సీ. పాలన్న మిడి పైడి ♦ పళ్లెంబుతోఁ దెచ్చి
కొను కొను మని యొక్క ♦ కొమ్మ యొసఁగె
తిన శక్యమా నేనుఁ ♦ దినిపించెద నటంచు
గొబ్బున నొక లత ♦ కూనఁ గనియె
గడియసే పోరిచి ♦ కబళంబుఁ దినఁబెట్టె
వద్దనఁగా నొక్క ♦ ముద్దుగుమ్మ
ఱుడియకు మమ్మ స్త్రీ ♦ జన్మమే కష్ట సం
బారంబనియె నొక ♦ కీరవాణి

గీ. ఇరు గడలఁ జూచు కలకంఠ ♦ లెల్ల దొడ్డ
గండమిది తప్పు టధిక భా ♦ గ్యం బటంచు
బలికి యిలవేల్పులకు వేలు ♦ పులకు మీదుఁ
గట్టఁజేసిరి భూధరా ♦ గ్రణికిఁ దెలిపి. 10

క. కొందఱు ప్రియాళులటఁ జని
కొందల పడు భూధరేంద్రు ♦ గూరిచి పలుకన్
మందుల సుఖప్రసవమును
బొందించ నెసంగ రాగ ♦ మునఁ బిలిపింపన్. 11

గీ. విప్రవరు లేగుదెంచి భూ ♦ భృద్వ్యరేణ్య
జనుపు గొనుచు నారణ్య ని ♦ స్వన మొనర్ప
బడసె సౌఖ్యప్రసూతి య ♦ ప్పుడఁతి మిన్న
యమల తరమైన శుభలగ్న ♦ సమయమునను. 12

జనకునికి కళావతి పుట్టుట

శా. ఆ రాజేంద్రునకున్ మనోరమకుఁ గ ♦ న్యారత్నమున్ గల్గె శృం
గారాకారిణి సత్కళాభరణి రం ♦ గచ్చంచలావల్లి బం
గారంపుంజిగిమ్రోడు నూత్నశశిరే ♦ ఖాలక్ష్మి శీతాద్రికిన్
గౌరీదేవత పద్మినీ వరునకున్ ♦ గాళింది చందంబునన్. 13

ఉ. ఆ రుచిరాంగి బుట్టు సమ ♦ యంబున దివ్యవధూటులాడి రం
భోరుహబాంధవాది ఖగ ♦ ముల్ విలసిల్లె వెలంగె దేవతా
భేరులు మ్రోసె వార్నిధులు ♦ పెంపుఁ గనన్ జిరుగాలి వీచె మం
చారలతాంతవృష్టి వసు ♦ ధార రమందిర భూమిపైఁ దగన్. 14

క. అనలుఁడుఁ బ్రబడిణార్చులఁ
దనరెఁగల జంతుకోటి ♦ తతసంభ్రమ సం
జనకస్వము లొనర్చెను
మునులు నుతించిరి ప్రమోద ♦ ముఖగడలు కొనఁ. 15

ఉ. అంతట నమ్మహీధర సు ♦ లాగ్రణి సంతస మంది పార్వతీ
కాంత కృపారసంబునను ♦ గల్గిన సంతతి కుత్సవంబుగా

ప్రాంత సమాగ తద్విజకు ర లాళికి నిష్టఫలోపలబ్ధి న
త్యంత ముదంబు నించి సమ ర యంబునఁ జేసెను జాతకర్మముల్.

శా. జాతాశౌచ దినంబులెల్లఁ జనిన ర సర్వంసహా భృధ్వరే
ణ్యాతి ప్రీతిగుఱించి సంచరితపు ర ణ్యాహంబు మీరెఁ ద్విజ
వ్రాతోద్దీప కలస్వనోప భరిత ర బ్రహ్మాండ 1 పూర్ణేయశో
శ్వేతాదృష్టున శోభనావహమ ఖం ర బేకాదశాహంబునన్. 17

క. దానిఁ గళావతియని యభి
ధానంబున రాజసన్నిధానస్థులు చం
ద్రానూన కళావంతుని
వైన మహాభిఖ్య యతని ర కాత్మార్థముగాన్. 18

19

వ. అంత.

గీ. వేడుకలతోఁడ వాడల ఱ వాడలఁగల
చేడియలుగూడి ఱ మేల్వైడి మేడలోన
జిలుకపని తొట్లలోపల ఱ జేర్చి జోల
బాడి రాలింప నిరుగేలఁ ఱ బట్టిపట్టి. 20

క. నెలతుకలుఁ గూడుకొని చి
న్నెల వెన్నెల రేలు పాలు ఱ నే తులతోగి
న్నెలఁ బువ్వలుఁ దినిపింతురు
నెలఁబాలునిఁ జూపి రాచ ఱ నెలకూనకొగిన్ 21

చ. కలికులతోఁడ నేస్తములు ఱ గట్టిన గుజ్జన గూళ్లువండి విం
దులకును బిల్చుఁదీగెలకు ఱ దోహదముల్ సవరించి పల్కఁ జి
ల్కలకు వివంచిమీటి కుల ఱ గానము నేరుపు వియ్యమందఁగా
దలఁచును బొమ్మపెండి లిలు ఱ దప్పక సేయుచు నాఁడు నాఁటికిన్.

కళావతీ వర్ణన

వ. ఇవ్విధమ్మున దినదినప్రవర్ధమానినియైన మానినీమణికి సభినవ
యౌవనారంభం బైన— 23

---

1. "గేహంబు పూర్వేతాదృ అని పాఠాంతరము—

సీ. అమ్మహారామోత్త ♦ మమ్మున కధరస
తక్కర తరల కిసలయ ♦ స్ఫురణమించె
రద నఖ కుంద కో ♦ రకములు దనరె నా
భియును నా పొన్న సం ♦ పెగలు విరిసె
కరములన్ గ్రొవ్వారి ♦ సరములుఁ దూగాడ
కమ్మన మెయిదీగ ♦ జిమ్మసాగె
భుజములు శోభావి ♦ భూతి వుప్పొడి గప్పె
పలుకులం దేనియ ♦ లొలుకుచుండె

గీ. కుచ లకుచములు మడమల ♦ రుచిరవట ఫ
లములు పండెను సెఱులను ♦ భ్రమరకములు
గుంపుకొనె కంఠరవ పిక ♦ ఘోషమెసఁగ
జవ్వనంబున 1బొంగు నా ♦ సమయ మందు. 24

సీ. నలినాక్షి వేణి ఘ । నశ్రేణి వదనంబు
చంద్రబింబప్ర భా । పదనము శ్మృతు
లభినవాకృతులు జా । పాధరం బధరంబు
కరములు కమ్మ క్రొ । వ్వారి సరములు
కుచములు ఫలితల । కుచములు నూగారు
నల్లచీమలబా ర । నంతము నడు
మిల కటిస్థలము మ । దేభకరము లూరు
వులు మకరములు జం । ఘలు మడమలు

గీ. వటఫలంబు లుభులు లును । ప్రదములు నఖ
రములు తారక లనగ గం । ధము కపురము
గమనము మరాళ్ల గమనంబు ♦ కాంతిహైమ
మంగము శిరీష పే శలం । బౌర సతికి. 25

చ. పొలతుక కొప్పుతోసవతుఁ । బోలఁగజాలక రాహువా మహా
బిలమున వార్షికాబ్దమతి । భీతి దిగంతములందు బర్వి కొం

---

1. " గుసుమరుతు " అని పాఠాంతరము.

డల వనవాటి తుమ్మెదల । గాంచు నదీనద పుష్క-రాంతర
స్థలములఁజేరె చీఁకటుల । సాయనబోలును నిల్చియుండినన్. 26

గీ. సరససౌందర్య లా వణ్య । సరసి నుద్భ
వంబయిన పద్మ మన వద । నంబు మీరె
నమరు లేదరగల పోల్క- । బొమలు బేడి
సలవిధంబున దనరె గ । న్నులు సతికిని. 27

గీ. కర్మశుష్క-ళికలన వాం । కప్రభావి
భూతి దనరారిను శ్రీ వి । భూతి మించె
మగువ చెక్క-లు నెసలిందు । మండల ము త్రి
ఖండములు జేసుకొన్నట్లు । గాఁదనర్చె. 28

గీ. రమణిలోచన ఖంజ రీ । టముల దీము
వీలుగను యువతీ మనో । మృగచయంబు
నీక్షణాస్త్రనులం గ్రుమ్మ । నిరుగరముల
నెత్తు మరువింటి కొమలంబు । జేక్షుబొమలు. 29

క. చిరుదరగల చందంబున
మరుని పతాకల విధమున । మంజుల లతికా
స్ఫురణను గురువిందా ధర
కిరవొందుఁ భ్రూయుగంబు । నెంచఁగ నధిపా. 29

సీ. కోరికఁ డాయుచ । కోరకంబులకును
విరిజూవు వెన్నెల । విందువెట్టె
దళమెత్తుకొని వచ్చు । విలసిత్కైరవం
బుల నీటిలోపల । మునుఁగఁ జేసె
ఱెక్క-లకోవుల । నిక్కు- కాటుకపిట్ట
లను వననాటుల । మఱి నెనర్చె
దినదినాభ్యుదయంబు । గని నూఱులే మొనల్
గదియించు తమ్ముల । నమల నదిమె,

గీ. కాకయుండిన సమమెన్న కే గా తరంబె
చేరలను గొల్వఁదగి కడకే చేవులంటి
నల్పు జెప్పల కడలలో కే దెల్పఁ గల్గి
చెన్నుఁగల వన్నెలాడి వా కే ల్గన్నులకును 30

చ. మిలమిలలాడు తుమ్మెదగ కే మింగికురించి ప్రసూనధన్వి క్రొం
జిలుకలకుఁ మొనల్ గొలిపి కే చిన్నియొయ్యారపు లేడికందుల
పులఁగొనఁ జేసె నిండయిన కే పున్నమవెన్నెల చెన్నుదన్నియ
న్నులగమి మిన్న చూపుల మ కే నోహరవృత్తిఁ జరించు నేర్పునఁ.

చ. వనతరు జాతమందు వెలి కే వడ్డది గంధ ఫలిగ్రుమంబు క్రొ
న్నన మరునారిచే మును గ కే నంబడ దుశ్శకునంబటన్న నిం
దనుఁగొనె నువ్వులార్ద్ర సవ కే తండ మదెంతని రోటకీలు వే
సిన గతి నాసభాసిలు వ కేళీకృత పట్పద శోభనాకృతిఁ 31

గీ. చానకంఠరవంబుతో కే పవతురాఖి
పిక ని కాయంబు పరభృతా కే భి ద వహించి
జేసి మధుసేవకాకలి కే చెలువుఁజూపె
గాక పదసంగతినిఁ బొంద ! గాబనేమి. 32

గీ. పలుకుఁ బలుకును తేనియ ! జిలుకు చిలుక
బోధలను పెంచి పదపద్య ! ములను నేర్పు
నేర్పుకొనునంచు దాచిన ! నెలవెరింగి
యాణు లందిచ్చిన విపంచి ! మేళమించి. 33

గీ. పలువరుస దాడిబీజమ ! పద్మరాగ
శకలముల మొదటనేగెల్చి కే సవతువచ్చు
ముత్తెముల మల్లెమొగ్గలకేజొత్తడంచి
తుదనుమగరాలమూలల ♦ నెదుగఁజేసె, 34

క. చిరునగవు తేతవెన్నెల
నరమురిగాఁ జేయు కవుర ! మాళుల మీఁదన్

విరజల్లినట్లుఁ దోచును
వరవర్ణినిఁ బొగడఁదరమె ? వసుధాధీశా. 35

సీ. స్మిత సుధాబిందు న । మృతమూటచేత న
య్యమృతంపు ఘటికయం । చనఁగసచ్చు
నతులారుణామూల్య । గతి రంజిలుటఁజేసి
పద్మరాగంబని । పలుక వచ్చు
మహిత మార్వతగుణో । ద్వాహనమై యుండుట
చిగురుటాకనుచు వ । ించవచ్చు
తాంబూల రసకోష్ఠ । తాశుష్క-మగుటచే
విద్రుమంబనుచు భా । వించవచ్చు

గీ. కఠినతాళాణ కర్ణా । కార భేద
ఖండనల నెందకున్న । నఖండమహిమ
దనరిఘున మాధురీ దురం । ధరత నమరు
నళిన పత్రాయతాక్షి దం ? తచ్ఛదంబు. 26

క. కమనీయ తాళబీజ
క్రమమున గొమ్మ చుబుకమ్ము ♦ కంఠమశంఖ
క్రము కము లెదరిన దరమిడి
నమలబరచె నాకులపడి ♦ నరకులనాథా. 37

క. విధివరమున తమిలోఁగొని
యధరారుణ బింబమునకు ♦ నధరగతి సదా
పృథగాత్మ నిలుచు కవికవ
విధమున కుచయుగము దనరు ♦ విమలాననకున్. 38

సీ. తామరమొగ్గల ♦ తో మొనల్ పచరించి
పువ్వుబంతులఁజూచి ♦ నవ్వినవ్వి
మారెడుబళ్ళ ర ♦ మ్యంబెల్ల విదళించి
గజనిమ్మపళ్ల పొం ♦ కము వహించి

తాళఫలైక వృ ♦ త్తత యెంతయనిరోసి
కిన్నెరకాయల । చెన్నడంచి
మొలక బంగారు కుం ♦ డలకు వన్నెలు దిద్ది
కుంభి కుంభస్థిత గై గుంటుపరచి 38

గీ. వైలిశృంగకఠితను ♦ గేలిజేసి
వలుదలయి వట్రువలపైన ♦ నలువుగలిగి
యెదను నిండారి యెడమీక ♦ యించుకేని
గుబ్బెతలమిన్న సిబ్బెంపు ♦ గుబ్బలమరు. 39

క. క్రొన్ననతో మాలికలను
తిన్నన పూలతల తూళ్ల । ♦ దెగ డిన భంగిన్
కన్నియకు బావు లమరును
వెన్నరిటాకువలెఁదోచు । వీక్షింపంగన్ 40

ఆ. పొక్కిలనెడి పొన్న ♦ పువ్వులోపలనుండి
తను లతాస్తన ప్ర ♦ ధాన సూన
గుబ్బములకుజేరు ♦ కొనుతేఁటి పిల్లల
చాలనంగ నాఁగు ♦ బాలకలరు. 41

గీ. పరసులనుమంజి పున్నాగ ♦ సముదయమును
పణతి పొక్కిలి భ్రమపాలు ♦ బరుపకున్నె
కుంభిపై నెక్కి ద్వీపముల్ । గొని యరుల జ
యింపరే రట్టి సంపత్స ♦ మృద్ధితరిని. 42

గీ. కొదమతుమ్మెద చాల్ మృగ ♦ మదము శక్ర
నీలములు నల్లచీమల ♦ చాలు ఫణియు
దనరు నుపమానముగ వాని ♦ కధికమాట
నాఁటినిడి పేరుగల్గిరో ♦ మావళికిని. 43

క. కడుపు వటదళము నెన్నఁ
నడుము విలాసంబహీయ ♦ నంతము పొగడఁ

జడలుగలుగు వనవాసికి
పిడికిట గొనుటకును గాను ♦ పింపక యునికిఁ. 44

గీ. కరభకంబులు గరతల ♪ గతములయ్యె
నరటికంబంబు లెదురేగి ♪ పొరలఁజొచ్చె
కరికరము లొంగి కంపింప ♪ గాఁదొడంగె
చేడె నిద్దంపుఁ దొడలతో ♪ నీడుగాక. 45

గీ. తరుణి జంఘాభ్యుదయము చి ♪ త్రంబుగాదె
కాహళులు మొఱియఁగ పొరల్ ♪ గట్టిమహిమ
కరములను బట్టి వరశాలి ♪ గర్భజయము
గాంచె మొదలూడ్చి ఘనశరా ♪ ఘముల ముంచె. 46

ఆ. ధనదు ప్రోలి కొకటి ♦ ధరక్రింది కొక్కటి
బారినిల్చె గచ్ఛ ♦ పమ్ములట్లు
గాకయున్నతులయె ♦ కాంత మీగాళ్లకు
మఱిపండు లీడె ♦ మడమలకును. 47

ఆ

క. తోరంపు ముత్తియములకుఁ
దారకలకు చవులొసంగు ♦ తరుణి నఖంబుల్
నీరజ ఝషధరరేఖా
కారకరాంగుళులు పెసర ♦ గాయలు పొగడఁ. 48

చ. పసిడి శలాక పుష్పలత ♦ భాసుర చంచల చంచలాక్షి మే
ని సొగసు మార్దవంబు బుర ♦ ణించు శిరీషసుమంబుతోడ సా
రస నవ పాటలంబులను ♦ రాజిత చందన చంపకంబులఁ
గసరు వధూశరీర భవ ♦ గంధము సద్మనసార సంపదఁ. 49

గీ. కరిణికిని మందయానమే ♦ కరణిఁగల్గు
వడిబడుటఁగాక హరి మధ్య ♦ నడకగన్న
హంసమెటు తుల పాదాంగ ♦ రాభిధాన
మొంది యడుగుల పైఁబడ ♦ కుండెనేని 50

సీ. గోళ్లము త్తియము లం ♦ ఘులు కమలము లు జం
ఘులు దాన వ్రూరువుల్ ♦ కరభగము లు
వెన్నరటాకు నా ♦ భి సరోవరం భారు
దర్వీకరంబు ము ♦ త్తరులు తరగ
లరిచేయి కడుపు పై ♦ సర బండు వ్రేళ్లు హా
సము లు తామరతూళు ♦ సనము లమరు
బంతులు కంఠ మ ♦ జ్జము మోవి చికురాకు
చెక్కుటద్దంబులు ♦ ముక్కు గంధ

గీ. ఫలి పలుకు చిలుక కన్నులు ♦ త్పలము వీఁకు
చంచల కనుబొమలు విల్లు ♦ శ్రవణము లన
వాక్కృతులు మోము మురుర బిం ♦ బాంచితంబు
కొప్పు బర్హంబు మైఁదీగె ♦ కోమలికిని. 51

ఉ. ఆముకు రాస్య యూ వెలఁదిరే యూ తరుణీమణి యూ మిటారి యూ
భామిని యూ సుధామధుర ♦ భాషిణి యూకలహంస యూనయూ
తామరసాక్షియూ కుసుమి ♦ తవ్రతతి ప్రతిమానగాత్రియూ
కోమలి బొల్చెనిల్చు మెఱుఁ గోయన నిండిన జవ్వనంబునన్. 52

53

వ. అంత –

–♦ నారదుఁడు జనకుని యాస్థానంబున కు వచ్చుట. ♦ –

సీ. మిన్నేటినిండ నిం ♦ పిన సుధారసతుల్య
జలముతో మణికమం ♦ డలముతోడ
స్వరయు క్తముగ రమే ♦ శ్వరుని గానము సేయు
వీణెతోఁ దగు వామ ♦ పాణితోడ
శ్వేతోర్ధ్వపుండ్ర లాం ♦ ఛితము లై తగు నంగ
కములలో బాసవా ♦ ల్గములతోడ
నుదయారుణప్రభా ♦ స్పద జటామకుట ధీ
ధితులతో కావిధో ♦ వతులతోడ

గీ. దక్షిణకరస్థమగు త్రిదం ♦ డంబుతోడ
నధిక సాత్వికరుచి విగ్ర ♦ హంబుతోడ
సరణి వినమితులగు వియ ♦ చ్చరులతోడ
జాళువా తమ్మివూసల ♦ సరులతోడ. 54

ఉ. తామరసాపుఁడేల వసు ♦ ధాస్థలికాగతుఁడయ్యె నంచు వి
భ్రాంమితచిత్తులై జనులు ♦ బల్మరు మెచ్చుచు జూచుచుండ దే
హామలదీ పితోడ కల ♦ హాశనుఁ డుద్భమునుంచి వచ్చె ను
త్తామగృహాభిశోభి మిథి ♦ లాధరణీధవధామ సీమకున్. 55

వ. ఇట్లు వచ్చిన బ్రహ్మపుత్రునిం గాంచి జనకభూజాని సతియునుం దాను నెదురొక్కొని యభివందనంబు లొనర్చి, యర్ఘ్యపాద్యాది విధులం బూజించి, యనర్ఘ్యమణిమయ సింహాసనోపవిష్టుంగావించి, దన కూతురను రావించి యమ్మహానుభావునకు మ్రొక్కించి, తదీయానుజ్ఞల గాంచి, యుచితాసనంబున నధిష్ఠించి, కరకమలంబులు ముకుళించి వినయానందంబు లంతరంగమ్ములం దురంగ లించఁగా నిట్లనియె. 56

క. మానీశ్వర మీ రాకడ
చే నేము గృతార్థతం భ జించితి మిట్లున్
శ్రీ నెరయుచును బవిత్రం
బై నెమ్మిన్ మెఱయుచుండె ; నతులిత మహిమన్. 57

వ. అదియునుంగాక దేవా! మహాత్ములరాక యమోఘకల్యాణ కారణంబని పెద్దలంద్రుఁ గావున భవదాగమంబత్యంత శోభాప్రధాన మహిమాభిరామంబని వినుతించుచున్న యన్నరేంద్రునకు మానీంద్రుండు రాజచంద్రా! నీ గుణంబులు సన్మార్గసేవితంబులు, సర్వసులభంబులు గాన, నీ ప్రాభవంబు లెఱుంగ, నితరుల కసాధ్యంబులు. తొల్లి మీ వంశకర్తయగు నిమినామధేయుండు పరమ భాగవతోత్తములకు తత్వమార్గంబులుఁ దెలిపె. నతని మహిమా

విభూతులు వక్కాణించ నగణితంబులు. తద్వంశోద్ధారకుఁడ
వగు నీవు, నట్ల పరమనీతికళాకుశలుండ వని పలుకునెడ కేళికా
వ్యాజంబున సెలవిమ్మని పునర్నమస్కారం బొనరించి, ముకుళిత
కరారవిందయైయున్న యక్కన్నియంగాంచి, వై దేహుని ముఖం
బాలోకించి, ముఖంబునం జిఱునవ్వులయ నిట్లనియె. 58

క. దీవించి దేవముని తన
భావంబు గ్రహించి వంశ ♦ పావని యిది కా
లీవర పరమున నీగ
ర్భావాసంజనిత యయ్యె ♦ నతినయవతివై. 59

నారదుఁడు ధర్మరాజునకుఁ గళావతి నిమ్మనుట.

గీ. దీని భారతవంశ ప్ర ♦ దీపకుఁడగు
ధర్మనందనునకును సుం ♦ దరిగఁజేయఁ
బుత్రికను గన్న భాగ్య మ ♦ బ్బును నిజంబు
నీకు నతఁ డల్లుఁ డగునని ♦ ప్రాకటముగ. 60

క. జత బంగారంబుసకున్
రతనమ్మదిగాన జనక ♦ రాజేంద్ర శుభ
స్థితినుండు పోయివచ్చెద
సతతంబని పలికి మాని ♦ జనియె నిజేచ్ఛన్. 61

క. చని కౌంతేయాగ్రజునకు
జనకక్షితినాథు తనయ ♦ సౌందర్యము త
జ్జనన ప్రకార మంతయు
వినిపించి విరించి కొడుకు వేడుకఁ బలికెన్. 62

క. కన్నియల ముజ్జగంబుల
గన్నాఁడ విదేహరాజు♦కన్న తనయ బో
లన్నేగ రింతి సొగసుల
గున్న సుమీ భరతవంశ ♦ కుంజర మించే. 63

చ. తళుకు మొగంబులాగు కను ♦ దమ్ముల బాగు గళంబుతీరుచే
తులహావణూరు చన్నుగవ ♦ తోరము మేని నిగారముఁ గటి
సలము వెడల్పు లేనడుము ♦ స్వల్పము వేల్లతనర్పు పలుఁ తే
నెల గతి నేర్పుగల్గు తరు ♦ ణిఁ ధరణీస్థలిఁ జూడ మెన్నఁడుఁ. 64

సీ. దాని పెన్నెఱిఁ గొప్పు ♦ దాని నవ్వు మొగంబు
దాని నుంజెక్కు ట ♦ ద్దములు దాని
ముద్దు మాటలు దాని ♦ మురవైన వాతెఱ
దాని విశాల సాం ♦ దర్యతిరము
లైన వాల్గన్నులు ♦ దాని మిటారంపు
చూపులు దాని మం ♦ జులకరములు
దాని చన్బంతులు ♦ దాని సన్నపుఁ గౌను
దాని బల్ పిరుఁదులు ♦ దాని యంద

గీ. మైన తొడలును దాని రొమ్ము ♦ యూరఁపు నడ
దాని మేలి కడాని జి ♦ గాని గార
మైన మేనును దాని సొ ♦ యగము గనిన
వేయు నేటికి యతివైన ♦ విధముఁ జెపఁడొ. 65

ఉ. నీటు నెయూరఁపు న్నడలు ♦ నీటును వేగుపాటు గబ్బిచ
న్గ్రోటు కటీనటత్ కుటిల ♦ కుంతల పాశపు వ్రేటు సోఁక కఁ
గాటుకఁగీటు నెమ్మొయి చొ కాటఁపుపూటి విలాస కోటికిఁ
పాటలగంధి పాపటయు ♦ బాట సుమీ మరునాట పాటకుఁ. 66

వ. అని వలఁపుఁ గొలుపం బలికి కలహాసనుండు కురుకులపతిం దీవించి
తదనుజ వడసి యెందేనియుం జనియె నంతఁ. 67

ఇ

ఉ. నారదు మాట వీనులను ♦ నాటిన నాఁటగ నవ్వధూటిలోఁ
గూరిన మోహభారమున ♦ కోరిక లీరికలెత్త రేపు మా
పారని తాపమోర్వక ప్రి ♦ యాళులతో మరుమాటలాడకే
చేరిక మాని వేదురను ♦ జెందిన చందముగా వసింపుచుఁ.

నారద వృత్తాంతంబు విని కళావతి మోహభ్రాంత యగుట

చ. నరపతి రూపు చిత్తరువు ♦ నఁ లిఖియించి తదీయదర్శనం
బరుదుగఁజేయు కీరముల ♦ కాతని సద్గుణ గౌరవంబు లే
ల్పరచుచు సారెసారె పద ♦ పద్యము లగ్గిలినేర్పు వీణెచే
భరతకులాధినాయకుని ♦ బల్మరు బాడు రహస్య వేళలన్. 69

వ. మఱియును. 70

సీ. అలికభాగంబున ♦ తిలకంబు దిద్దుచో
సుతతిచే ముకురంబు ♦ చూచుకొనదు
విరుల దండలు తన ♦ వ్రేనలి దురుముచో
నలకల దువ్వు కో ♦ దందముగను
నగలుంచు కొమ్మని ♦ ననుదాల్చు పన్నీట
జలకంబులాడన ♦ సహ్యమందు
ఆరగింపుము కూడుఁ ♦ గూరలంచనినను
సగపడకసిగాటు ♦ లుగ భుజించు

గీ॥ కనకపంజర శుకశారి ♦ కలకు మించి
పద్యములుఁ జెప్పు మనమార ♦ బలుకకుండు
వీణెగొని గానమొనరింప ♦ వేయటన్న
భ్రాంతిపడి తంతి విడి ♦ గోటఁబయలు మీటు. 71

చ. తలఁపు వచింప దెవ్వరికి ♦ తత్త్వరమందక నిమ్మళించు లో
గులుకుచునుండ దానిపలు ♦ కుల్వినదాకలి కన్నపానముల్
దలఁచదు; పువ్వుఁదీగెలను ♦ దాపులు గొల్పను నీరుబోయ దం
కిలి యొనరించి మారుఁడెద ♦ గేదఁగి జేకునమెవ్వఁజేయగన్. 72

—♦ యోగానందుని ధర్మజునొద్దకు బంపుట ♦—

శా. ఆలో నెక్క సఖీలలామము తదీ ♦ యంబైన మోహంబుదా
నాలోచించి రహస్య కృత్యముగ కా ♦ ర్యం బర్థిగావించు వా
చాలుక గౌతమపౌత్రు రాబనిచి హ ♦ స్తద్వంద్వమిష్టాప్తిగా
మాళిక్‌దాలిచిపల్కె నీ గతి వచో ♦ మాధుర్యధుర్యంబుగన్. 73

గీ. ధరణిదేవ! శతానంద ♦ తనయుఁడవగు
నీవు మిక్కిలిఁగూర్తువు ♦ నృపతనయకు
గాన నెక్కడ నెవ్వారు ♦ గానకుండ
నరుగవలయు నింద్ర ప్రస్థ ♦ పురమునకును. 74

వ. చని యంచు ధర్మనందనుని సవినయంబునంగని. 75

ఆ. తనివిలేని వేళ ♦ చనువొసంగనివేళ
తినకయున్న వేళఁ ♦ గునుకువేళ
ధనము చెడినవేళ ♦ తప్పులెంచెడివేళ
మనవిఁ జెప్పరాదు ♦ మనుజపతికి. 76

గీ. కుడిచి శ్రమమార వీడెంబు ♦ గొనెడివేళ
వాసనాద్రవ్యములు మేన ♦ బూసి కొలువు
నందు విరిఁదోఁట నానంద ♦ మందువేళ
చనువుతోఁ జెప్పుమనవి రా ♦ జన్యనకును. 77

క. భరతకులోత్తముఁడు స్వయం
వరమున కేతెంచి వేగ ♦ నై దేహసుతక్
పరిణయమగు మని తన్మతి
పరిపాకముఁదెలిసి కార్య ♦ పరుపుము విప్రా. 78

ఉ. నావిని కట్నకానుకలు ♦ నల్లడలండి పురోహితోర్వరా
దేవుఁడు వారివీక్షకొని ♦ తీవ్రముగాజని యొక్కఁడా పృథా
దేవి కుమారుఁగాంచి తగఁ ♦ దీవనలిచ్చి వసించి తత్కృతా
ధ్వావళిఁగాంచి విష్టరము ♦ నందువసించిన నాతఁడిట్లనున్. 79

ఉ. ఏ యెడనుండి నే యెడకు ♦ నేగుచు నీ యెడ కేగుఁదెంచినా
రో! యవనీసుపర్వ భవ ♦ దుర్వారనేలు నృపుండు ధర్మసం
ధాయకుఁడే, ప్రజల్ సుఖులె, ♦ ధారుణిపండునె చెట్లునిత్యముల్
బూయుచు కాయుచున్నెయుడి♦పోవక గోవులు పాల్లొసంగునే. 80

శతానంద సుతుండు గళావతీవృత్తాంతంబు ధర్మతనయునకుఁ జెప్పుట

వ. నావుఁడు శతానందుని సుతుండైన యోగానందుం డిట్లను, దేవా!
విదేహదేశంబునకు నాయకీరత్నంబైన మిథిలాపురంబు గలదు.

సీ. ఆ రాజధానికి ♦ నాధిపత్యము సేయు
సకల ధాత్రీజన ♦ జనకుఁ డగుచు
జనకుండు విజ్ఞాన ♦ ననకుండు, కలనైన
వినకుండు పిశునుని ♦ విన్నపంబు
గనకుండు పరకాంత ♦ లను గడచూపుల
ననకుండు కడనాలు ♦ క నన్యతంబు
గొనకుండు నిల తన ♦ కోరుగాని ధనంబు
జనకుండు నన్యాయ ♦ సరణి నెపుడు
గీ. తాను ముందు వినకుండుమి ♦ త్రతతి విడచి
యగ్రమున నుండు సంగ్రామ ♦ మావహిలిన
వెనక వెనకుండు కొలదొర ♦ కొనెడుచోట
తనివి ననకుండు హరిపద ♦ ధ్యాననిరతి. 82

క. అతనికి సిశ్వర వరమున
సుత గలిగెను రతిసమాన ♦ శోభిత గాత్రాం
చిత సుగుణాశ్చతురతచే
చతురబ్ధి పరీతభూమి ♦ జనసన్నుతయై. 83

వ. మఱియును. 84

సీ. అళి సుధాంశు ధనుర్న ♦ వాదర్శనల పత్ర
కచముఖ భ్రూ కర్ణ ♦ గండనేత్ర
కనకాటకుండేకు ♦ కలకుదచంద్రికా
ఘ్రాణ దృగ్దంతోష్ఠ ♦ కంఠహాస
క్రముక చిసాద్రి ప ♦ ల్లవహారవల్లికా
గళబాహు కుచపాణి ♦ తల నభాంగి

స్నాతలావర్తాభ్ర ♦ కదళీభ కాహళ
కటినాభి మధ్యోరు ♦ కమల జంఘు
గీ. కలిత పాటలా చంచలా ♦ గంధకాంతి
సూన నవనీతకోమలా ♦ నూన మృదుల
భావసంభవ మోహనాం ♦ బకము ఠీవి
దనరు నయ్యింతి వర్ణింప ♦ దరమె యధిప. 85

ఉ. నీటు నెయారఫుల్ల నడలు ♦ నేటను లేనగుబాటు గుబ్బచ
న్నోటు కటీనటత్కటిల ♦ కుంతలపాశపు వ్రేటు సోగక
న్నాటుక గీటు నెమ్మొయి చూ ♦ కాటఁపుచూటు విలాసికోటికిక్
పాటలగంధి పాపిటయు ♦ బాటగదా మరునాట పాటకున్. 86

చ. జనకుఁడు కూతుఁ బెండిలికి ♦ చాటఁగలండు [స్వయంవరంబునం
దనువుగ గూడి బంధుల] స్వ♦యంవరవేళ వరింపరమ్మొ మా
జనకజ నాపుఁ డిష్టపడి ♦ సమ్మతివచ్చెదనంచుఁ బల్కఁగన్
విని మగుడన్ ద్విజుండు నృప ♦ వేగమె రాఁదగు జాగుసేయకన్.

శతానందసుతుండు మిథిలకు తిరిగి వచ్చుట

వ. అని విన్నవించి తదనుజ్ఞ గాంచి బహూకరంబుగా నింద్రప్రస్థ
పురంబు నిర్గమించి యథాసుఖగమనంబున నదీ నద పుర గ్రామ
తరు గిరి ప్రముఖంబులు దాటి మిథిలానగర మార్గంబువట్టి చను
దెంచు చుండె నంత. 88

సాయంకాల వర్ణనము

ఉ. జారె మరీచికల్ కువల ♦ షండము నిద్దురదీరె తమ్మి బెం
పారె రథాంగ యుగ్మమున ♦ కాపదగూరెను వారుణాశజ
జారె పతత్రిసంఘములు ♦ వ్యోమపథంబున బారె పంక్తులై
మీరె తమంబు తూర్పున శ ♦ మించె నినోష్ణము భూతలంబునన్. 89

[సంపాదకపూరితము]

క॥ సరసుల నుడికించితిరే
పరులకు మేలొసఁగి కువలయ♦పతి నణచియు స
త్వరి వృథుఁ డేతెంచె న
త్తరి భయమగు ననెఁబభంగి ♦ తపనుఁడు గ్రుంకన్. 90

క. యరలింగి బొడిచె నత్తరి
హరిహైతగు హరి కటి స్థ ♦ లావృత వీతాం
బరకాంతి చందమున న
బ్బురమున వారుణము హరిన ♦ భోభాగమునన్. 91

గీ. తనకు పగవాఁడు హరిత్రయీ ♦ తనుఁడు సాయ
మనెఁబ వర్షాగమంబున ♦ నంబురాశి
బండజన నిండె బ్రహ్మాండ ♦ భాండ మంధ
తమము తద్రిపు దైత్య యూ ♦ థంబువోలె. 92

తమోవర్ణన

వ. మఱియు నంధకారంబనేక ప్రకారంబుల నవారితంబై మీఱి నిశాచ
రానీకంబులు చెలంగుచు, మిత్రత్వంబున సర్వరక్షణంబుసేయుచు,
సురోత్తముండైన హరి సముచితసాయం సమయంబను వర్షావ
సరంబున సముద్రాంతరంబున నిద్రాముద్రితుండఁగుట యెఱింగి
తూరుపుకడనుండి యచ్చట నద్దివిజుల సామిసోదరుండైన దామో
దరుండు లేమి నెక్కఁడు దిక్కుమాలి పాలింపుచున్నాఁడని
బెదిరింప దరి తొలి దిక్కాక్రమించి, యవ్యాజపాణి మణి గణ
విజృంభణంబు హరించిన యపరాధప్రకారంబున, యనలుని
మార్గ నిరోధంబుజేసి, మహాభీలంబగు కాలనివాహనాయుధంబు
లాక్రమించి, యవక్రంబులైన నిశాచరసైన్య క్రమంబున, విక్ర
మించి వరుణదేవతాత్మ బలంబడుగంట గలిపి, సమీరుని రజో
వికారుం గావించి గుబేరుని నవనిధులు నిజాధీనంబుఁ జేసి, కృత్తి
వాసు నంబరాడంబునుహత్తి జారచోరుల కుపకారంబు గావించి
ఘూకంబుల వలన చీకాకుపడు కాకిమూకలకు నాలోకన భీక

రంబై, భల్లూక వరాహానీకంబుల పోల్క భూచక్రంబు నిండి యాకాశంబున కెక్క యెక్కడ జూచినం దానెయ్యై, యుండెనంత.

సీ. అరులఁ దోలెడి కాల ♦ హరిపతాకాదిక
చ్ఛదసముద్యతి వోలె ♦ సంజవొడమె
నటబూద గనియు ప్ర ♦ త్యర్థి నిశాట యూ
థంబు నా గాఢాంధ ♦ తమము బలిసె
నతఁడేయు నుదయ శా ♦ ర్వ్యాము క్త బాణ పుం
ఖముల పోలిక తార ♦ కలు జనించె
తదనంతర ప్రయు ♦ క్తంబునై మిన్నందు
గదనాగ నెప్పైన ♦ ఛత్రవీధి

గీ. అట దివియు ఖడ్గ మనఁదెల్ల ♦ నయ్యె తూర్పు
నందు నేతెంచు చక్రమో ♦ యనఁగ జంద్రుఁ
డుదయమయ్యెను తరువాత ♦ నెత్తువిజయ
శంఖరుచిపోల్క రేయెండ ♦ జగము నిండె. 94

చంద్రోదయ వర్ణన

శా. ప్రాచీనాబ్ధి సరోంత రోదయగిరి ♦ గ్రావోపగూఢోన్నద
ప్రాచుర్యాంత తమఃకరేణ్య భయదా ♦ ర్ధంబచ్యుతుండే యధా
రాచిత్రార్భటు రుక్మితో వెడలు చ ♦ క్రంబోయనఁ రక్తి బెం
పైచంద్రోదయ మయ్యె నయ్యెడను త ♦ త్ప్రాంతంబులఁ వింతగఁ.

మ. తొలుతఁ వెన్నెల మిన్నువాఁకగొని దాదోడ్తోడ వీక్షించి గో
త్రలసద్వీధి జనం దమఃకలిత వేళాకాళికం గారవం
బలరఁ దీర్ఘ శరంబులం బొదివి యాత్మాంకంబునఁ నిల్చి వె
న్నెలరా సోముఁడనంగ సోముఁడు కళంకాంగైక శోభందగెఁ.

వ. అంత మహానటుని జటాజూటంబు నిర్గమించి సమయ భగీరథ రథమార్గంబు ననర్గళ ప్రవాహంబులతోఁ బచ్చు వియచ్చర శ్రోతశ్వని ననుసరించుచు, ధరణిపయిఁ వెల్లివిరిసిన పాలవెల్లిచందంబున నందంబై, రేయెండ సాగరంబులపై గొనసాగి, తరువుల నరిమురి

బెనకొని. యువనీధరారోహణంబుజేసి, బ్రహ్మాండభాండం బాక్ర
మించి నంత గళావతి యాళీయువతులతోడ. 98

ఉ. వెన్నెలగాయు చందురుఁడు ♦ వేదురుఁజేయుమరుండు బర్హిణుల్
మన్నగనా డుషడ్పదస♦మాజము బాటలపాడ తావులీ
నన్ను గాలిపల్కులు వి♦నఁ శుకపాళియొనర్ప మేడలో
నన్నిలువంగలేక పయనంబయి ♦ క్రొవ్విరిఁ దోటకేగినఁ. 99

కళావతి విరహము

సీ. కడు మొగలాయి ప ♦ క్కా తరహాదారు
బారైన తమ్మితు ♦ పాకిఁబూని
మొగలిరేకును గజ♦ముగఁజేసి తప్ప కూ
రక ఝుమ్మురనుచు మిం♦టికిని నెగసి
క్రమ్మరివచ్చు భృం♦గములను జోడుగుం
డ్లమరపుప్పొడి కప్పు♦రమను మందు
రంజకంబుల నించి ♦ లాగైన చిల్క బా
బాడిగి లంఘించి ♦ పజ్జనెలిచి

గీ. డాసి బారొనరించి మీఁ ♦ డాల్వజీరుఁ
డక్కు గురిఁజేసివేసి చు♦రుక్కు మనుచు
జక్కువల బెక్కునెక్కాడు ♦ చన్నుఁగవకు
నాటుకొని తూఁటువడగ ము♦మ్మాటి కపుడు. 100

ఉ. కంతుఁ డటన్న బోయవిరి ♦ కత్తి ఝురాలనిదూయ బర్హిణుల్
గంతులువేయ వెన్నెలలు ♦ గాయ సమీరుఁడుడాయ తుమ్మెదల్
చెంతలమ్రోయ కోవెలలు ♦ చిందరసేయఁగ నోర్వరాదు ని
శ్చింత వసించుచోట నను ♦ జేర్పగ చేడియలార మ్రొక్కెదఁ.

వ. అని విరహవేదనాభరంబున తరుణీమణి యోగ్వఁజాలక. 102

సీ. విరిసెజ్జబండి త ♦ త్తరమంది వడిలేచు
చలువరా రాతిపై ♦ నిలువఁబోవు

బఱి బడి వెన్నెల ♦ బైట కేగఁగఁ జూచు
పొన్నగున్నల నీడ ♦ పోయి నిలుచు
కృతకాద్రి తటుల కె ♦ క్కి వసించు నంతట
తద్గుహాంతరముల ♦ దాగి యుండు
సరసులలో నీరు ♦ జల్లుమో దిగుబావి
యుదిరి మేడఁగఁ జను ♦ నుస్సురనుచు

గీ. చెలులపైఁబడు నీక నేమి ♦ సేతుననుచు
నులుకు బెళుకును బయలంచు ♦ కలవరించు
లేచి గూకొందు ననుగావ♦రే యటంచు
నబ్బురంబంది తాళలే ♦ ననుచు వెలఁది. 103

చ. కనికర ముంచరమ్మ మది ♦ కాకపడందగదింక ప్రొక్కెదఁ
గొనగదరమ్మ మిమ్మడుగు ♦ కొందు సుమమ్మ వియోగవార్ధిలో
మునుఁగఁగఁ జేతురమ్మ కడ♦ముట్టిన పుణ్యములబ్బుసుమ్మ బ్రో
చినతెరలేమి నిల్చుటకు ♦ జెప్పరె గప్పరె చల్వపుట్టముల్. 104

వ. అని మఱియు నొక్కప్రియురాలిం జూచి యిట్లనియె. 105

చ. వినగదవే నమస్కృతులు ♦ వేగనవే పనిబాటకేమి వే
చసగదవే మనోహరుని ♦ సన్నిధి కానుకలిచ్చి తన్మనం
బున గతరాగపూర్ణమగు♦నట్లుగ నామనవెల్లఁజెప్పఁ దో
టొకని పనితోడ రాగదవె♦కోమలి కామునికోర్వరాదఁకఁ 106

గీ. చూడరే మరుఁడేతెంచు ♦ జాడమీకు
వీడరే సారెసారె ♦ కెగ్గాడి వేడి
దారి యీదారివచ్చు నెం♦దాక నిచట
భయమునకు నిల్వరారను ♦ పలుకు వినరె? 107

వ. అని యనేక ప్రకారంబులం జూచుచు లేచుచు గోరిక లీరికలై త
గారుచు నిలువారుచుం గూరుకెరుంగక నారగింపుమనిప్రియనారు
లిడు కూడుఁ గూరల నెల్లక తనమేని సింగారంబునకు దగునని
యొకనారి మెడం దారహారంబు లుంచుచు పంచబాణుండు

పాపాత్ముండని దూషించుచు, సమీరణు సమీపించుచు, శుక శారికాదుల నాక్షేపించుచు, వ్రాలుచు, సోలుచు, విశాళిందూలు నబ్బాలికంగని ప్రియాళులు శిశిరోపచారంబుల నేయందలంచి.

ఉ. చల్లని కప్పురంబలఁది ♦ జాజి సరుల్ మెడవేసి కీలడ్ల
మల్లెలదండఁ జుట్టి నయ ♦ నంబులఁ దామరరేకులుంచి మో
మెల్ల హిమాంబువుల్ గొలిపి ♦ యేడ్తెర తామరతూళ్లువెచి పైఁ
జల్లిన గంధపుంజముల ♦ చానలు తాపము వాపనోపిక్క. 109

క. తదనంతరంబ కొందఱు
ముదితలు మదినెందు వాయు ♦ ముఖ్యులు చెవి నా
పద బెట్టు వారలక్ మది
గదిసిన కోపమునవారి ♦ గని యిటు పల్కిక్. 110

మన్మధోపాలంబన

ఉ. వీడ్వదకేతనేశ భువ ♦ నేశ మహారి గణేశదేవతా
రాడ్పవమాన మిత్ర యమ ♦ రాద్ధనుజాధిప వాయుయక్షులుం
విట్పరిపాటుఁ దోపక ధృ ♦ తిం జెడిపోయిరి మారయింక నీ
షడ్పదశింజ నీకుసుమ ♦ సాయక పంక్తుల కింతులోర్తురే. 111

వ. అని చంద్రు నుద్దేశించి. 112

చ. సెగయొనరింపకే చలువ ♦ చేఁ బరిపాలన జేతువంచు స
త్యగతి వసించు విష్ణు ♦ డెదమంటు గరాజసమంటుతూనె బా
స గడిచితీవయోత్సవన ♦ జాతము గుందునెకాని-చో దలం
చఁగ బహుళక్షయం బిటు మృ ♦ పాదిపరీతముచేతఁగల్గునే. 113

వ. తరువాత వాతపోతంబు నుద్దేశించి. 114

క. కరువలి చెలిపాలింటికి
మరువలి నైతిదియె ధర్మ ♦ మా పలుమా రి
ట్లరువలి సేయగనేలా
మరువలినే యింతలోన ♦ మతకరితనమా? 115

సీ. శరదబ్జవదన నే ♦ చఁగ నెంతురే సమ
యమ్మించు నీలకం ♦ ఠమ్ములార
కన్ను లెఱ్ఱగఁజేయ ♦ గారాదు రామపై
కేరుచు సారె కో♦కిలములార!
పలుకాదరింపకా ♦ చిలుకలకొలికిపై
గనలుట మేలా శు♦కంబులార!
తలదాల్చు మిమ్మల ♦ నళివేచ ఝుంఝుం మ
నఁగరాదు వినుఁడు ష♦డంఘ్రులార!

గీ. తరుణిపై కోపపడకూడ ♦ తగదు మీకు
మైనగోరింకలార ♦ యేమైన గాని
హంసగామిని నులికింప ననువుగాదు
చాలునీక బొండు రాజహం♦సంబులార! 115

వ. నావుఁ డొక్క చెలికత్తె యిట్లనియె. 117

సీ. చండాలి నారిగా ♦ జనరతిం గూడి యొ
ప్పిన దర్పకుఁడు మధు ♦ ప్రియుఁడు దెలియ
కాంచనప్రియుఁడన ♦ గా నామని జరించి
యలరించును కుజాత♦ములను దలఁప
మహి సుమనోభూతి ♦ ప్రహరింపుచును ప్రభం
జనుఁ డారయఁగ గాలి ♦ యనఁగ సోఁకు
దోషాకరుఁడు గురు ♦ ద్రోహి నిశాచరుం
డతని జూడఁగ కళాగతిని దరుగు

గీ. కలసె పంచమరీతి శి ♦ ఖండి జాతి
వారి నధిపాతకాళి త ♦ త్పరత మీకు
జనదెపుడు మీదు సన్మార్గ ♦ చర్య మాని
యరుగుడో పరభృతోత్తుక ♦ హంసలార! 118

వ. అని యుపాలించిన సమయంబున కుంభినీయానదీనానూనమాన
సయై మూర్ఛిల్లి దెలిసి యుసురసురనుచు లేచి నలుదిక్కులు
రోసి యిట్లనియె. 119

సీ. నేలవేలుపు మిన్న ♦ జాలంబుఁజేసి యిం
ద్రప్రస్థపురము గ ♦ న్నాఁడో లేదో
నాపంపుననను వచ్చి ♦ నాఁడంచు ప్రభు వాయ
నకు దర్శనంబిచ్చి ♦ నాఁడో లేదో
దర్శనంబిచ్చి యం ♦ తట సమయంబిచ్చి
నామాట లాలించి ♦ నాఁడో లేదో
నిను నమ్మియున్న దా ♦ నిని వెతపాల్సేత
నాయంబు గాదని ♦ నాఁడో లేదో

గీ. ఇంక నేమందు మరునకు ♦ నిదియె సందు
చలువ వెన్నెలకందు ♦ వొసంగు జిందు
కలువమెయినుందు ♦ వీసుల కంటివిందు
దిక్కు గలదెందు చెప్పరే ♦ దీనిముందు. 120

వ. అని విచారింపుచున్న సమయంబున. 121

గీ. వచ్చి భూసురుఁ డక్కాశ ♦ వతిని గాంచి
పోయి వచ్చిన కార్యంబు గే కాయె పండో
యనవుడు ముదించి పండు పంగడనుచు బల్కి
సకలమును జెప్పె నానుపూర్వకము గాగ. 122

క. దేవీ నిను వీడ్కొని చని
దేవేంద్రసమాను నయ్యుగ్రధిష్ఠరు గని సం
భావన లంది రహస్యము
గా వినుపించితిని వాచగ్రకము సర్వంబున్. 123

మ. విని సందేశము భారతాన్వయుఁడు సగ్రవేమారు నగ్గించి పా
వనచారిత్ర ధరాసురేంద్ర నినుతాగ్రబంపించె నామంచిదే

యనుకూలం బెరిగింపు మంచు ఫలుమార్కరాబాపురే మేల్బళా
కొను మిష్టంబులు వేయునేటికి నివే ర్కొమ్మా నమస్కారముల్.
వ. అని యభినందన పూర్వకంబుగా నన్ను మగుడం బంపించిన
నరుదెంచితి విను మతంమ, 125
సీ. హిమబిందువులఁ జెంది ర్కొమకొందు కరసిత
నయన పాదాబ్జ బార్కణములు గూర్చి
సంపెంగనూనె వార్కసనలు జెన్నలరు వే
నలి యన నలికుల ర్క బలముఁ గూర్చి
బహుళపత్రా ప్తి సర్కర్వకళాభియు క్తమా
ముఖచందురు సహాయర్కముగను గూర్చి
ఎక్కుడిగ్గకనె పెంర్కపెక్కు చక్కని యుక్కు
బొమ సింగుణుల జోడు ర్క నమరగూర్చి
గీ. ముజ్జగము గెల్చు విలువిద్య ర్క నెజ్జయైన
మదను గెలువంగ డీకొన్న ర్క ముదిత నన్ను
చెదరఁ జేయఁ దె యనుచు సర్కమ్మదముతోడ
సుదతి గొనియాడెనా నవ ర్క మదనమూ ర్తి 126
వ. అట్లగుటం జేసి 127
ఉ. మానిని ధర్మరాజతని ర్క మాటలు వేదవరంబు లిచ్చెనా
యేనుగపాడి గంటగనె ర్క నేని సమ స్త జగజ్జయేందిరా
స్థాన సమాగమంబు సర ర్క దాపడి ప్రేసిన రామబాణమా
హానృపమాత్రఁడేయదుకు ర్కలో త్తముఁడో హరుఁడో విధాత్రుఁడో
ఆ. జలధులన్ని యింకి ర్క చనెనేని మేరువు
విరిగెనేని భూమి ర్క తిరిగెనేని
గతులు దప్పికేని ర్క కంజా ప్త చంద్రులు
మాటఁదప్పలేరు ర్క మానఘనులు. 129
వ॥ అదిగావున ధర్మనందనుండు నిక్కమ్ముగా స్వయంవరంబున నిన్ను
వరియించు నంతలోనె యని మేలువార్త దెలిపి సుఖంబుండుమని
బ్రాహ్మణుండు నిజమందిరంబునకుం జనియెనంత. 130

ప్రభాతవర్ణన

శా. మారుఁ బెన్మొగు మత్తురాత్రి చరునిఁ బ్రాపింప దద్దాగతు
ల్మేరేహంస శుకాళి పాఠభృత పా ళీ మాశుభాదోదతుల్
బారందోచి యటంచు దానిజ భరద్వాజ ప్రభావోక్తులం
జేరెఁ నావన సీమ వేకువను దా ల్చెఁ ఖంజరీట ధ్వనుల్. 131

ఉ. ఆయినుఁడాగతాభిముఖుఁ డైఁ దొటయు దామెటిగున్న దౌటఁచే
దీయని బంధురార యువ తిందగు నిళ్లదమిఁ రమించిరా
నా యడనేగునో తుదకి యంచని యాకలకంత కోక్కారో
కోయని వారణోక్తి పలె గూసె వెసఁ గృకవాకుకాండముల్. 132

మ. ఇటుఁడన్ రాముఁడుస్వీయరాగ ముదితాంకిఁ కొల్ల నక్కాంతప
ద్మినికిన్ గీడగుదుస్తమఃకరటి మ ర్థించం గరాస్త్రంబ బం
పన దట్టె జనపతీరూఢిదము నె ప్పంగావు కావుంగదే
యను లీలంబ విభ్రుధ్వనుల్ బొదిసెనా శాంతంబులఁ వింతగఁ. 133

వ. అంత. 134

మ. మునుకాలాంతముగాఁగ నిద్రగని సంమోదంబుతో నబ్జరా
గ నిబద్ధాగ్ర శిరోగృహాగ్ర గతుఁడై కల్యం మహానిద్ర బొం
దిన విశ్వంబు పునర్భవోత్కమగు జ్ఞ ప్తికిం జేయ లోఁగోరి చూ
చిన బ్రహ్మాయనమంద రక్తియన బొల్చెఁ హేళిపూర్వాద్రిపై. 135

కళావతి స్వయంవరము

వ. తదనంతరం బనంత కాంతుండు కాలోచిత కృత్యంబులు నిర్వ
ర్తించి, యాస్థానమండపంబున కేగుదెంచుసమయంబున జెలికత్తెల
వలన నెఱింగి, తన మనోరమ బలికిన పలుకు లాకరించి సింహాస
నాసీనుండై, బుధబాంధవహితామాత్య ప్రభృతుల రావించి
యుచితాసనంబులఁ గూర్చుండ నియోగించి క్రొంతదడవునకు
యధోచిత వాక్యంబులతోడ భాషింపుచు. 136

చ॥ తనదు కుమారికామణికి । తగ మనోహరుడైన వల్లభుం
డనఘుఁడు రూపశీలనయ । యౌవన బాంధవ వంశమాది లాం
ఛన ముఖభాగ్య యోగ్యగుణ । సంగతుఁ డెవ్వఁడొ కోయటంచు నె
మ్మనమున నూహ జేసి బుధ । మంత్రిహితాభిమతంబుగా వెసన్. 137

స్వయంవరంబునకు రాజన్యులు వచ్చుట

వ. భేరీ మృదంగాది రావంబులతో నఖిల దిక్కుల యందు స్వయం
వరంబు చాటించి శోభనోద్యోగంబు సేయింపుచున్నంత. 138

మ. పరమేశానువిధానధారి సుగుణ వ్యా । పారపారీణుఁ డీ
శ్వర పాదాంబుజ భక్తిలోలుఁడు రిపు । వ్రాతాంతకుండాశ్రితో
ద్ధరణుం డూర్జిత నీతిశాలి పటుదో । ర్దండాతి సత్వాఢ్యుఁడై
ధరమొప్పారఁగ వచ్చె నీలుఁడటకున్ । గాశీశుఁ డుర్వీశ్వరా. 139

మ. అతిసత్వాంచితమా గజాశ్వరథ పాదాత్యాళితో మైథిలీ
పతిచారిత్ర మహోత్సవముల్ బుధహిత । వ్రాతంబుతోఁ జెప్పుచున్
సతమా కోసల భూపధాన నగరీ । సాకేత నాథుండు నౌ
ఋతుపర్ణుం డరుదెంచె సద్గుణ కళా । హేలాను లీలాగతిన్. 140

సీ. భేరికాఢమడమ । తాకారముల్ మీరంగ
గాంధారపతివచ్చె । బంధుయుతిగ
ధ్వజవస్త్ర పటపట । ధ్వానమభ్రముమ్రోయ
వైదర్భుఁ డరుదెంచె । మోదమునను
శుండాల మీంకృతి । కాండంబు ఘూర్ణిల్ల
కాళింగుఁ డేతెంచె । హళితోడ
కంఖాణ రింఖావి । శృంఖల ధ్వనుల బా
హ్లీకుఁ డేగుదెంచె యుగ్రత్నుకము మెరయ

గీ. మఱియు కర్ణాట పానాట గ మాళ వాంధ్ర
కొంకణావంతి కెంకట గ ఘూర్జర కురు
నాట కరహాట దేశాధి గ నాథులొక్క
మొగిని వచ్చిరి వైదేహ గ నగరమునకు. 141

చ. పొలుపు దలిర్ప వచ్చిరి నకభోపతవాతవిధూతకేతనాం
చలములు నైజఖడ్గజిత శాత్రవు లేగుచు చేరుమాళ్ళ చే
దొలఁగఁగఁగ ద్రోయ సోయగము శ దోప వియచ్చరదప్సరఃకుచోం
చల విలసద్దుకూలములు శ జాలఁగఁ ద్రోయఁగ ద్రౌపదుల్ బృహ
ద్బల కుకురాంగ వంగ నరశపాలక మద్ర విరాటరాట్సుతుల్. 142

సీ. నవరత్న కర్ణకుండలకాంతి తలమోది
మణికిరీటంబుతో శ మారుమలయ
ఇంగిలీకపుఁగాంతి శ బంగారు పొంగారు
దుప్పటీ వలెవాటు శ దొంగలింప
కరముల శంఖ చక్ర గదాసి శార్ఙ్గమ్ము
లరివీరులకు భయంకరము దోప
భేరీ మృదంగ గంభీరఘోషంబు బ్ర
హ్మాండ భాండంబెల్ల శ నిండుకొనఁగ
గీ. ఆప్తులగు యదు వృష్ణి భోజాంధక కుల
వరులు సాంబాది నిజతనూభవులుఁ గొల్వ
రథముపై నెక్కి మిథిలాపురంబుఁ జేరె
సంభ్రమస్ఫూర్తి గోపాల శ చక్రవర్తి. 143

చ. జవ తురగాళితో కుథరశసన్నిభ భద్రమదావళాళితో
వివిధ రథాళితో చటుల శ వీర్యసమేత భటాళితో మహా
దివిజ వరాళితోభయ వధీధితి ఖడ్గక రాళితోడ పాం
డవు లటకేగుదెంచిరి దృశేష్ఠధ్వజముల్ నభమంది వెల్లఁగన్. 144

క. చనుదెంచిరి మిథిలాపుర
మునకున్ దుర్యోధనుండు శ మున్నుగ హితబం
ధునికాయముతో కౌరవ
లనఘా చతురంగబలసశమన్వితు లగుచున్.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D. P. R. I.
Acc. No. 10982

క. యాదవ పాండవ కౌరవు
లాదరమున వచ్చిరిట్లు గే హరి ధర్మజుఁడుఁ
మోదంబున దుర్యోధనుఁ
డాదిగ నమువఁగ భుజాగ్రహత్వము లలరఁ. 145

గీ. మఱియు దిగ్దేశముల రాజగ్రవరులఁగూడ
మఱియు దిగ్దేశముల రాజగ్రవరులు గూడ
వచ్చిరి నృపాలయోగ్య శోగ్రభలు వెలుంగ
వచ్చిరి నృపాలయోగ్య శోగ్రభలు జెలంగ. 147

వ. ఇట్లు వచ్చిన నరలోకపాలకులు సింహాసనాసీనులైయున్న
సుయోధను నుచితాసనాసీనుంజేసి కృష్ణుని మహాసనంబున నుండ
నియమించి ధర్మరాజు, 148

మ. వన పుష్పాతి నిచిత్రమై మృగమదగ్రవ్యాకీర్ణమై చంద్రచం
దనయుక్తంబయి ఘుమ్మనం బొలయు బల్‌తావుల్ జలింపఁగ న
త్కనకోద్యన్మణి సానుసానువున ధిక్కారింపఁగా జాలబో
ల్చిన కాలాగరు ధూప సౌగభమణీ సింహాసనం బందుఁగ. 149

మ. బలుజున్నా జలతారు తాసుజిగి శ్రేవల్లుల్క లోడెత్తు నా
వల దాపై యొరుగొప్పదీర్చిన హవాబాలీసు జోదంటి చెం
తల బీంబాము జుగానిగారవు జరీతాజాకి నేరాగబల్
దలు దట్టున్ నెరవన్నెమీర మెరుగుల్‌ధక్కాల్ వగల్గులక్కగ

మ. హొయ్యపైమీరు మితారి రేవెలుఁగురాలొయ్యారపుంబారులొ
ప్పయి పైగోవమెఱుంగు కెంపురవలంది జేర్చి దాపించి బో
దియ దీర్ఘోప్పస గళాసికీసని జగాతేటల్ గుబాళింప వ
న్నియల మించిన మంచగద్దియపయిన్నిగ్గుల్ దుబాళింపఁగ.

మ. ననువైమెచ్చు జగానిగారముల మిన్నాచీటునాల్ వన్నె తె
గ్గుననిగ్గుల్ దులకింప నాల్గడుమ పెక్కుం బక్క రారాపసల్
మినిచందమ్మి కడాని మేలొరఖుడాల్మీదం బిసాళింప గ
ప్పిననిద్దాపరుషంచు హొంబన ఝురీవెల్గుల్ వజాగుల్కఁగ.

శా. ఈతేనక హవళించి మించఁగను దారెంతేని వింతౌ తమా
శా తీవింతఁగ గద్దిపై పరుషు తారాజాజేసినం జూచి తా
పీతీవామమునందు గొందరు దొరల్ । వెల్లొంద వైదేహుఁడా
పాతీనాంకవిలాసరూపునకు జూపంజూచి యగ్గద్దెపై. 153

ఉ. బొబ్బుల రాజులందఱును । బారులు దీరిచి గూరుచుండ నా
రాజమృగేంద్ర మప్పుడల । రాజమృగేంద్ర ముగ్రావఖండవి
భ్రాజితమైన మార్గమున । పర్వత మెక్కెడిలాగు బాగుగా
రాజిలు మెట్లపేంబడిని । రంజిల నక్కడి కెక్కె నెక్కుగన్. 154

ఉ. రాజ కిరీటి కోటిమణిరాజి ఘృణిప్రకరోల్లసత్పదాం
భోజుఁడు చారుమూర్తి క్రతుభోజనతేజుఁ డతండుబొల్చె నా
రాజులలోన రశ్మిరుచి । రాజిత విష్టరమందు నీతఁడే
రాజులరా జయారె భళి నే రాయని భూజనులెల్ల మెచ్చఁగన్.

చ. కుసుమసమేత పల్లవిత నే కుంజ కదంబ విడంబ బించిత
ప్రసర చకచ్చకద్యుతి విరాజకరాజమణీగణాగ్రధా
త్వ సదృశపూర్వ పర్వతశి । ఖాంతర భాస్కరు లీలలోల రు
గ్లసధ నుకీర్ణపర్ణముల నే రంజిలు గద్దియనెప్పె నెప్పుగన్. 156

క. సురుచిర మణిగణ కిరణ
స్ఫురదాభరణాంగులైన । భూవరులుం దా
సురతరుల పారిజాతము
కరణిందగె నీదువంశ । కర్తనరేంద్రా. 157

శా. ఆ యుర్వీతలనాథ యూథమున । నుద్యద్భృత్యశోభాయత
శ్రేయోభూతిని తారకాగ్రహ మహోరుప్రాళిలోనున్న రా
కాయామిన్యధినాథుఁడో యనఁగ శృంగారంబుగాబొల్చె కం
టే యుష్మత్ప్రథితామహాగ్రజుని కంటే బెద్ద పెద్దెన్నపా. 158

మ: అతులాలోలస ధాళధళ్యసితవస్త్రిచ్ఛాదితోర్వీధవాం
చిత గేహాంగణసీమ బొల్చిరి నృపుల్ । సింహాసనాసీనులై

యతిశోభక్షితినాథు జుట్టున విమానారూఢులై వచ్చు దే
వత లాశ్రీపతి పెండ్లి శబ్దిపయితేఁవక్ నిల్చి నట్లబ్రమై. 159

వ. ఇట్లున్నయెడ. 160

సీ. గంభీరభేరికా । శుంభధ్వనుల్ గంధ
గంధేభ ఘీంకార ♦ గతులు బెనగ
లాస్య వేశ్యానూపు♦రధ్వనుల్ కింకిణీ
కంకణక్వేంకృతుల్ ♦ క్వణనమలగ
పటహ ఢక్కామహా।స్ఫుటరావమానద్ధ
ధాంధణోద్యన్నినాదమున నెదుగ
కాహళ శంఖు భాం।కార రావంబులు
ప్రభవాగ్ర కీలికా ♦ ఘణితి నెరయ

గీ. విభ్రమిత మందరాచల ♦ దభ్రఢాక
మానదుంగ త్తరంగ ఘు♦మంఘుమార్భ
టిస్ఫురక్షీరవారాశి ♦ శేవరావ
మొక్కటై మ్రోసె ఘుమ్మన ♦ నో నరేంద్ర. 161

ఉ. అత్తరి బిత్తరంపు వసు♦ధాధిపభూషణ చాకచక్యపుం
జొత్తులు నత్తటంతులుగ♦శోభనకృత్య ఘుమంఘుమంబు లు
వ్వెత్తుగ గర్జులై దగబ్ర♦వృద్ధ ఘునాగరుగంధధూపము
ద్వృత్తి నకాలమేఘుమయి ♦ పెంపున గేకులకిచ్చుమోదముల్.

వ. అట్టి మహోత్సవ సమయంబున క్రొందఱు కుందరదనలా రాజ
లోకంబు నాలోకించి సన్మాన్యరాజన్య లోకంబునందా సౌజన్య
శేఖరుం గాంచి తదీయ విలాసవిశేషంబు లూహించి, మన సఖీ
రత్నంబు వయోరూపలావణ్య మహిమాతిశయంబులు మాటి
మాటికి వక్కాణించి చొక్కుచుమ నితండె కాబోలునని
తలంచి, ఆచకోరాక్షికి నీరాకాసుధాకరాకారునకు నీమజోడయ్యె
నని వితర్కించి, యువతీరత్నంబును బరిహాసంబు సేయుచు,
నాలోకించుచు, వదనేందుబింబంబుల మందహాసచంద్రిక లందందం

జలువాఁ తదీయ మందిరాభిముఖులై తమతమ మంద మరాళ
గమనంబులు సందడింప. 163

క. తొయ్యలు లయ్యెడ గొందఱు
సయ్యన నెయ్యమునఁ జేర ♦ జని బెనగొనిరా
వయ్యారిని కుసుమితలత
నయ్యళినీ గణము గవియు ♦ నట్లు నరేంద్రా. 164

వ. ఇట్లు జేరంజని యుదొక సుందరాంగి ముఖంబున మందహాసంబు
గదుర పరిహాసంబుగా నిట్లనియె. 165

గీ. ఓ కళావతిరో యిప్పు ♦ డొక్క దొడ్డ
రాజు నిను గూడి మిన్నంది ♦ రమ్యఘణితి
కువలయానందము గణింపఁ ♦ గోరియుండె
లోకమున నాత్మసాహిత్య ♦ రూఢిమెరయ. 166

వ. మఱియు. 167

గీ. ఇది వినుము కొమ్మకోరె నీ ♦ హృదయభవగు
ళుచ్చగంధ విభా ప్తి వె ♦ ల్గుచు ద్విశేభ
రాజరత్నంబు కాంచనో ♦ ద్భయతమెరయఁ
దలఁచి యొకటున్నదని పల్కె ♦ చెలియొకర్తు. 168

గీ. ఓలతాతన్వి నీ యందు ♦ నొక్కసౌఖ్య
ఫలము నొక రాజకీరంబు ♦ బడయఁదలచె
రాజయోగాసనమున స్థి ♦ ర్యతను రామ
కృష్ణ సదభిక్ష్యభజన చూ ♦ టిక్కిఁ బ్రియముగ. 169

వ. ఇట్లనుచు ననేక ప్రకారంబుల నక్కీరవాణిని గీరడంబు లాడుచు,
యారాజాస్థలిఁక నాలస్యంబుసేయందగదని రయంబున నభ్యంగన
స్నాన మాచరించి, దడియార్చి, చిక్కకేర్చి మెఱుంగు ధూపంబు
లొదవఁజేసి, దువ్వి మడమల పయింబడి దుమికి, యాడుజడవేసి
వాలుఁగన్నులకుం గాటుకం గూర్చి, భ్రూమధ్యంబున గస్తూరి

రేఖందీర్చి, వన్నెలజిందు మేలుతాబందుగాను పయిం బిగియించి మెయిహొగరంగులం దురంగలించుచుండు కుసుంబారంగు ఝురీ చరంగుల చీరెంగట్టి సిబెంబపు గబ్బిగుబ్బలం గినె రాపట్టులందొట్టు కుట్టు జరీబుటేదారు నీలికంచెలందొఱగి, నిద్దంబగు ముద్దుచెక్కుల కాశ్మీర కర్పూర మకరికాపత్రంబులు చిత్రంబుగాదిద్ది, కూర్పరం బులదాక ముంజేతుల పాటీ రాగరుసారంబుల రేఖలుగా బూసి మటియును. 170

సీ. చెలువైన వీర మ ♦ ద్దెలుగిల్కు మట్టెలు
గొనఖంబరిని కాయ ♦ లును మెఱుంగు
పిల్లాళ్లు మెఱుఁగు బా ♦ ర్లుళ్ళు చిటికెన బొద్ది
కళుకుల మ్రోత లం ♦ దెలును పాము
జేబీలు గొలుసులు ♦ చికిలీ కడెంబులు
గజ్జలు పావడాల్ ♦ గరుడపచ్చ
లొదలిన గంటల ♦ యొడ్డాణ మిర్కు క
మ్మర్పటాల్ జాలుల ♦ మర్పగోవ

గీ. మెఱుఁగు టొడ్డాణమును జగా ♦ మేల్మిదాపు
చుట్టు ముద్దుటుంగరములు ♦ జోడుబటువు
లును మనేలానవగ్రహాల్ ♦ పెనుతొలిమగ
రాబిరుదు పొంచి ముద్రికల్ ♦ రహి చెలంగ. 171

సీ. నిద్దాహొహారంగు వ ♦ న్నియ తళ్కువజ్రంబు
గరుజు పోంచీలుచే ♦ కట్టు సరిపె
ణేల్మిర్వ్వలును మేల్మి ♦ నిగ్గు పచలకీల్క
డెముల్వలావల ♦ కొమరుదాపు
నీలాల గాజుల ♦ నెన్నుడి గల్గు కెం
పుల జిల్కు కంకణం ♦ బులు మెఱుంగు
జాళువా పట్టెలు ♦ జతగుల్కు మగరాలు
బాజుల రాపక్కి ♦ పచ్చలిడిన

గీ. కుందనపు దండగడియముల్ ♦ గోవకెంపు
రవలు చెక్కిన యపరంజి ♦ ప్రతిమఠీవి
పనిమనేలాజగాబొజు ♦ బందు లదరి
దళ్కు సందిట దండలు ♦ తాయెతులును. 172

సీ. గాముల వెల్గు చొ ♦ క్కపురెట్టిరంగుల
ముత్తిగరతనముల్ ♦ హత్తిమేల్మి
పోడజక్కడపువన్నె ♦ భుజకీర్తు లలతి ప
చ్చలకుత్తిగంట్లుతొ ♦ ల్లాతి పేట
మగరా కళాసికే ♦ సొగసు తాజాపని
గల్లా పటాతేట ♦ గాటమైన
యాణిపట్టెడయు కడాని ♦ గుళ్లను బేస
రపుకాశికపు గుత్తి ♦ రాళ్లకట్లు

గీ. గోధుమలకంకె దంటాల ♦ గుళ్లు మోహా
నాల వరహాలపేరు చీ ♦ నా గొలుసులు
చంద్రహారంబులుం గిల్క ♦ సరులుపల్క
సరులు చిల్కల తాళీలు ♦ జాజి సరులు. 173

సీ. నక్షత్ర దామముల్ ♦ నవరత్న మాలికల్
తారహారములు ని ♦ ద్దాహొరంగు
నెలవంక తాళీలు ♦ నెఱి బులాకీ పత
కములు తోరంపు ము ♦ త్తెములసొంపు
జాల్మించు కెంపురా ♦ చంపఖల్లీలు బే
సరి కమ్మినీలంపు ♦ టొరపుముత్తె
ములు తనాచీనత్తు ♦ తేలితేటమగరాజు
లాకీజగా యప ♦ రంజి పొంజు

గీ. గమ్మలును పచ్చనీలాల ! చిమ్మిటాలు
బావిళీలెక్కెంపు బొగడలు ! శివి మణులు

జిలుఁగు బిందీలు పాపిట ♦ చర్లు తెలుపు
బొలుపు దులికించు చేర్చుక ♦ బొట్టుతోడ. 174

సీ. తోరవమా ముత్యాల ♦ పేరుల గిరికొని
జతగుల్కు నెలవంక ♦ బిందుపద్మ
రాగసంఘటితమా ♦ రాగిడీ శశిపువ్వు
చంపగొలుసులు కెంపు ♦ సొంపునింపు
జేజే వజీరురా ♦ చెక్కడఁపుం బచ్చ
టీకైన గేదంగి ♦ రేకువిరుల
గ్రాలు ఖద్యోతంబు ♦ జాలునావేణితో
బోలు మేల్మిక డాని ♦ డాలుకీలు

గీ. జడయు మొదలైన నవమణి ♦ స్థగితమైన
చొక్కమా తరహాదారు ♦ సొమ్ములమరు
లొక్కవారంపు తొడుగింతు ♦ లొదవదొడిగి
రెనసి నఖశిఖపర్యంత ♦ మునను జెలికి. 175

వ. ఇట్లు పంకేజవదన లా యేణాంకవదనకు సమస్తాలంకారంబు
లలంకరించి, 176

గీ. అతివకును హారరత్న మ ♦ హావిశేష
భూషణలుదాల్చి యల శివా ♦ స్ఫూర్తి మెఱయ
పగఁ జెలఁగవచ్చు మరునకు ♦ బెగడుదగులఁ
దగ నెసల కుంకుమిడిరి ♦ నేత్రరుచి బొదల. 177

సీ. పన్నీట తేఁట సం ♦ పంగి పూఁదోఁట ర
త్నంపులేమోక కుం ♦ దనఁపు ననుశ
లాక కడాని చి ♦ త్రఁపుఁబొమ్మ ముద్దుల
గుమ్మ చక్కఁదనాల ♦ కుప్ప కప్పు
రఁపుఁదిప్ప మరుని ని ♦ ద్దఁపుదంతి రతిచేతి
చామంతిబంతి బ ♦ చ్చవిలుకాని

చేకటూరి మిటూరి । కోకిలవాణి భ
వ్యశ్రోణి నవమంద । హాస కఠిన
గీ. ఘన కుచ వికాసభాస పం । కరుహనేత్ర
అతిమనోహరగాత్రి గు । ణాభిరామ
రామ యీ భామ భూమి మె । లంగుచున్న
మోహినీదేవియో యన । మురువ్రజూపె. 178

కళావతి యుమాపూజసేయుట

వ. ఇత్తెఱంగున నయ్యంగనా లలామంబు తన యంగ శృంగార భావం బున కుడ్యసంగతోత్తుంగ దర్పణంబుల నపాంగంబుల నవలోకించి యంతరంగంబునగల యభిలాషసిద్ధి జగన్మంగళప్రదాయి యగు సర్వమంగళ వలనగాని కాదసి యూహించి, తదీయపాద కమలం బులు హృదయంబునఁ గీలించి యిట్లని స్తుతించె. 179

ఉ. వందనమే మొఱ్ఱు హిమ । వద్ధరణీధరరాజపుత్రికిన్
చందురు శేఖరార్ధతను । సంగత కోమలనీల గాత్రి కా
నందకృదాత్మ వాదభజ । నాలసమానసదాస మండలా
మందశుభాప్రధాత్రికిని స । మస్తవిభూతి వితాన ధాత్రికిన్. 180

సీ. వందనంబఖిలదే । వనితంబినీయల
కాంక కుంకుమ శోభి । తాంఘ్రియుగకు
వందనం బనిశ వి । శ్వచరాచరావ నా
ధ్యశ్రీనుకంపా క । టాక్షయుతికి
వందనం బుపనిష । ద్బృందోప వనపాళి
కాకేళికా నిల । కంఠికిపుసు
వందనంబోంకార । పరరత్న పంజరా
తర నిరంతర ముదా । దరణశుకికి

గీ. యనుచునే ప్రొద్దునీకు వం । దన మొనర్తు
కరుణతో మించి యెదుట సా । క్షాత్కరించి

నాదు కోర్కెలు సమకూర్చి । నయ మొసర్చి
గావుమోతల్లి త్రిభువన । కల్పవల్లి. 181

మ. నిను బూజింపని వారికేమును శుభా । స్వీతత్వమ్ము గల్గ నే
ర్చునె యెంతెంత తపంబు । జేసినను ముల్లోకంబుల భ్రాంతీ
వనజాగారలకైన నీగుమహిమ్మ । వర్ణింపనౌనే జగ
జ్జనసీ పుణ్యఘనీ కృపామల సుధా । సారాగ్ర వీచీఘనీ. 182

కం. వాణీ రామలు చెలు గీ
ర్వాణీమణులూడిగముల । వసితలు నిను శా
ర్వాణీ నుతిసేయఁగ పిక
వాణీ మావంటి కీర । వాణుల వశమే. 183

ప. అని యిట్లనేక ప్రకారంబులఁ బ్రార్థించిన యాజగదంబ యా
నితంబినీ రత్నంబు విజయంబునకు సంతసిల్లి దీని మనంబునం గల
యభిలాష దీర్చి సంతోషం బొనర్చెదనని యుశృతి దేవతలం
బిలిచి, నీవు మదీయరూపంబు దీపింప మిథిలాపాలక బాలిక పాలికిం
బోయి తదీయాభిలాషంబు విశేషంబుగా నెనర్చి రమ్మ్మి, పొమ్మ్మి
నిన, యదియును, సాక్షాద్లక్ష్మీయణీ రూపంబున ప్రత్యక్షమై
నిలిచినం, దదీయ పాదపద్మంబుల కభివందనంబు లామోదంబునం
జేసి, ముకుళిత కరారవిందమై యెదుట నిలచినంగని యయ్యిందు
వదన నీ డెందంబునం గల చందంబునకు నానందంబునొందితి నీ
యిచ్చవచ్చిన వాని నేర్పరించి వరించెదుగాని రమ్మ్మని కేలుకేలం
గీలించి సఖీజనంబులు చుట్టురాగ నారాజ మండలాహ్లాదకారిణి
యగు నా కళావతిని తత్ప్రత్రిక్షాజ్ఞ స్వయంవర స్థాన సింహాసనస్థ
రాజన్యమండల మధ్యమార్గంబునం ప్రవేశంబు చేయించిన నాలో
లాక్షిం జూచి యవ్వసుంధరాపురందరులు విస్మయానందంబులు
డెందంబున గ్రందు కొనుచుండ. 184

సీ. ఆ ముద్దు గుల్కు నె । మ్మోమ్మము నా లేనును
నగవునా నెరికొప్పు । సొగసునాజు

గా నిగారంబు చ । క్కని చెక్కులందము
నాజిగిగుల్లు సో । యగఁపుగుబ్బ
గుత్తుల కెక్కు నా । బిత్తరి మాటలు
మురిపెంపు నా పెలపు । మోదికెంపు
నాజారుపైటయొ । యారమునావాలు
కన్నులఁ బెళ్ళు నా । గానులేమి

గీ. యామిసిమిమేని నవకము । యాచొకాట
నుగునడకవగయాచెలు । వహాహాఁ దలఁచు
కొనిన యుల్లంబు ఝుల్లు ఝు । ల్లనును దీని
సొగసునకు సీమలేదు ము । జ్జగములందు. 185

సీ. బాగు చక్కదనంబు ♦ వహావా చొకాటంబు
మేలునుం జెక్కులు ♦ కాను భళి భ
ళీముద్దు నెమ్మోమము ♦ లేగుల్కు నగవహాహా
మురిపెంపు మాటల ♦ మురువుతేట
నేబాను బలుజగా ♦ జిగిమేను మిసిమిమ
ఝుళ్ళారెపిరుంసునుం ♦ దీరుబాపు
రే కాను హెయల యా ♦ రేరాకడయొ యార
మహాహా మిటారిసో ♦ యగపుఁబెళ్ళు

గీ. బలురతుల వేడుకలనూని ♦ యలసి దీని
పొగురు గుబ్బలపై వ్రాలి ♦ బిగువు నిండ
కౌగిట వసించు వానిదే ♦ గదరభాగ్య
మరయఁగా మోడి వీడి యీ ♦ యతివఁగూడి. 186

మాయాగౌరి కళావతికి రాజుల వేర్వేఱ గనబరచుట

వ. అని తర్కింపుచున్న సమయంబున నద్దేవి ఆ నరదేవ కుమార రత్నంబుతో పురస్థాన సింహాసనస్థుండైన రాజన్యునిం జూపి యిట్లనియె. 187

సీ. రఘువంశమున దాశ ♦ రధి యని యుదయించి
యజ్ఞంబుఁగాచి య ♦ హల్యఁబ్రోచి
మీ మైథిలి వరించి ♦ రాము గర్వ మడంచి
రాజ్యంబు విడనాడి ♦ రమణిఁగూడి
తాను తమ్ముఁడు వన ♦ స్థలిఁ జేరి పిత్రాజ్ఞ
శరణుజొచ్చిన వాయ ♦ సమును గాచి
ఖరదూషణాది రా ♦ క్షసులను ఖండించి
వనితఁ గోల్పడి కబం ♦ ధుని వధించి

గీ. సూర్య సుతుఁగూడి వానర ♦ సూతిఁ జంపి
1వాయుసుతుచేత భూపుత్రి ♦ వార్త దెలిసి
2తరుచరులతోడ శరధి బం ♦ ధన మొనర్చి
బెగ్గిలగు జుట్టులంకకు ♦ లగ్గవట్టి. 188

చ. వరభుజవిక్రమాక్రమిత ♦ వాసవ సంవద ఖండ పం క్తి కం
ధరపటుకంధరత్పట ద ♦ న్మల మార్గుణుఁడైనపం క్తి సం
హరహరిదశ్వవంశ కల ♦ శాంబుధి హారదపూర్ణ సోమునిఁ
బరమగుణాభిరాము భవ ♦ బంధ విరాముని రాము వింటివే 189

ఉ. ఆతని పూతవంశజున ♦ హర్షణజేయు భుజాబలైకని
ఘాత పటిష్ట నిష్ఠుర వి ♦ రోధి పరాక్రమ సైన్య జన్య వి
ఖ్యాతచరిత్రు బాంధవ హి ♦ తాంబుజ భానుననూనచారు శో
భాతరజాయమాను ఋతు ♦ పర్ణునిఁ గంజె కురంగలోచనా. 190

శా. వాతోద్ధూత తరంగమానస సరోం ♦ భచ్ఛాతకంజాత ధూ
ళీతారుణ్య సుగంధ నీరసవయుం ♦ గ్రీడావగాహైక దీ
క్షా తాత్పర్యముగల్గనేని త్రయిలో ♦ క ప్రస్తుతాచారు సా
కేతా ధీశ్వరు గోరు మీ చకితపం ♦ కేజాత పత్రేక్షణా. 191

గీ. అని యిటులఁ జెప్ప నతని వం ♦ శావతార
మంత యాలించి గాంచి య ♦ క్కాంత యతని

---

(1) వాతజుని (2) వనచరుల = పాఠాంతరములు.

కంజలి యొనర్చిన నెతింగి ♦ యవల వేఱు
వేర నిట్లని పల్కె నా ♦ కీరవాణి. 192

సీ. స్వర్గభోగాప్తిన ♦ నర్గళుం డీతఁడీ
రాజేంద్రుఁ జూడుమో రాజకన్య
సమవర్తి యగుచు పూ ♦ జ్యతగాంచు నీ దగ్గఁ
ధగుని వీక్షించుమో ♦ తరళనయన
రత్నాకరముల ♦ పాలనఁ జేయు నీమహా
ప్రభుని గన్గొను మహా ♦ ప్రభు కుమారి
సర్వజ్ఞహితుఁడు శ ♦ శ్వచ్ఛ్రీంద్రుఁడీ రాజ
రాజునీక్షించుమో ♦ రాజవదన

గీ. అరుచు నృపవేషములుదాల్చి ♦ యచటనున్న
యింద్ర హరి పాశి ధనదాదు ♦ లెందఱేని
దేవతల నెంచి చేస్పుచు ♦ దేవ నితని
యెరుగ వారికిఁ బ్రణమిల్లి ♦ యరుగుమనిన. 193

వ. అట్లుగావించి వారల నతిక్రమించి, అవలవసియించియున్న మండ
లేంద్రుల సమీపించియున్న నమ్మించుఁ బోణితో నద్దివ్యాంగన
యిట్లనియె. 194

శా. దేవవ్రాత హితుల్ సమస్త పరిపం ♦ థిత్రాత విక్షేప దీ
క్షావంతుల్ నయవంతు లూర్జితులు దృ ♦ ష్టశ్వేతకేతుల్ ధనుః
ప్రావీణ్యుల్ ఘన పుణ్యలిద్ధజును భా ♦ స్వచ్ఛంద్ర సాంద్రద్యుతుల్
శివిత్రినిల్చిరి కోమలీయెదుట గం ♦ ఛే చేది భూమీశుల 195

గీ. పద్మినీ కముదిను లహా ♦ ర్పతి నిశాప
తుల కరముబట్టి యనుపమా ♦ ద్భుతవికాస
ములఁజెలఁగు లాగు నీనరేం ♦ ద్రులనుఁగూడి
యుండ మనసైన వరియింపు ♦ మో లతాంగి. 196

వ. అని చెప్పినవిని యూరకున్న రాజకుమారికకు మనస్కారంబు
గామిఁదెలసి 197

గీ. అద్దివిజమాన్య యుక్తస్య ♦ నన్యసృపుని
సన్నిధిని జేర్చియనె మాన ♦ సంబునందు
గాలినుత్పన్నమైన భం ♦ గములజాలు
రాజహంసిని పద్మాంత ♦ రంబువోలె. 198

ఉ. బంధుర శాస్త్రసిద్ధమగు శబ్దతులక్ దెలిక్ నటించిగ
ర్వాంధ విరోధ తూలహతి శ్రేయము ఖలీనలసక్ మరున్మహా
గంధగతిం జరింపుచు జ శ్రేగంబుల వన్నెకు నెక్కుచుంచు నీ
సైంధవ శేఖరుక్ గనుము ♦ చారుమృగీచకితావలోకనా॥ 199

సీ. గాంధర్వ శారీర ♦ కలన నెందుటఁజేసి
దైవత స్వరయోగ్య ♦ తనువహించె
శాస్త్రవిద్వద్వినో ♦ ష్టా నీతిఁబడఁజేసి
దారాల సద్గతిం ♦ దనిసి మెలఁగె
అఖలాశ్వ ముఖలక్ష ♦ ణాదృశుం డగుటచే
భూపాల సేవ్యాను ♦ భూతిమెరసె
వామపార్శ్వముల నె ♦ ప్పటికి నారయుటచే
తలవంచి బాహ్య వ ♦ ర్తనలు మానె

గీ. రహితదుర్దోష పంచక ♦ ల్యాణ సహిత
సైంధవాన్వయ దీప్త వ ♦ ర్ధంబు వీని
చరిత మిది వాంఛయూనె వి ♦ స్ఫురిత ముకుర
తాళితాస్య కపోల శో ♦ భాలవాల. 200

వ. అని పలుకు పరిహాస చాటోక్తులకు దరహాసంబు మెఱయ నిషధ
సూయాకుటిలమైన యక్కుటిలకుంతలను తత్రాంతరాజ
సన్నికటంబుఁజేర్చి యుద్దివ్య వగానినీరత్నం బిట్టులనియె. 201

మ. నగరాట్కూట విటంక నిర్ఝర ఝురీ ♦ నాళీకపాళీరజో
గగనాంతాంకిత దేవదారు తరుపో ♦ కక్షీర విస్ఫార సా
రగ గండస్థల సాలసౌరభ సమీ ♦ ర వ్రాతముక్ గోరితే
భగదత్తుక్ వరియింపు మింపున సఖీ ♦ ప్రాగ్జ్యోతిషాధీశ్వరుక్ 202

మ హిమవద్గోత్ర విహారకిన్నర వధూకిం । ధూళినాకర్ణన
ప్రమదాత్మా గతశాతచేల వనమా ర్థే లాలోల చేలాంచలో
ద్గమ సౌరభ్య సమీరముఖ్బొలయ సౌ । ఖ్య క్రీడసందాడ నో
రమణీ వేడుకయైనవీసి గొనుమీ । లాలిత్య హేలాగతిక్ 203

గీ. అనిన పల్కులువిని తార । కాధినాథు
నందున మనస్కరించని ♦ యబ్జసి వి
ధమున నున్నట్టి యా మం ♦ దగమన నన్య
నృపుని సన్నిధిజేర్చి ♦ యా నెలఁతబలికె. 204

శా. బంధుప్రక్రియ నాత్మపక్షులను శో । భావృద్ధులఁ జేసి గ
ర్వాంధవ్రాతము దోలు సీకువలయా । హ్యానందసంధాయి స
ద్బంధుఁ జారుశుభానురాగు మహిమో । త్కర్షాత్మభావుఁ జరా
సంధుఁ జూడుము వేమఱైనమదిలో ♦ చంచత్సుభాలోచనా. 205

గీ. నావుఁ డాతనిఁ జూచి మ ♦ నస్కరింప
కన్య రాజన్యుఁ జేరఁగా ర్థే సరిగె యువతి
కడలిఁ జేరంగఁజనెము గం ర్థే గారుఱియును
దారినుండెము కుధరంబు । దాటునట్లు. 206

వ. ఇట్లరిగిన నవ్వధూరత్నంబునకు నద్దివిజాంగన నీలునుం జూపి
యిట్లనియె. 207

గీ. మదనుని జయించు నవలోక ర్థే మాత్రచేత
కాపురము తారహేమదు ర్థే ర్మములు దలఁప
నతులిత విభూతి కలదు కా ♦ స్యధిపతియగు
రాజమౌళిని మనసైన ర్థే రమణిఁ గనుము. 208

వ. అనిన విని యా కళావతి నీలుని వరింప రుచింపక కనుసన్న నతి
క్రమింపనుని చెప్పుచున్న యన్నిలింప వనిత సవిధ ప్రదేశవర్తియైన
దుర్యోధనుం జూపి యిట్లనియె. 209

శా. శ్రీకంఠప్రతిమాన దార్ఢ్యబలదోఃఽ క్రీడా ధనుర్ధాష్ఠ వి
ద్యాకౌశల్యుఁ డనేక ధర్మనయ శా ఽ స్త్రగ్రంథసిద్ధార్థ మే
ధాశక్తోతరుఁ డుత్సమిజ్జ యసుధాం ఽ ధ్రీతిదుండైన య
స్తోకప్రాభవుఁ గారవేంద్రుఁ గనుమీ ఽ దుర్యోధనుఁ మైథిలీ. 210

గీ. రాజ దంతావళాగ్ర యూ ఽ ర్ధ్వము లిడి రుచిర
నఖర మహిమాప్తిఁ భూరిభా ఽ స్యఖిల దుర్గ
చారిగా యెప్పు రాజకం ఽ ఠీరవుండు
గోరుమీతని నవమృగీ ఽ చారునయన. 211

వ. అనిన నాలించి తదీయ గాంభీర్య తేజో వైభవంబులకు నాశ్చర్య మగ్న మానసయై, నదియునుంబోలె తలయూచుచు నయ్యింతి కరంబుబట్టి

కం. చాంపేయామోదమును స
హింపక సారంగకలిత ఽ హేలాగతినై
లింప తరువరమునకుఁ జను
సొంపున నేతెంచె ధర్మ ♦ జుని సన్నిధికిఁ. 213

వ. ఇవ్విధంబున నిల్చియున్న నవ్వీలాసినీరత్నంబుతో నవ్వేలుపుటింతి యిట్లనియె.

కళావతి ధర్మరాజును వరించుట

చం. నలుఁడను చక్రవర్తి తన ♦ నామముగోరి పఠించువారికిఁ
గలికలుషంబు లన్నణపఁ ♦ గా శపధించి స్వయంవరంబునఁ
నలరుచు వేట్కఁ బైఁ ద మ ♦ యంతివరించెను వింటిగాదె పూ
ర్వ్వులన గణించె మున్నుగపు♦రూరవ చక్రధరుండవార్యతఁ. 215

కం. ఉశనస్సంభవ రాకా
శశిముఖ యను దేవయాన ♦ స్వాధిష్ట మహా
దశ వరియించె యయాతిని
ప్రశంసజేయ నతఁడితని ♦ వంశ్యుఁడు గాడే. 216

క౦. పూరుకురు రాజ భరతులు
పౌరవులన కౌరవులన ♦ భారతులనగా
పేరువహించిరి వినఁదగు
వారిని మునువింటి గాదె ♦ వారల మహిమల్. 217

ఆ. వే. అట్టిచంద్రమాన్వ ।యంబున జన్మించి
ప్రబలినట్టి పాండు ।రాజునకును
తనయు లైదుగురు పృ ।థామాతృలందున
గలిగి రందు నగ్ర ।గణ్యుడితఁడు. 218

సీ. మహిమ మీరఁగ సుధ ♦ ర్మామధ్య పీఠికా
సీముండయిన సునా ♦ సీరు పోల్కి
సనకాది మునిలోక ♦ సార్వభౌములతోడ
యజ్ఞంబు పైనున్న ♦ యజునిబోల్కి
క్షీర వారాశిలో మీ ♦ రిన శేష ప
ర్యంకంబుపైనున్న ♦ హరివిధమున
కైలాస భూధరా ♦ గ్రమున దీప్యద్విష్ట
రంబున నున్న చం ♦ ద్రధరు తేవ

గీ. భూవరేణ్యుల మధ్య న ♦ ద్భుత మహత్వ
చారుశోభావిభూతిచే ♦ మీర యెదుట
విస్తరంబందు నున్న య ♦ ద్విబుధ వంద్య
శ్రీకేవగను కుందరదన పం ♦ కేజవదన. 219

సీ. ఈ రాజు వైరిని ।ర్వారణవారణ
వారంబుసకును క ం ।ఠీరవంబు
ఈ రాజు సంతతా ।శారదాశ్రితజన
కీరమండలికిని మం ।దార తరువు
ఈ రాజు బాంధవా ।భోరాశికిని మౌ ద
కారణంబైన నీ ।హార ధరుఁడు

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

ఈ రాజు బహుదిన । దారిద్ర్య ఘోరాంధ
కారంబునకు గ్రీష్మ । సారసాప్తుఁ

గీ. డనుచు లోకంబులెల్ల ద । న్నభినుతింప
నెగడె శాశ్వత కీర్తి న । నేక విబుధ
మాన్య మాంగళ్య సుగుణసం । పత్ప్రపూర్తి
సాధుపథవర్తి యీ । రాజ చక్రవర్తి. 220

సీ. సద్గుణంబులుగూడి ; సంచరించుటచేత
ఘనత సర్వజ్ఞ శే ; ఖరతఁ గాంచె
శాత్రవచక్ర శ ; శ్వద్భీతి కరుఁడౌట
పంకజాత విదూర ; ఫణితిఁగాంచె
శుచిమీరి మిన్నంది ; శోభనెందుటఁజేసి
ద్విజరాజ రూపియై । దేబరిల్లె
కువలయానందభి । నవరసజ్ఞుండౌట
సరస సంపత్కళా । గరిమఁగాంచె

గీ. రహిఁ జెలంగెడి చల్లని । రాజ యారె
జను లితండనఁగాఁదగె । సాధుధర్మ
జాతుఁడీతనిఁ గోరఁగా । జనుశుభాను
కీర్ణలావణ్య సదన పం । కేజవదన. 221

వ. అని బహుప్రకారంబుల నతని మహిమాతిశయంబుల నెఱింగించి భవదీయ రూపరేఖావిలాసంబునకుం దగిన వరుండితని నవశ్యంబు వరియింపుమన నంతలోన 222

కం. ఇటునటుఁ జూపి మరుంపు
తఁటి వేగముతోడ నిడు । ధనువుంగొని యా
కుటిలవికచా ప్రభువుల హృ
త్పుటముల గాడంగనేసె । పుష్పాస్త్రములక్ 223

వ. తత్సమయంబున బరవశయగుచు మగలఁ దెలివింగొని, మున్ను నారదవాక్యంబుల వినుటంజేసి యత్యంత ప్రేమానుబంధురుఁడైన

విభుడతండు గదాయని మనంబున నూహింపుచు, మోహ సంభ్ర
మంబు బెనఁగొనఁ దరహాసంబుగదుర కించిల్లజ్జావనత వదనయై
పుష్పధామంబుచేఁబూని సంశయింపుచున్న యక్కన్నియ చేతులు
బట్టి యన్నిర్జర వధూరత్నంబతని కంఠలగ్నంబునేయుమని పల్కిన
నయ్యువతి యాధర్మజుసి కంఠపీఠంబున కుసుమధామంబు నిలిపి
నమస్కరించి నిలిచిన, దత్సమీపంబున నున్న కృష్ణదేవునకు
మ్రొక్కించి మరలించి, తదీయభవ్య మందిరప్రవేశంబుఁజేయించి
యద్దివ్యాంగనాతిలకం బక్కన్నియ నాశీర్వదించి, తదీయాభివంద
నంబులు గైకొని యంతర్హితయయ్యె, నవ్వల రాజేంద్రలోకంబు
రోషంబులఁ దమతమ విడిదియలంకుజనియెనని చెప్పిన యవ్వలి
వృత్తాంతంబులెట్లని జనమేజయుండు వైశంపాయను నను
గుటయు. 224

—* ఆశ్వాశాంతము *—

మ. నృపపూజాంచిత యుజ్జయాంకతను కాంగ్రతి మ్యాన మీనాంక స
త్తపనీయాచల ధీరసత్కవినుతా గ్ర ధారాయశస్తార కా
ధిపనీహార తుషారశైలరజితా గ్ర ద్రిశ్రేష్ఠ సంతానపా
దపపాటీర శతారహార శరకుం గ్ర దస్ఫూర్తి విభ్రాజితా 225

క. వితరణ రాధేయాయూ
ర్జితసేవా ముదితకౌస ♦ లేయా సారాం
చిత బాహులేయ వినయా
న్వితమతి గాంగేయరూప ♦ విజితాత్రేయా. 226

— మాలినీ వృత్తము —

వెలిచెటి కులదీపా! విక్రమాం గ్ర చద్దిలీపా!
నలిన నయనసేవా! నర్ఘ్యమేధానుభావా!
సలలిత గుణగేయా! ♦ సాధు విద్వద్విధేయా!
నలరిపు నిభకీర్తి! ♦ నవ్యమాంగళ్యకీర్తి! 227

గద్యము

ఇది శ్రీ శివరామేశ్వరానుగ్రహపాత్ర భారద్వాజసగోత్ర
పవిత్ర కాళ్లకూరి సూరకవి పుత్ర కించిదాంధ్ర
కవితా విధేయ గౌరీకాంత నామధేయ
ప్రణీతంబైన ధర్మనందన విలాసం
బను మహాప్రబంధమున
ద్వితీయాశ్వాసము.
శ్రీ శివరామేశ్వరా ర్పణమస్తు.

శ్రీరస్తు — శుభమస్తు

ధర్మనందన విలాసము

తృతీయాశ్వాసము

కం. శ్రీ విద్వత్కవి జీవం
జీవ కళాత్రేయ సకల చేతనరక్షా
వ్యావృత్తాత్రేయ మహా
శ్చేయాంచిత పుణ్యకాయ । శ్రీ గురురాయా. 1

వ. అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె, నట్లు స్వయంవర లబ్ధయైన గళావతిని గులాచారానుసారంబుగా విచారించి శ్రీనారాయణాజ్ఞ ప్రకారంబున సురాపగాకుమార ప్రముఖ నిఖల కౌరవులు కృపద్రోణాచార్యాదుల యనుమతి వడసి. 2

చ. తనదు పురోహితద్విజులు ♦ ధౌమ్యుడు మున్నగువారిఁ బంచిన బని జనకావనీశ్వరుని ♦ సన్నిధికేగి నరేంద్రమూపృథా
తనయునకుఁ భవత్సుత ను శ్రీ దారతఁ బెండిలిసేయుఁగాఁ దలం
చి నళిననాభునాజ్ఞ తను । జేసి నదీతనయాది కౌరవుల్. 3

కం. మము బంచిన వచ్చితి మిదె
మిముగాంచితి మిష్టసిద్ధి ♦ మేలొదవెడు నీ
కొమరిత నెసంగితని సం
భ్రమమున మము బంపఁదగిన శ్రీ బహుమతు లొదవ్రు. 4

ఉ. నావుఁడు ధర్మరాజునకు ♦ నా సుత నియ్యఁగఁగంటి నేటితో
పావనమయ్యె మత్కులము ♦ భాగ్యముగంటిమి నేను బంధులుఁ
దైవికమా యదృష్టముగ ♦ దా యుభయత్రకు మీరె పూజితు
ల్గావున నిర్ణయించి శుభ ♦ లగ్నము, పెండ్లికిఁ దర్లిరమ్మనఁ. 5

ధర్మరాజు వివాహమహోత్సవము

క॥ అందఱు సంతోషించిరి
యంది బహూపథలవార ♦ లరుదేంచిన దీ
నంజన ముఖులకుఁ దెల్పిన
జెందిన వేడుకల నతఁడు ♦ శ్రీహరితోడన్॥ 6

ఉ॥ కూడి వివాహలగ్న మను ।ఁ కూలులతో వివరించి నేఁడె చే
కూడెనటంచు మైథిలున కే కుఁ శుభలేఖ లిఖించిపంపి తో
డ్తోడనె పాండుభూవర సు ♦ తుఁ గయిసేయఁదలంచి వేట్కతో
నూడిగపుంజనుల్ దగు ప్ర ♦ యోజనముల్ సవరింపనేర్పునన్॥ 7

సీ॥ తళుకు కుందనఁపు క్రోం ।ఁ జిలుగైన నెరిఝురీ
పోషక్కుతో మధ్య ।ఁ మునసఁ గట్టి
పటకాగడీ కుసుం ♦ బాపాగ జుట్టి పై
సరిపీషుమల్లె పూ ।ఁ సరి తురాయి
పన్నీట చలువ దు ।ఁ ప్పటిఁ దాల్చి చెమటార్పు
దుస్తురుమాలు హ ♦ స్తమున జెవుల
మొసలివాయొంట్ల స ♦ ముల భుజకీర్తులు
బాజబందులు వ్రేళ్ళ ♦ బటువులుంచి

గీ॥ సరిగ పేషుబోంచీలు ప ♦ చ్చలమురుగులు
వీరకంకణముల కర ।ఁ సారసములు
నురుతరతనంపు పేర్లు వీ ♦ రాంగదములు
పదములధరించి మేదినీ ।ఁ పతి జెలంగె॥ 8

చం॥ కలపము తావి ఘుమ్మ్మారన ।ఁ గా వరకెంపపరంజి నెండొరఁ
గొలిపిన గౌరపంటిపిడి ।ఁ క్రోంజిగిలీనును సోగసూరిపై
గల నడికట్టునందుఱవి ।ఁ కమ్మని వింటివజీరునాఁగ వె
న్నెల యొకివీడునాగ నవ ।ఁ నీతలభర్త దనర్చె చూట్కికిఁ॥ 9

సీ॥ అన్నువమిన్నుల నవ్వు ।ఁ వెన్నెలల్ పైఁబర్వ
పాండుభూవర తనూ ।ఁ భవతఁజూప

సుందరీ దీక్షావ గ్ళిందిందిరముగప్పి
ధర్మనందనత గ్రా । ధాన్యపరుప
నాచార లాజాక్షు గ తాళిపైఁ బర్విన
నుదయేందువంశ సం ♦ పదను బొదల
నందనా మంగళా ♦ హారతిద్యుతిఁబర్వి
పీతాంబరా ప్తతా ♦ భిఖ్యగాంచ

గీ. నమరపురినుంచి తనుఁజూడ । నరుగుదెంచి
భూమినంటక నడుమంత్ర గ ముస వసించు
వేల్పువేలఁదులు నా మ్రోల । పెక్కు బల్లి
కట్లపై నాడఁగా నాట । కత్తె జతలు. 10

శా. భేరీడాన్నినదంబు నవ్వెనుక గం । భీరారావాక్రాఖితాం
భోరాశిస్ఫుట వీరకాహళరవం ♦ బుందోడుతోభట్ల కై
వారంబుల్ తరువాత బ్రాహ్మణవధూ । స్వస్త్యుక్తులక్ష్మీర నం
భారీనెక్కి నృపాలకుంఁడు దనునం గ బారీలు వేగూడిరా. 11

మ. బిరుసుల్ గొమ్ములు తారజువ్వలు మతా గ బీల్బెక్కు వాయిాలు కా
కరపూపత్తులు చక్రబాణములు లంగకాపుర్లు బుడ్లాదిగా
మిరుమిట్లుక స్వజనావలోకమునకుక గ మిన్నున్నదంతంబుయ్యుక
గరదీపంబులచేత బట్టపవలై గ గాన్పింపఁగా నత్తరిక. 12

సీ. జగము వారల కెరుం గ గఁగదెల్పుగతి గుభుల్
గుభులంచు విజయదుం ♦ దుభులు మ్రోయ
దివియను మ్రోలమం । దిర మేలుకట్ల పో
లిక నున్నత ధ్వజాం ♦ శుకము లలర
చేరవచ్చిన కల్ప ♦ కారూఢి నటనట
కల్పిత సుమఫలా । గములు వెలుఁగ
వేల్పులుగురియు క్రొ ♦ వ్వీరులు నా పుణ్యాంగ
నలు సుమలాజాక్షు గ తలను గురియ

గీ. భట్లు గొనియాడ విక్రమా । శ్భటులు దలఁచి
స్వ స్తిఁజెప్పంగ ద్విజులు ప్ర । శ స్తివీర
ధవళములు వాడ సతులు బొం శ్ధవులతోడఁ
దర్లె వైభవ సురరాజు శ్ధర్మరాజు. 13

సీ. వెలిసుబ్బగొడుగు ముం ♦ గల పట్టుతోడుతో
నాలవట్టములు జా । డాలు నడువ
జులమతీగుఱ్ఱాలు ♦ జోడు దారుగ సూర్య
భానులు పెక్కిరు । బాజునెత్త
చనవర్ల యెతిగె ల శ్స త్తటనటు వార
మునుమున్న సేవకుల్ ♦ క్రొనిచనంగ
పన్నీటి నిండుపొం శ్బనటులతోడ శా
లూల్లభంబులక్రింద । నువిదలు సన

గీ. మొఱుగుటీకెల గమి మిరు శ్మిట్లుగొలుప
వీరయోధులు చౌడోలు ♦ వెంటఁగొలువ
దివి భువులవారి లోచనో శ్త్సవముఁగాగ
విడిది పెళ్ళి కుమారుండు శ్వెడలనడిచె. 14

వ. ఇట్లు పసవు పారాణి నెసఁగుచు ద్వారంబుల కిరుగడల పసిండి నింపుగుండలు రావి మావి మావి చిగురుగొమ్మలుంచి ఆవలీవల చెఱుకుగడల నరఁటిబోదెలు మొదలుగాఁగల మంగళ ద్రవ్యంబులు బొసంగంబట్టి, చీనాంబరంబుల మేలుకట్లను బచ్చతోరణంబులు గల్గి రాజిల్లు నప్పురరాజతోరంబు దారితారుచు నేతెంచు నప్పుడు మేషిమాడుగుల పైడిగొడల చాటుననుండి పూఁబోడులు వేడుకలతోడ కేలుదమ్మ లమ్మలసాచి దీవనల్ బొలు జినుకుచు దమలో నిట్లనిరి. 15

చం. వినుటయెకాని మున్న కురు । వీరవరేణ్యుని కన్నులారఁగా
గనుటయు లేదు నేఁడు శుభ । గంబగు భాగ్యవశంబుచేత గ

నెఁగనగలిగెఁ నృపాలసుత ♦ కుం దగు నీ కురురాజవంశ వ
ర్ధనుఁ డితఁడీడు చూడ మిథి ♦ లాపతిసూతికి రూపురేఖలఁ. 16

కం. నగుమొగము సొగసు తొగరా
నగు తొగరాధరకుకోక ♦ నదరుచి భళిరే
జిగిబిగి మైసోయగ మె
న్నఁగనగునే పన్నగేంద్రు ♦ నకు ముకురాస్యఁ. 17

సీ. బవిగడ్డవు బాగు ♦ బాగు మీసముతీరు
ఆరెకన్నెబమల యొ ఱ యూర మహాహా
వాలుగన్నులు వహా ♦ వ్వా మోవికెంపవు
నవు భళీ దీర్ఘ బా ఱ హువుల సొగసు
వక్షస్థలంబు సే ఱ బాసు నెన్నఁడు మంద
మెకఁడకయిచంద ♦ మేమిజెప్ప
జంఘాయుగళి తమా ఱ పా పాదపద్మద్వ
యంబు లాగేమందు ఱ మమ్మ చిన్ని

గీ. నగుమొగము మేలుమేలు కం ♦ దర్పసుంద
రాంగు నీతనిఁ బెండ్లాడు ♦ మంగళాంగి
భాగ్యసంపద నేమని ఱ బలుకవచ్చు
ననుచు ననోన్యమును జెప్పు ♦ గొనుచు మతియు. 18

గీ. ఒక హిడింబి కివ్వారుల ♦ సుకరప్రకర
పరచినాఁడు దోర్బలమువ ♦ మెఱసినాఁడు
దేవతానిభమూర్తి యు ♦ ధిష్ణరాత్మ
సోదరుం డొకఁడుండె వృ ♦ కోదరుండు. 19

కం. నరుఁ గంటిరె నారాయణు
సరసఁ సరసాభ్రనీల ♦ సమవిగ్రహు నం
బురుహాయతలోచను భా
స్కరతేజుని వలపటఁ ని ♦ శాకరవదనా. 20

క. కవలీ యిరువురలో నె
కువతకువ గానరాదు ♦ కోమలతనురూ
పవిశేష వేషములనో
నవలామానికములార ! ♦ నాకుం జూడ్డ. 21

ఉ. చందనగంధిగన్నులను ♦ జల్లఁగఁ జూడగదమ్మ పెళ్ళివా
రందఱికన్న ముందర ను ♦ యారము మీరఁగఁ గోపసుందరీ
సుందరుఁ డిందిరాహృదయ ♦ చోరుఁడు వారలలోన పూర్ణిమా
చందురుఁడో యనంగ సర ♦ త్సమజూపెఁడు పెండ్లిపెద్దయై. 22

సీ. యమునపై తాండవం ♦ బాడిన పదముల
గండపెండెరము నఁ ర్లడలుక్కొనఁగ
నార్తరక్షాపరా ♦ యతహస్తములను ముం
గాముతుగుఁల్ భుజాం ర్గదములమర
వైజయంతికి నిరు ర్బాజుల వలెవాటు
వైచిన పసిఁడి దు ♦ వ్వలువఁ జెలఁగ
పట్టుబొందునగట్టి ♦ చుట్టిన సంపంగి
మొగ్గలచే సిగ ♦ మురువుగులుక

గీ. చేరకన్నుల కరుణ ర్ముక్కారుఁ గురియ
మందహాస్యామృతమున మో ♦ మందమార
కులుకు జెలువాఱ గనువారి ర్కెలమిమీర
సత్వసంపూర్తి గోపాల ర్చక్రవర్తి. 23

సీ. అంభోధిలోన మీ ♦ నాకృతిజొచ్చి ధా
తకు శ్రుతులిచ్చె నీ ♦ తండుగాఁడె
కమఠమై మంధరా ♦ గము మోసి సురదేవ
తలకు నెసంగె నీ ♦ తండుగాఁడె
వననిధి మగ్నమే ♦ దిని నుద్ధరించె భూ
దారవేషమున నీ ♦ తండుగాఁడె

ప్రహ్లాదుఁబ్రోవ గం ♦ బమునందు నారసిం
హుండయ్యె నాది నీ కృ తంపుగాఁడె
గీ. ధర త్రివిక్రముఁడయ్యె నీ ♦ తండుగాఁడె
ధరణినాథుల గెలిచె నీ ♦ తండుగాఁడె
దాశరథియయ్యె పిదప నీ ♦ తండుగాఁడె
తాను బలరాముఁడయ్యె ని ♦ తండుగాఁడె. 24

ఉ. చిక్కని గుబ్బచన్ను లెద ♦ జిక్కఁగ కౌఁగిట గారవించియ
జెక్కులు ముద్దువెట్టుకొని ♦ చేరి చురుక్కున మోవినొక్కి దా
చక్కిలిగింతలన్ సురత ♦ సౌఖ్యపయోధిని నోలలాడు నే
చక్కెరబొమ్మ దానిఁదగు ♦ జన్మఫలంబు ధరాతలంబునన్. 25

వ. మఱియు నొక కన్యకామణి యిట్లనియె. 26

చం. కలసియు మేనుమేనొకటి ♦ గా సరిమోమున మోముజేర్చి చ
న్నుల నురమాని హాతెఱలు ♦ నొక్కి పరస్పరమోవితేనెలన్
బొల యలుకల్వహించి వల ♦ పుల్ గొలిపించెడు నిట్టికాంతులో
నలరుల పాన్పునన్ బొదలు ♦ నంగనదేగద భోగభాగ్యముల్. 27

వ. మఱియు నొక శుకవాణి యాజగన్మోహనునింగని యిట్లనియె. 28

ఉ. ఎందుకయోవయస్య నగ ♦ లెందుకు పుట్టములెందుకేందు కీ
చందురు కాలిపావడలు ♦ చల్లనితావులుజల్లు పువ్వుపా
న్పెందుకు వీని సందిట వ ♦ హింపకయుండిన సౌఖ్యమేగతిన్
జెందును మందయానలకు ♦ చెప్పరె చూపరె భూతలంబునన్. 29

వ. మఱియు నొక్క చక్కెరబొమ్మ యిట్లనియె. 30

ఉ. పిల్లనగ్రోలివట్టి వల ♦ పించును వీణెయమీటి పాడి రా
గిల్లఁగఁజేయు నొక్కపుడు ♦ కేరుచు దాగుడుమూతలాడి రం
జిల్ల నెనర్చు పద్యములఁ ♦ జెప్పు పదంబులు నేర్పు గోపికా
పల్లవపాణులన్ హరికృ ♦ పారస మేమనవచ్చు కోమలీ. 31

వ. మఱియు నొక్క చెలి చెలికత్తెతో నిట్లనియె. 32

చ. కొలకులజ్జ సజ్జగఁపు ♦ గొజ్జగి పూఁబొదరిండ్ల మావితో
పుల సురపొన్నగున్నలను ♦ బూసిన మల్లెల నల్లిబిల్లిగా
గెలగొను ద్రాక్షపందిరుల ♦ క్రింద నహో రతికేళి నీహరిం
నళినదళాక్షునిఁ గలయు ♦ నారుల నెన్నఁదరంబె కామినీ. 33

వ. మఱియు నొక శుకవాణి యిట్లనియె. 34

ఉ. శ్రీకరమైన మోము సర ♦ సీజదళంబుల గేరుకన్నులుఁ
బ్రాకటమైనవక్షమును ♦ బంగరురంగు జెలంగు శాలు శో
భాకరమైన బాహులు ద ♦ యా హృదయాబ్జముగల్గు నిట్టి సు
శ్లోకునిగన్న నందుని య ♦ శోద పురాతనపుణ్యమెట్టిదో. 35

మ. జలజాతాసన ముఖ్యదేవతల వా ♦ చాలోచనేఁ గామనో
బల సంపత్తి వచింపఁ జూడఁదలఁపఁ ♦ భావింపఁగారాక ది
క్కుల నిండారి సమస్తజీవభయ యు ♦ క్తుండైన దేఫ్రుంసు వీ
రలలో తానొకఁడై వెలుంగుట విచి♦త్రంబమ్మ యమ్మాటికిఁ. 36

మ. జలజాతాసనకంఠె నీలజలద ♦ శ్యామండు లోకత్రయా
నిలయుండాత్మపరాయణాత్ముఁడుశుభా ♦ నీతుండుపూతవ్రతుం
డలఘుండీతఁడు కాఁపుప్రాపు దరిదా ♦ పై యుండ నీ పాండవే
యులకెల్లప్పుడు శోభనార్థ కరుణో ♦ ద్యోగంబు వాటిల్లదే. 37

వ. అని యివ్విధంబున జవ్వనులు జెప్పుకొనుచు జూచుచుండ, నా
ఖండల, దండధర, వరుణవైశ్రవణ ప్రముఖులు పుండరీకాక్షు
నానతి పెండ్లికుమారునితోడ వేడుకనేతేర, పురోభాగంబున
చారులుబచారిసేయ, దివి నంటియున్న పందిరిక్రిందకిం జని చందు
వాల మేలుకట్లు నెడనెడలం గ్రుచ్చి కట్టిన పచ్చ తోరణంబుల
దారి నడిచి, పైడిగోడలు నెలరాలగంభాలబాలుచిత్ర పాంచాలి
కల నీలునగరు ధూపంబులతో మణిమయంబైన పీఠంబుల జాగు
మీరు కల్యాణవేదికా దుంబర పీఠంబుమీఁద ధౌమ్యాది పురో
హిత ప్రముఖ మహీదేవ స్వస్తివాచక సహితుండై నరదేవ్రుండుఁ
గూర్చుండిన శ్రీకృష్ణదేవ దేవవ్రతాదులు విదేహ దేశాధీశ్వర

ప్రత్యుత్థానులై చిత్రకంబళపరిస్థిత చీనాంబర పర్యంకాసనంబులం
గూర్చుండిరంత మిథిలాకాంతుండు దనకుం గూర్చువారిపలన
గులదేవత నిలిపి తదీయార్చావిధి సలిపి తత్సమీపంబునందు,
ముందుగా గౌరతపస్సమేతయైన దన కూతుక వృద్ధసువాసినీ 38
జాతంబుచేత రాబనిచిన—

జనకుఁడు సాలంకృత కన్యాదానము సేయుట

కం. వచ్చె మిథిలేంద్రతనయర
ణచ్చరణాంగద ఝణఁఝు ♦ ణంధని మణిసం
పచ్చతుర కంకణధ్వని
రచ్చం గూర్చున్నవారి ♦ రంజిలఁజేయ్. 39

కం. క్రకేగంటిచూపు లిర్వురు
లోగల రాగమ్మ్మలంత ♦ లో మెలకొను పై
తీగెలు సాగఁగఁ దమతమ
లాగులు బాగులును తలచి ♦ రాత్మలలోన్. 40
41

వ. అంతలోన.

చం. కలువలఁబోని రేకమొల ♦ కట్టిన పైడిశలాక సోయగం
బుల తెలిమోక మానికఁపుక్రోక ♦ జగాజిగిరూక తక్కుజో
కుల తనివోక దీని కుచ ♦ కోకములక్కున జిక్కు జోకుతో
గలసి మెలంగుదాఁక నల ♦ కమ్మని వింటివజీరుఁ డోర్చునే. 42
43

ప. అనునంతలోన.

గీ. కప్పుకొప్పున ఘనలక్ష్మీ । గాంచి వదన
పద్మమున పూర్ణరాజ వై । భవమునొంది
కలసి కుచపాళి చకవ । ర్తుల గతిగని
నమునను మిన్నుముట్టె భూ । నాథ దృష్టి 44

గీ. తోడ నలకాభిరూప సం । తుష్టిచరణ
కరమహా పద్మపద్మ ప్ర । కాశపుష్టి

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

కనుట ముఖరాజరాజ భా । గ్యప్రపూ ర్తి
కే కొదవె నాభిచంచలా । లోకములకు. 45

సీ. తరువాత ధామ్యాది ♦ ధరణీసురో త్తముల్
వేట్కనౌ డుంబర ♦ పీఠమందు
నునిచి వధూవరు ♦ లనుమంగళార్థక
వస్తుఫుల్ దెప్పించి ♦ స్వస్తిపూర్వ
కముగ విఘ్నేశసం ♦ కల్పోక్తముగను బూ
జించి పుణ్యాహంబు ♦ జేసి చూత
పల్లవాంకురముల ♦ పాణి కంకణములు
గట్టించి పుణ్యోద ♦ కములచేత

గీ. మంగళాస్నాన మొనరించి ♦ రంగనలు శు
భాంగులగు వారలకు సమ ♦ యంబున,దు
యొసఁగె మధుపర్కము నిదేహ ♦ వసుమతీశుఁ
డర్థి దంపతులకును కృ ♦ ష్ణ ఇచేత. 46

కం. సాలంకృతముగ జనక
డ్డాలల నేశుండు కన్య ♦ కాదానము జా
స్త్రీలంఘనముగఁ జేసెను
మేలుగ భరతాన్వయాభి ♦ మిహితాంశునకున్. 47

ఉ. మంగళసూత్రమా నృపకు । మారుఁడు గట్టెను ప్రేమమీరఁగా
సంగన కంఠదేశమున ♦ నంతట దెచ్చిన క్రొత్తముత్తెముల్
బంగరు పళ్ళెరంబులను ♦ పాణియుగంబుల బట్టియెత్తి స
ర్వాంగకలగ్నమై తనర ♦ బాడి రొగిన తలఁబ్రాలులీలతోన్. 48

గీ. దంపతుల కరి వస్త్రబం ♦ ధంబు మున్ను
గానొనర్చి యాశీర్వచో ♦ క్తులు జిలికి
క్రమముదప్పక యుండ పా । దములు ద్రొక్కఁ
లాడజేసి రన్యోన్య శు ♦ భావహముగ. 49

వ. తదనంతరంబ సాక్ష్యగ్ని హోత్రంబునందు లాజ హోమంబు
జేయించి, మూఁడవనాఁడు వేఁడుకతోఁడ సదస్యాశీర్వచనంబులు
జేయించి రెండవనాఁడు నాకబలిజేయించిరా కళ్యాణోత్సవ దినం
బులలోను. 50

కం. సతులకు నతిసుతవతి సం
తత సౌభాగ్యవతి తన్ను ఁ దగ్గించిన దం
పతులకు మేలిచ్చ శుభ
స్థితియని చేసిరి యఁరుంధ ఱతీ దర్శనమున్. 51

వ. అంత విదేహ మహీకాంతుండు నిజసంతతి వివాహంబునకు వచ్చిన
బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రప్రముఖులకు నటనటీ గాయక
ప్రముఖులకు నామెత వెట్టించిన. 52

సీ. కూరలు తృప్తిచే ♦ కూరెను మాకని
పచ్చళ్ళఁ దెమ్మని ♦ ప్రాకువారు
భక్ష్యముల్ గొంటి మీ ♦ పాటి పాయసమఁ ది
మ్మనములు దెమ్మని ఱ పలుకువారు
పచ్చళ్లు రుచిగానఁబడియెను ♦ మా కింక
పులుసు చారిడుమని ♦ పలుకువారు
పులుసుచారులు తృప్తి ♦ బొందితిమిఁక మాకు
భక్ష్యముల్ దెమ్మని ♦ బలుకువారు
గీ. పాయసము తిమ్మనములుండె ♦ ఫలరసములు
పెఱుగు పాల్పళ్ళ తెమ్మని ♦ పిలుచువారు
నగుచు బ్రాహ్మణముఖ్యు ఱలాద్యంతయు క్త
భు క్తి కెవ్వుననార్చి ర ఱప్పుడు విభుండు. 53

వ. నను కారుణ్యముతోడఁ జూచి విబుధుల్ ♦ నావండి వడ్డించు భో
జనశాకాదులు పాక మిష్టరుచి మి ♦ శ్రంబైన కాకుండ నుం
డిన జల్లారిన వెచ్చ హెచ్చయిన నీ ఱ నేరంబు గాపాడినా
మననాలించి భుఁజించుఁడోపిక మిమ్ము ఱబ్రార్థింతు మమ్మాటికిన్. 54

గీ. అనుచు పంక్తులుఁ దిరుగ నా ♦ ద్యంత యు క్తి
భుక్తి కెవ్వున నార్చిరి ♦ భూసురాళి
తృప్తిగాంచి నమఃపార్వ ♦ తీపతే య
టంచు నెక్కటి గోవింద ♦ యనుచు నెకట. 55

వ. తదనంతరంబ కామధేను కల్పవృక్షంబులు సాక్షాత్కరించు చందంబున, భక్ష్య, భోజ్య, లేహ్య చోష్య పానీయములచే సుభిక్షపడి లేచి హస్తప్రక్షాళనాదికంబులు దీర్చి కూర్చున్న బ్రాహ్మణక్షత్రియాదులకు దక్షిణ తాంబూలంబులం దృప్తియొనర్చి దతను జ్ఞాతుండై నిజనికేతంబునకు తన కూతు నల్లుని రావించి. 56

క. అరణంబు లేర్చి యిచ్చిరి
కరిహయ గోధన సహస్ర ♦ గ్రామములా
భరణములు దాసదాసీ
పరిజన మణిరథములిచ్చి ♦ పరమప్రీతిన్. 57

వ. జనకుండు దానును దన భార్యయుఁ బాల నేతుల జేతులం దడిపి తన కూతుం బృథావాసుదేవ ధర్మజదేవవతీ జాతాదులకు నప్పగించుసెడ నానందబాష్పంబు లొలుకంగ గద్గద కంఠంబుతోనిట్లనియె. 58

ఆ. వె. మోదమలర యింక ♦ మీద నెంతయు పాల
ముంచియైన సీల ♦ ముంచియైన
గోలయైన దీని ♦ కూర్మి మీరందఱు
స్నేహమునను రక్ష ♦ సేయువలయు. 59

ఆ. వె. బాలచిన్ననాటఁ ♦ గోలె గోలలతోడ
నాడుచుండు ప్రాజ్ఞ ♦ లిడిన దెలిసి
తిరుగలేదు తేఁట ♦ తెల్లంబుగా బుద్ధి
తెలియుదాక దిద్ద ♦ వలయుదీని. 60

వ. అని వేర్వేఱ నప్పగింతలుఁ జేసి తత్సుఖరత్నంబుతోఁ నేకాంతంబు నకుఁ దన కూతురురావించి నృద్ధకామినులం గూర్చి దీనికిఁ దగిన హితవాక్యంబు లెఱిఁగింపుమన తజ్జనని lమున్నగాఁ దాని కిట్లనియె. 61

కం. ఇలువరుస పతికి హిత కృతి
కలికి వినయ సౌర్యస్థైర్య ♦ గాంభీర్యదయా
దులు విభువఁజనము సతులకు
కలకాలము మంగళాంగి ♦ కలలోనైనన్. 62

ఉ. బావలపట్ల బాంధవుల ♦ పట్ల మరుందులపట్ల ధారుణీ
దేవతకోటిపట్ల హిత ♦ దేశికమంత్రి పురోహితాశ్రితా
ర్యావళిపట్ల భృత్యనివ ♦ హంబులపట్ల నయోచితాత్మయు
నైన విభునాజ్ఞ మామలకు ♦ నత్త కింపొనరింపఁగాఁదగుఁ. 63

కం. అత్తింట నీవు యెదురఁగు
చిత్తమెరిఁగి నీవు జనుల ♦ చే కులమునకుఁ
అత్తకు మామకు హితవుగ
పుత్తడి చిటిబొమ్మ మాకు ♦ పూజ్యత చెమ్మా. 64

వ. అనవుఁను వృద్ధకామినులగు చెలికత్తెలిట్లనిరి. 65

కం. ఏపట్లనైన పతి కెదు
రై పలుకక తద్ధిత్తెక ♦ లాలసలోలా
వ్యాపారం బొనరించుట
యే పాతివ్రత్య ధర్మ ♦ మిది విధివదనా. 66

కం. పతిహితము సతుల కఘసం
తతిని హితియు నిఖిలవాంఛి ♦ త సంకృతయు మహా
ద్భుత సుకృత గతియుసుఖదా
ప్రతియు సఖి చారు సరస ♦ పంకేజముఖీ. 67

---

(1) మొదటగా యని యర్థము.

సీ. మగనిమా టడుగుదా ♦ టఁగరాదు సుమ్మిల
గుణియైన కాకున్న ♂ క్రూరుఁడైన
ధవుమాట జవదాటఁ ♀ దగదు రూపియునైన
కోపియైన మహా కు ♂ రూపియైన
పతిమాటలెచట దప్పఁగరాదు ♦ గడుసైన
చెడుగైన బడుగైనఁ ♀ జడుఁడునైన
వగుమాట మీరుట ♦ వలదు భోగియునైన
రోగియైన పరాను ♦ రాగియైన
గీ. గానదేవుఁడు గురుఁడే ♂ దుగడయు నెడయు
ధనము మనమును జీవబాం ♀ ధవ్రుఁడు దవ్వుఁడె
అట్టి పతి మీరరాదింత ♂ యనగ మగని
కాయు సంబంధి సరస చాం ♀ పేయగంధీ. 68

చం. కువలయపత్రనేత్రి తన ♦ కూర్మివిభుండు విదేశమేగుచో
వివిధవిలాసవైఖరులు ♦ వీడియు జీవన పోషణార్థ భు
క్తివిధియొనర్చు కార్న్యతన ♦ ధశ్నయనం బొనరించి జీవబాం
ధవు ధవుగూడి వెండిసుఖ ♂ తత్పరతక్ జనుటొప్పు సాధ్వికిక్.69

గీ. పనుల వినయోక్తి యుపచరిం ♂ ప భయయుక్తి
కుడుపుతరిభక్తి శయనింపు ♀ నెడల రక్తి
సత్క్రియాసక్తి క్షమయందు ♂ చాలశక్తి
గలది కులవర్తని యటంభ్రు ♦ కమలగంధి. 70

సీ. పరుల వీక్షించుట ♦ బహుభాషిణియునౌట
పొరుగిళ్ళ కరుగుట ♂ తిరిగికనుట
పతికి మార్వలుకుట ♂ పకపకనవ్వుట
పతిభక్తి విడచుట ♀ భయముచెడుట
వరునితో నలుగుట ♀ ధరవంగ నడుచుట
పవలు నిద్రించుట ♀ పాటుచెడుట

మునిసూపు తలద్రిప్పి ♦ ముడుచుట గుడుచుట
ఘనబుద్ధి నెడలుట । కరుణ విడుట
ఆ. వె. ఘానినులకుఁదగదు ♦ మతియొక్కటాలింపు
సకలభోగభాగ్య । సౌఖ్యపదవు
లుండెనేని సతుల ♦ కొకటిఁ దప్పఁగరాదు
వరునియాజ్ఞ పృథ్వి । పరమసాధ్వి. 71

ఆ. వె. తల్లిదండ్రు లన్న ♦ దమ్ములు ముదమొంద
నుభయవంశకీర్తి । గొచ్చమొదవ
కుండ ఘనతమీర । నుండుట తగియుండు
ఖంజరీట జనము ♦ గరిమఁజూడ. 72

వ. అని బహుప్రకారంబులం బుద్ధులందెలుపు వృద్ధసఖీజనంబులకు
ప్రమొక్కి తల్లికి నమస్కరించి, పెనిమిటి యాసఁ ఘనమైనపుట్టింటి
యాస పొలతులకు బలువగుటంజేసి చెలులం జూచి బాష్పగలిత
నేత్రయగుచు తలవంచిన "యిట్లు విచారింపఁదగునా? ఏమిందులో
నిన్ను బాయంగలవార మెవ్వారమందు యిందు నిన్నుంగూడి
యుందు మందన్య లెవ్వారనుచు" యూరార్చి చెలులుచుట్టు
రాగతజ్జననియగు జనకపురంధ్రీ రత్నంబా కన్యారత్నం బానంద
బాష్పంబు లొలుక గద్గదస్వరంబుత్తోప వందనాభిప్రాయంబుగా
రక్షసేయవలయుననుచు పృథాదేవి కరంబులో కరంబులుంచి
యప్పగించె తదనంతరంబ. 73

ఉ. కోరికమీర నల్లునికిఁ ♦ గూతుకు బ్రాతిగ కట్నకానుకల్
కూరిమి నిచ్చిపంపె జన । కుండిరువాగులు గూడి పెండ్లికిఁ
జేరిన పిన్న పెద్దలకు । చేతులకొద్ది యభీష్టవస్తువుల్
భూరిగనిచ్చిపంపిరి నృ । పుల్ తను నర్థినుతింప భూవరా. 74

వ. ఇట్లు కానుకలంది అద్ధరా సురోత్తములు పరమాత్ముండయిన
శ్రీకృష్ణదేవుని స్తుతించి. 75

ముక్త పదగ్రస్తం

సీ. శ్రీవధూవేత యా । శ్రిత పారిజాత దే
వారిజశ్మాత । దివ్యాస్త్రభాత
జాతరూపదుకూల । సత్యానుకూల శీ
లాంశుభృల్లోల । చిన్మార్గఖేల
ఖేలసత్రత్రయా । కిత సుచారిత్ర నీ
లాంబు భృచ్చిత్ర ని । లాభగాత్ర
గాత్ర శృంగార రే । ఖాదుష్యమార గో
త్రావనోదార గో । త్రాధికార

గీ. కారణాధార శ్రీకర ♦ గర్వదూర
దూరితా శేషబంధుర ♦ దుర్విచార
చారణాధార గోచర ♦ సారహార
హారకీర్తి ప్రభాహరి ♦ దంతవార. 76

సమలఘుసీసము

సీ. కరివరద విశద నవసర ♦ సీరుహదళయన
ధరణి ధగవరశయన ♦ గరుడగమన
దృఢకదన మధుమదన ♦ రుధిరభుగధికరధిక
ని బిడకథి కథిదహన ♦ విబుధసదన
అరికరణ సురశరణ ♦ సరసతరనయ మహిత
నిరుపమితగుణ సరణ ♦ నిగమభరణ
కువిహరణ భవతరణ ♦ భువనభవ పటుచరిత
తరు తిమిరహరణల స ♦ దరుణకిరణ

గీ. విదిమునిజన పరికర ♦ హృదయ శుభ ద
కనదమృత మయసకిరణ ♦ కలిత సరస
వివిధ సకుల సనలపయువ ♦ యువతి నివహ
బహుళ నుమశర నతహిత ♦ ఫలవితరణ. 77

వ. అని మఱియు నిట్లనియె. 78

మ. హరినారాయణ కృష్ణ కేశవ విభుం గ్రీతావాస గోవింద శ్రీ
ధరదామోదర చక్రపాణి పరమా గ్రీ త్మా పుండరీకాక్ష శం
కర గోపాలక గోపికా రమణ లో గ్రీ కత్రాణ పారీణ మం
ధర శైలోద్ధర మాధవాచ్యుతముకుంగ్రదా వృష్టివంశోదయా. 97

సీ. వసుమతీ భారంబు గ్రీ వాప దేవకిగర్భ
మున వసుదేవనం గ్రీ దనతగాంచి
వ్రేపల్లెలో నంద గ్రీ గోపాలు నింటను
బెరుగుచుఁ బూతన గ్రీ బిలుకుమార్చి
శకటతృణావర్త గ్రీ లకు మోసము ఘటించి
మద్దిమ్రానుం బల్మి గ్రీ కొద్దిపరిచి
గోప కన్యకలలో గ్రీ కువఁజేసి వసియించి
పాలు పెరుగును వెన్న గ్రీ గ్రోలి మెసఁగి

గీ. గోవులను గాయ దిరిగి బృం గ్రీ దావనమున
గోపరక్షణారము క్రొండ గ్రీ గొడుగుఁజేసి
కంసముఖుల నణఁచి ద్వార ఁ కను వసించి
పాండవులఁ బ్రోవవచ్చిన ఁ పరమపురుష. 80

ఆ. వె. నీవు నిలుచుచోట ♦ నిత్యకల్యాణంబు
పచ్చతోరణంబు ♦ ప్రజకు నిళ్ళ
నీదు దర్శనంబు ♦ నిఖిల లోకానంద
పూరకంబు సకల ♦ కారకంబు. 81

ఉ. కావున నీదుదర్శనము ఁ కంటిమి మంటిమి నేటితోడ సౌ
ఖ్యావహవృత్తినుండెద మనంతము ఁ గాఁగ నిజాలయంబుల
దేవరయానతిఁ నిజస ఁ తీసుత బాంధవ మిత్రభృత్య సం
భావనయుక్తి నుండెదము ఁ పాపవిమోచన పద్మలోచనా. 82

ధర్మరాజు కలావతితో యింద్రప్రస్థంబు చేరుట

వ. ఇట్లు వివాహమహోత్సవంబునకు వచ్చిన ధరాదేవ, నరదేవా
దులు హరినారాయణ మిథిలాధినాథులచేత ననుజ్ఞాతులై నిజ

నివాసంబులకుం జనిరి. కురుపాండవులు బుండరీకాక్షుం బురస్క రించుకొని వధూవరులతో మంగళతోరణాలంకృతంబును, మద మాతంగ దానోదక పంకిలంబును, బహుపతాకాభిరామంబును బహువితానవద్య వాద్యమాన ఘూర్ణమానంబైన యింద్ర ప్రస్థ పురంబునందు ప్రవేశించి ధర్మనందనుండు— 83

గీ. తల్లులకు వృద్ధకాంతామ ♦ తల్లులకును
క్రమములో ♦ క్రమొక్కి దీవనల్లాంచి నిజవ
ధూసమేతముగ పగమసం ♦ తోషమునను
సుఖతరంబుగ నుండె భూ ♦ సురవరేణ్య. 48

కం. తరువాత పెద్దలందఱు
సరసంబై తగు ముహూర్త ♦ సమయమున వధూ
వరులకును శోభనోత్సవ
మరుదుగ సేయంగదలంచి ♦ యానతిసేయన్. 85

చం. సొగసున కల్క్రమ్ముగులిడి ♦ చూట్కికి వేడుకసేయు మేడలో
పగడపు కోళ్ళ పట్టియల ♦ బాగగు పందిరిపట్టెమంచముల్
అగణిత భోగవస్తుచయ ♦ మర్థి నమర్చి గృహప్రవేశముల్
దగ నెనరించిరా ధరణి ♦ నాథుని ముందుగ వెన్క కోమల్. 86

దంపతుల అన్యోన్యానురాగ సల్లాపములు

చ. అపుడెడ లేని మోహమున ♦ నమ్మికురానన చేరదీసి చే
కపురపు వీడియంబిడి సిగ్గ మెడఁ గ్రొవ్వారిదండలుంచి ని
ద్దపు మెరుగారుచెక్కులకు ♦ దారిచి కేల్మోని ముద్దులంతలో
నృపకుల సార్వభౌముఁ డొన ♦ రించె ననేక మనోవినోదముల్. 87

సీ. నిగనిగలాడు సో గ్గయఁపు నుంగెక్కుల
వేడుకతోడ ము ♦ ద్దాడవలదె1
పగడంబుచాయల ♦ నగు జగాజిగిమీరు
గొనబైనవాతెఱ ♦ గ్రోలవలదె2

1, 2 'నియవె' యని పాఠాంతరము.

పసిడిచాయల మిస ♦ మిస లెసఁగెడి మేను
లీలతోడుత ♦ కౌగలింపవలదె3
తగగుల్కు బిగిగుల్కు ♦ సొగసైన గబ్బిగు
బ్బల బలు కూర్మితో ♦ బట్టవలదె4
గీ. ఇంత యిటువేడినను కేళి కి కియ్యగొనక
కంతు పూదూపులకు నప్పు కి గింతఁజేసి
స్వాంతమున నక్కటికమూను కి మింత పంత
గింతురా కుందరదన కి పంకేజవదన. 88

మ. నను నివానిగ నేలుకో మదనబా ♦ ణవ్యాప్త సంతాపమా
ర్ప నుపాయంబు సుధాధగంబు ననుకం ♦ పగ్రగోలగా నిచ్చినా
మని లాలించియు కౌగలించి సుఖసాం ♦ బ్రాజ్యంబు పాలించుకో
విను లజ్జాభర మేలుకోగనుము నన్ ♦ విప్పార క్రీగన్నులన్. 89

సీ. మకరికల్ వ్రాతు నీ ♦ ముకర కపోల నీ
దులకీమనమ్ము మ ♦ న్మథునితోఁడు
పూదండలుంచెద ♦ పొలతి నీకీల్జడ
సరస కేతెమ్ము న ♦ సంతుతోఁడు
తిలకంబుదీర్చెద వెలఁది నీ ♦ మొగమిమ్ము
దప్పించుకోకు చం ♦ ద్రమునితోఁడు
గంధసారము చను ♦ గవసందెదను రమ్ము
కమలాక్షి వలిమొట్టు ♦ గాడ్పుతోఁడు
గీ. సిగ్గు విడనాడవేటికే ♦ చిగురుఁబోడి
పలుకు లాలించవేటికే ♦ జలజగంధి
కౌగలియ్య విదేటికే ♦ కంబుకంఠి
వీడియం బందవేటికే ♦ విద్రుమోష్ఠి. 90

చ. అని బ్రతిమాలి మోహభర ! మానగలేక నరేంద్రచంద్రుఁ డో
య్యన దనకేలుసాచి ముకురా ! నన కేల్గొన చేరబిల్చి పా

3, 4 'నిరువె' యని పాఠాంతరము.

న్పున నెలకొల్పి మెల్లన కఱ పోలములంటుచు మోవితేనియల్
లొనుచు కవుంగలించె మఱి లొంగినమీదట నేమిసేయునో?91

కం. సతికైదు ముళ్ళు గలపఁట
పతివిప్పును రెండుముళ్ళు బలవంతమునఁ
హితవున నొకముడి వీపును
సతి దక్కిన రెండుముళ్ళు చయ్యనవీపుఁ. 92

చం. అని సరసోక్తులాడుచు ల తాంగి కనుంగవలఁ వరాంగమం
దును గళమందు జెక్కులను తోరపుచన్నుల హస్తయుగ్మమం
దొనరఁగ నొత్తి ముద్దుల స ముజ్వలతఁ దగబెట్టి మేళ్ళలఁ
దనరు పదార్థ గుత్తెఱఁగి తన్విని దా రమియించు వేడుకఁ. 93

కం. ధవళాక్షి నీవు నేనుం
దవిలి మనోజాతదేప తా ప్రీతిగ ను
త్సవ మొనరించఁగవలె నీ
వి విడచి నే జెప్పినట్లు వినవే యింకఁ. 94

ఆ. వె. అనుచు నవ్విధమున నవ్వధూవరులంత
యింత యనఁగరాని కంతురాజ్య
భోగవార్ధి దేలి రాగమ్మ మది నూఁక
దినదినంబు కోర్కె కొనలుసాగ. 95

సీ. క్రీడాచలంబుల వేడుకతోగొంత
మేడమిద్దెలలోన గూడి కొంత
పూఁదోటలకు నేగి పూలుగోయుచు కొంత
కొలనులలో నీరు గొనుచు గొంత
సొగటాలపాఁ జూ చుచు నాడుచును గొంత
చాటు గాథాప్రసం గనల గొంత
పొలయలకలూని త ప్పులు వట్టుచును గొంత
గడగడ గైసేయ గనుచు గొంత

గీ. పొద్ద జనువోకపుచ్చుచు ♦ భూవరుండు
నూతనకళానుమూర్ఛానుభూతి మెరసి
స్వాంతమునకును బలుకున ♦ సాటిలేని
యంగ భవభోగ సామ్రాజ్య ♦ మనుభవించె. 96

కం. బహుదినములిట్లు సతితో
మహిపతి కేళీవినోద ♦ మతి జరియింపన్
మిహిరాకరముఖ కంతట
విహితంబై గర్భభార ♦ విధ మగుపడియెన్. 97

సీ. అలయిక బలువయ్యె ♦ నెలకొనె నోకిలిం
తలు చనుముక్కులు ♦ నలుపుగ్రమ్మె
చెక్కులు తెలుపెక్కె ♦ గ్రిక్కిరిసెను నగల్
గానుదీగె యొకింత ♦ గాననయ్యె
కును కెక్కువయ్యెను ♦ దినుకూడు కూరల
సహ్యమయ్యెను మన్ను ♦ సహ్యమయ్యె
చిత్తము రంజిల్లె ♦ క్రొత్తరుచుల్ గోరె
నాలుక బరువయ్యె ♦ జాలు మేన
గీ. నంత గనుగొని యా మహీ ♦ కాంతుడు దన
పొలతికి నెనర్చె సీమంత ♦ పుంసవంబు
లార్యసమ్మతి జేకొని ♦ యతిరయమున
చనియె నవమాసములు పూర్ణ ♦ చంద్రముఖకి. 98

ధర్మరాజునకు విదేహ రాజు జననము

కం. కనియె సుముహూర్తసమయం
బునపుత్రునిఁ గులపవిత్రుఁ బుణ్యచరిత్రున్
దను రూపాంచిత కైరవ
వనమిత్రున్ బోషితాగ్ర ♦ వర్ణు సుమిత్రున్. 99

వ. తదనంతరంబా ధర్మనందనుండు కుమారోదయంబున కత్యంత
సంభ్రమానందమంది, వసుంధరా సుధాంధులకు గోభూ హిర
ణ్యాది దానంబులిచ్చి జాతకర్మంబు నిర్వర్తించి 100

గీ. నామకరణంబు జేసె భూ ♦ నాయకుండు
ఘనముదంబున వైదేహ ∫ గర్భజునకు
ధీరసమ్మతమునను వై ∫ దేహుఁడనుచు
భూతజాతంబు సంతోష ! మున భజింప. 101

వ. తదనంతరంబ. 102

చ. దినదినమా తనూభవుఁడు ! తేటఁగ వృద్ధిని బొందుచుండఁగా
తనసతి ద్రౌపదీ సతియు ∫ దానును దమ్ములు తల్లులాప్తులు
దనయులుగొల్వ సర్వవసు ∫ ధాస్థలి యేలె సుఖోపవిష్టుఁడై
ఘనుఁడగు ధర్మరాజు తన ∫ కైవశమై ధరరాజులుండఁగన్. 103

మ. క్షితిదేవుల్ శుభమాచరింప నృపతుల్ ∫ సేవింప విట్పూద్రసం
తతి మోదింప మహాకవీంద్రులు ప్రబం ∫ ధమ్ముల్ రచింపన్ సదా
శ్రితులై గాయక సూతమాగధులు వర్ణింపన్ నటింపన్ మహా
చ్ఛత నేలెన్ సుఖముండి ధర్మజుఁడీలా ♦ చక్రం బవక్రంబుగన్. 104

వ. అని చెప్పిన జనమేజయుండు వైశంపాయనుని నభినందించుటయును.

ఆశ్వాసాంతము

మ. విమలాదిత్య సమానతేజ సకలో ∫ ర్వీరాజ సంసభ్యభో
త్తమ చిత్తోల్లసితప్రధాన గుణసం ! ధానా సదాదాన సం
భ్రమితారాతి వితానదోర్బల సము ∫ ద్రద్యోభ్య మాణార్య శ్రీ
కమలాపాంఘ్రి సరోజగాత్మ హృదయా ! కందాళ గోత్రోద్భవా.

కం. వెలిచెటి కామయకుల మం
గళధాత్రీ వెంకమాంబ ∫ కాగర్భపయో
జలనిధి పూర్ణాత్రేయా
విలసద్గుణ గురువరాయ ! విద్వద్ధేయా. 109

మాలినీవృత్తము

కవిజనసురభూజా ! గాఢ ధైర్యాద్రిరాజా !
కువలయహితకూపా ! కుంఠితారిప్రతాపా !
సవినయజనపోషా ! సత్యభాషాభిలాషా !
ప్రవిమలగుణపూతా ! పాపరాయానుజాతా ! 108

గద్యము

ఇది శ్రీ శివరామేశ్వరానుగ్రహపాత్ర భారద్వాజసగోత్ర
పవిత్ర కాళ్లకూరి సూరయకవి పుత్ర కించిదాంధ్ర
రచనావిధేయ గౌరీకాంత నామధేయ
ప్రణీతంబైన ధర్మనందన విలాసంబను
మహాప్రబంధమున సర్వంబును,
తృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శివరామేశ్వరార్పణమస్తు.



120

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
11	11	యూధాంత	యూధ
17	6	20	70
17	22	రోహిణీ	రేవతీ
,,	26	7	75
18	6	నైతు	నైదు
20	16	38	83
28	15	కల	కలు
30	9	లాలికా	లావికా
30	19	సనుచు	ననుచు
31	23	జెలలు	జెఱులు
32	4	నిచ్చల	నిచ్చలు
32	19	నైవై	నైవైరి
33	11	ద్వేషి	విద్వేషి
	23	గుణరర	గుణర
35	78	దాయక	దాయ
37	8	కునుగాని	కోరుగాని
40	21	నీరువుర	నీరివుర
41	5	ఖరమృష్టిఘుట–	ఖరఘృష్టి స్ఫుట
42	27	యుక్సిక్ష	యుక్ష్మోర్ష
44	11	భృన్గత్త	భృన్మస్త
47	26	దూటి	మాటి
51	21	ధారర	ధాధర
54	7	కర్మ	కర్ణ
55	7	జేసె	జేసి
55	20	మించి	వించి
60	5	సాపు	సాప్తు
63	8	సుతతి	సుదతి
67	3	ష	నన

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
68	18	టురుక్మి	టిదున్మి
73	1	యుపాలించి	యుపాలంచించి
75	20	బనంత	బనంతా
76	25	పెంకట	పెంకణ
78	21	జేర్చి	దేర్చి
81	24	చిక్కౌర్చి	నిక్కేర్చి
82	1	గాను	లేగొమ్ము
83	12	రపుకాశికపుగుత్తిరాల్లకల్లి (పాఠభేదము) రపుకాశికుత్తికంట్లు పవడాలు	
84	22	నను	నును
85	16	ధాత్రికిని	ధాత్రికి
88	15	హరద	శారద
92	5	యూర్ధ్వములిడి	మూర్ధమణి
95	13	శాంతము	సాంతము
98	13	పీషు	ఘేషు
106	22	బాడి	నాడి
108	8	దత	తద
109	12	నత్త	వత్తల
112	5	లాంఛు	తాంఛు
115–13,14		కపోలనీదుల–	కపోల కీమ సీమలలేమ
,,	24	మోషి	మేలుకో మేలకో
116	8	లక్ష	లలో
	24	[illegible]	[illegible]

NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D. P. R. I.
Acc. No.

ప్రతులకు:—

శ్రీ వెలిసేటి సీతారామస్వామిచౌదరిధొర

చినగడిపల్లి గ్రామం

గొల్లలపాలెం పోస్టు, చీపురుపల్లితాలూకా, విశాఖపురి జిల్లా.

122

BC 4

AOUA102B111

ఈ గ్రంథము ప్రతులకు :—

1. శ్రీ వెలిసేటి సీతారామస్వామిచౌదరిదొర
చిననడిపల్లిగ్రామం. గొల్లలపాలెం పోస్టు.
చీపురుపల్లి తాలూకా. విశాఖపురిజిల్లా.

లేక

2. శ్రీ కొత్త భావయ్యచౌదరి, సంగంజాగర్ల మూడి (పోస్టు)
(వయా) తెనాలి. గుంటూరు జిల్లా.

అని వ్రాయుఁడు.

ఈ ప్రతులదగాక కమ్మవారి చరిత్ర, దేవరహస్యాలు, పగరపట్టాభిషేకము మొదలగు పుస్తకములుగూడ రెండవ వారికి వ్రాసిన బడయఁగలరు.

BC

ముద్రణ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA102B111
పుస్తకం పేరు	ధర్మబంధన విలాపము
తారీఖు	31 December 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	163
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	CF BC1 2, 4, 6, B
లేని పేజీలు	NO
తయారు చేసినది	Mr Raji
పేజీలు విడదీసినది	M. Raji
స్కాన్ చేసినది	anusha
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good